# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
# వార్త

మంగళవారం 31, డిసెంబర్ 2024 | 16 పేజీలు





16వ పేజీలో...

## ప్రతీ దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించాలి

- దరఖాస్తులు పెండింగ్ పెడితే చర్యలు తప్పవు
- ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

# శిల్పారామం తరహాలో..
# వెలుగుమట్ల ఖమ్మం ఖిల్లా


2వ పేజీలో...

**పది నియోజకవర్గాలకు గోదావరి జలాలు**

**రఘునాథపాలెం లిఫ్ట్ ఇరిగేషన్‌కు సంక్రాంతికి శంఖుస్థాపన**

**విలేకర్ల సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

ఖమ్మం ప్రభాతవార్త:

హైద్రాబాద్‌లోని శిల్పారామం తరహాలో ఖమ్మంలోని వెలుగుమట్ల పార్క్ ఖమ్మంఖిల్లాను తయారుచేయనున్నట్లు రాష్ట్ర వ్యవసాయ చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. సోమవారం వెలుగుమట్లలోని ఓ ఫంక్షన్‌హాల్లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఖమ్మంను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలన్నదే తమ లక్ష్యమని అందులో భాగంగా ఖమ్మం సిటీకి అన్ని వైపులా జాతీయ రహదారుల నిర్మాణం పనులు పూర్తి దశకు చేరుకున్నాయని రాజమండ్రి నుంచి ఖమ్మం మీదుగా అమరావతి నుంచి ఖమ్మం మీదుగా కొరవి నుంచి ఖమ్మం మీదుగా హైద్రాబాద్ నుంచి ఖమ్మంకు ఇలా అన్ని వైపులా నుంచి ఖమ్మం కేంద్రంగా జాతీయ రహదారులు ఓఆర్ఆర్ తరహాలో జాతీయ రహదారులు పూర్తికానున్నాయని తెలిపారు. ఇవి వచ్చే మార్చి నాటికి పూర్తి దశకు చేరుకుంటాయని తెలిపారు.

– సంక్రాంతికి రఘునాథపాలెం లిఫ్ట్ ఇరిగేషన్ శంకుస్థాపన –

తన చిరకాల స్వప్నం అయిన రఘునాథపాలెం మండలానికి సాగునీరు అందించాలన్న లక్ష్యంతో సంక్రాంతి రోజున ఎన్ఎస్‌పి డిప్‌కట్ నుండి సాగునీరు అందించేందుకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. రూ.66కోట్లతో నిర్మించనున్న ఈ ప్రాజెక్టు పనులు శరవేగంగా పూర్తి చేసి


2 లో..

# కొత్తగూడెంలో..
# నయా జోష్

## పార్టీలకు సిద్ధమవుతున్న యువత

- నూతన సంవత్సరానికి వెల్‌కం చెప్పేందుకు సర్వం సిద్ధం
- చివరిరోజు ఆటపాటలతో అలరించేందుకు సన్నద్ధం
- అర్ధరాత్రి వరకు వేడుకలు జరుపుకునేందుకు ప్లాన్‌లు
- ఆఫర్లతో ఆకర్షిస్తున్న వస్త్ర దుకాణాలు, బేకరీలు
- కొనుగోళ్లతో కిక్కిరిస్తున్న షాపులు...

కొత్తగూడెం, ప్రభాతవార్త:

పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ... కొత్త సంవత్సరానికి సరికొత్తగా ఆహ్వానం పలికేందుకు జిల్లా ప్రజలు సిద్ధమవుతున్నారు. అట్టహాసంగా వేడుకలు నిర్వహించేందుకు సంసిద్ధులవుతున్నారు. యువత నయా జోష్‌తో పార్టీలు జరుపుకునేందుకు సరికొత్త ప్లాన్‌లు వేసుకుంటున్నారు. నూతన సంవత్సర వేడుకలను అంగరంగ వైభవంగా జరుపుకునేందుకు తమ తమ పరిధిలోని సన్నిహితులు, కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి ఇప్పటికే అన్ని సిద్ధం చేసుకున్నట్లు తెలుస్తోంది. పాత సంవత్సరంలో జరిగిన సంఘటలను గుర్తు చేసుకుంటూ కొత్త సంవత్సరంలో తమ జీవితంలో అంతా కొత్తగా ఉండాలని, అనుకున్న లక్ష్యాలు సాధించేందుకు... వాటిని చేరుకునేలా ఉండాలని ఆకాంక్షిస్తూ... ఒడిదుడుకులు అన్ని అధిగమిస్తూ తమ జీవితంలో సంతోషమంగా ఉండాలని కోరుకుంటూ ప్రజలు ఈ కొత్త సంవత్సర వేడుకలు జరుపుకోనున్నారు.




# భద్రాద్రిలో ముక్కోటి ఉత్సవాలు
# ప్రారంభం

- నేటి నుంచి దశావతారాల్లో దర్శనమివ్వనున్న రామయ్య
- తెప్పోత్సవం, ఉత్తరద్వార దర్శనంకు ముమ్మర ఏర్పాట్లు
- ఈ యేడు ఏర్పాట్లలో తన మార్క్ చూపించనున్న జిల్లా కలెక్టర్
- ఆకట్టుకోనున్న గిరిజన సాంప్రదాయాలు, సాంస్కృతిక కార్యక్రమాలు

2వ పేజీలో...

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలు నేడు అంగరంగ వైభవంగా ప్రారంభం కానున్నాయి. ఈ తరుణంలో శ్రీస్వామివారు దశావతారాలలో భక్తులకు దర్శనమివ్వనుండగా మంగళవారం కూర్మావతారంలో దర్శనమిచ్చి భక్తులను దీవించనున్నారు. ఇందుకు గాను స్వామి వారిని భక్తుల దర్శనార్ధమై ఆశీనులను చేయడానికి దేవస్థాన అధికారులు మిథిలా స్టేడియంలో ఆకర్షణీయంగా స్టేజీని ఏర్పాటు చేశారు. అదేవిధంగా జనవరి 9,10వ తేదీలో నిర్వహించనున్న తెప్పోత్సవం,

# పేట ఎండిఓ ఆఫీస్‌లో ఇంటి దొంగలు

16 లో..

- ఖరీదైన కుట్టుమిషన్లు దోచుకున్నారు
- వేసిన తాళాలు వేసినట్లే ఉన్నాయి
- గదిలో సరుకు మాత్రం మటుమాయం
- ఎవడెత్తుకుపోయాడో నాకేం తెలుసంటున్న ఓ మాజీ
- ఐదునెల్ల తర్వాత బయటపడ్డ భాగోతం
- పోలీస్‌కి ఫిర్యాదు చేసిన ఎంపిడిఓ

# భద్రాద్రిలో ముక్కోటి ఉత్సవాలు ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి..)

ఉత్తరద్వార దర్శనానికి ఏర్పాట్లు సైతం తుది దశకు చేరుకున్నాయి. పట్టణ వ్యాప్తంగా గల రామాలయానికి ప్రధాన రహదారులలో స్వాగత ద్వారాలను సైతం ఏర్పాటు చేశారు. భక్తులకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా ముక్కోటి ఏర్పాట్లు గావిస్తున్నట్లు కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి ఇటీవల ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో సైతం వెల్లడించారు. దీనిలో భాగంగా ఉదయం 4 గంటల నుంచే వైకుంఠ ద్వారదర్శనం ప్రవేశం కొరకు క్యూలైన్‌లలోకి ప్రవేశానికి అనుమతిస్తున్నట్లు, వైకుంఠ ఏకాదశి నాడు ఉదయం 2.30 గంటల నుంచే శ్రీస్వామి వారి మూలవరుల ఉచిత దర్శనం, ప్రత్యేక దర్శనం కూలైన్ల ద్వారా ఏర్పాటు చేయడం జరిగిందని, భక్తులకు అందుబాటులో ప్రసాదం కౌంటర్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఎంతమంది భక్తులు వచ్చినా సరిపోయేలా ప్రసాదాన్ని చేయించడం జరుగుతుందని అన్నారు. గత సంవత్సరం అంచనా మేరకు 2లక్షల లడ్డూలను అందుబాటులో ఉంచనున్నట్లు తెలియజేశారు. అదేవిధంగా వెహికల్ పార్కింగ్ కొరకు కళ్యాణ మండపం స్టేడియం వద్ద స్థలాన్ని కేటాయించడం జరిగిందని, 4 సమాచార కేంద్రాలు, 5 చోట్ల మరుగుదొడ్డి, మూత్రశాలలు, విస్తా కాంప్లెక్స్ పక్కన ఉచిత వసతి సౌకర్యం, ప్రథమ చికిత్స కేంద్రాలు 8, అన్ని ప్రధాన కూడళ్లలోను చల్లని మంచినీటి సదుపాయం కల్పించడం జరుగుతుందని తెలియజేశారు.

–ఈ యేడు ఏర్పాట్లలో తన మార్క్ చూపించనున్న జిల్లా కలెక్టర్

ఈ యేడు భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ సరికొత్త సాంప్రదాయానికి నాంది పలికారు. భద్రాచలంకు వచ్చే భక్తులకు గిరిజన ప్రజల సాంస్కృతి సాంప్రదాయాలు తెలిసే విధంగా ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ తరుణంలో గోదావరి తీరంలో భక్తులు విడిది చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. వెదురు గుడిసెలు, తడకలు పూర్తిగా ఆదివాసీ సంప్రదాయాలు ఉట్టిపడేలా గుడారాలు, ఆదివాసీ వస్తువులు, ఉత్పత్తులు, వంటకాల స్టాల్స్‌ను ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశాలను జారీ చేశారు. ఈ తరుణంలో ఏర్పాట్లు ఎక్కడి వరకు వచ్చాయన్నది స్వయంగా కలెక్టర్ పర్యటించి పరిశీలిస్తున్నారు. సిబ్బందికి తగు సూచనలను, సలహాలను అందిస్తున్నారు. గోదావరి నదీ తీరాన 70 గుడారాలకు ఆర్డర్లు ఇచ్చామని, పనులను తక్షణమే పూర్తి చేయాలని ఐకేపీ అధికారులను ఆదేశించారు. భక్తులకు మరుగుదొడ్లు, వసతి ఏర్పాట్లు మెరుగ్గా ఉండాలన్నారు. గుడారాల వద్ద ఆదివాసీ విద్యార్థులతో, కళాకారులతో సాంస్కృతిక నృత్యాలు నిర్వహించేందుకు కసరత్తులను సైతం చేస్తున్నారు. దీంతో ఈ సారి వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సలు ఏర్పాట్లు కొత్తగా జరుగుతుండడంతో అధిక సంఖ్యలో భక్తులు భద్రాద్రికి వచ్చేందుకు మొగ్గు చూపుతున్నారు. కలెక్టర్ నిర్ణయంతో ఈ నూతన సాంప్రదాయం విజయవంతం అవ్వాలని, ఇదిలా కొనసాగి జిల్లా కలెక్టర్ తన మార్క్ చూపిస్తారని పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. కలెక్టర్‌కు భక్తులు, తమ సాంప్రదాయాలను చాటి చెప్పేందుకు కృషి చేస్తున్న జిల్లా కలెక్టర్‌కు ఆదివాసీ సంఘాలు, ప్రజలు ధన్యవాదాలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఆంధ్రా పెత్తందారీ యూనియన్లతో ఒరిగేదేమీ లేదు..

- తెలంగాణ కోసం కొట్లాడింది టీయూడబ్ల్యూజే మాత్రమే
- జర్నలిస్టులకు ప్రత్యేక నిధిని సాధించింది కూడా మన సంఘమే
- సభ్యత్వ నమోదులో టీయూడబ్ల్యూజే హెచ్ 143 రాష్ట్ర అధ్యక్షుడు అల్లం నారాయణ



కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 30 – ప్రభాతవార్త:

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కొట్లాడింది టియూడబ్ల్యూజే మాత్రమేనని, జర్నలిస్టులకు ప్రత్యేక నిధిని సాధించింది కూడా మన సంఘమేనని ఆ సంఘం హెచ్ 143 రాష్ట్ర అధ్యక్షుడు అల్లం నారాయణ అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో టియూడబ్ల్యూజే సభ్యత్వ నమోదు కార్యక్రమం టియూడబ్ల్యూజే(టిజెఎఫ్) హెచ్ 143 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కల్లోజీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి మహమ్మద్ షఫీ సమక్షంలో సోమవారం కొత్తగూడెంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో అల్లం నారాయణ మాట్లాడుతూ.. రికార్డు స్థాయిలో 20,300పై చిలుకు అక్రిడేషన్లు అందజేసిన ఘనత కూడా మనకు దక్కుతుందని, కరోనా సమయంలో రూ.7కోట్ల ఆర్థిక సాయం అందజేయడమే కాకుండా రాష్ట్రంలో దాదాపు 450 జర్నలిస్టుల కుటుంబాల్లో పింఛన్ అందజేసి వెలుగులు నింపామని అన్నారు. 15 ఏండ్ల పాటు పోరాటం చేసి తెలంగాణ రాష్ట్ర సాధనలో టియూడబ్ల్యూజే పాత్ర ఎంతో కీలకంగా ఉందన్నారు. తెలంగాణ బిల్లు అసెంబ్లీలో పాస్ చేయాలనుకున్నప్పుడు టియూడబ్ల్యూజే ప్రధాన భూమిక పోషించిందన్నారు. ఆంధ్ర పెత్తందారీ యూనియన్లతో ఒరిగేదేమీ లేదని, తెలంగాణ కోసం కొట్లాడిరది.. పోరాడిరది మన సంఘమేనన్నారు. జర్నలిస్టులకు రూ.42కోట్ల సంక్షేమ నిధిని ఏర్పాటు చేయడంతో పాటుగా కరోనా లాంటి విపత్కర సమయాల్లో రూ.10వేలు, రూ.20వేలు చొప్పున రూ.7కోట్ల ఆర్థిక సాయం కేవలం ఆధార్ కార్డు ద్వారా అందజేశామని తెలిపారు. ఇండ్ల స్థలాల సమస్యను వదిలిపెట్టేది లేదని, యూనియన్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యచరణ రూపొందిస్తామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో టియూడబ్ల్యూజే సభ్యత్వ నమోదులో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు ప్రత్యేక స్థానం ఉందని, మన యూనియన్‌లో సభ్యత్వం తీసుకోవాలని, తామంతా అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రమేష్ హజారే, రాష్ట్ర కోశాధికారి యోగానంద్, టెంజూ రాష్ట్ర అధ్యక్షులు విష్ణు, చిన్న పత్రికల సంఘం రాష్ట్ర అధ్యక్షులు రమణ, జిల్లా ఉపాధ్యక్షులు కాగితపు వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి, ఐజేయూ సభ్యులు చంద్ర నరసింహారావు, గుర్రం రాజేష్, టెంజూ జిల్లా అధ్యక్షులు వట్టికొండ రవి, జిల్లా కార్యదర్శి శ్రీహరి, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఎన్ఆర్ఈజీఎస్ పనులను సకాలంలో పూర్తి చేయాలి

## కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

ప్రభాతవార్త, నడిగూడెం (సూర్యాపేట)

ఎన్ఆర్ఈజీఎస్ కింద చేపట్టిన 6 కేటగిరీల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో మండల స్పెషల్ ఆఫీసర్లు, ఎంపీడీవోలు ,ఏపీవోలు, ఎంపీఓలు, ఈసీలతో నిర్వహించిన రివ్యూ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఎన్ఆర్ఈజీఎస్ , మహిళా శక్తి ఉపాధి భరోసా పథకంలో క్యాటిల్ షెడ్లు, అజోల, నాడెప్ కంపోస్ట్ పిట్, వర్మి కం ఫోర్ట్ పిట్, పౌల్ట్రీ షెడ్, వంటి పనులను చేపట్టాలని మండల అధికారులకు కలెక్టర్ సూచించారు ఎంజీఎన్ఆర్జీఎస్ పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని మండల స్పెషల్ ఆఫీసర్లు సిసి రోడ్లు అంగన్వాడీ బిల్డింగులు గ్రామపంచాయతీ బిల్డింగులు స్కూల్ టాయిలెట్స్ కాటిల్ షెడ్స్ రూఫ్ టాప్ రైన్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్స్ సోఫిట్లు వంటి పనులను తరచుగా మండల అధికారులతో రివ్యూ చేస్తూ దొరకగలిగిన పూర్తి చేయించాలని కలెక్టర్ ఆదేశించారు నర్సరీ నర్సరీలలో స్థానికంగా దొరికే విత్తనాలను సేకరించి మొక్కలను పెంచాలని ప్రతి మండల లో 50 రకాల కన్నా ఎక్కువ మొక్కలను పెట్టాలని కలెక్టర్ పేర్కొన్నారు ఈత తాటి మునగ మొక్కలను అధికంగా పెంచాలని బిగ్ బిపిలీలలో మునగ మొక్కలను ఎక్కువగా పెంచాలని రెవెన్యూ ప్లాంటేషన్ కొరకు అటవీ రకాలను పెంచాలని ఔషధ మొక్కలు పండ్ల మొక్కలు, పూల మొక్కలు ఎక్కువగా ఉండేలా చూడాలని కలెక్టర్ తెలిపారు మండలాల వారిగా ఎంపీడీవోలను ఎంపీడీవోలను ఏపీఓ లను ఎన్ఆర్ఈజీఎస్ మహిళా శక్తి ఉపాధి భరోసా పథకం, ఎన్ఆర్ఎం, నర్సరీలు, పొలాలకు వెళ్లే రోడ్లు పై ఇచ్చిన లక్ష్యాలను మండలాల వారీగా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు లక్ష్యాల ప్రకారం పనుల లక్ష్యాలను పూర్తి చేయని మండలాధికారులపై కలెక్టర్ ఆసనం వ్యక్తం చేశారు.

# కొత్తగూడెంలో నయాజోష్

(మొదటి పేజీ తరువాయి..)

నయాజోష్‌తో పార్టీలు జరుపుకునేందుకు అందరూ సిద్ధం కావడంతో వస్త్ర దుకాణాలు, బేకరీలు, బిర్యాని పాయింట్లు సరికొత్తగా న్యూ ఇయర్ ఆఫర్లు ప్రకటించడంతో అందరి దృష్టిని ఆకర్షించుకుంటున్నారు. చివరి రోజు ఎవరితో గొడవ పడకుండా అందరిని కలుపుకొని అందరూ కలిసి సంతోషంగా గడపాలని నిర్ణయించుకొని తమ వార్డులు, తమ ఏరియాలు, తమ గ్రామాలు, తమ ఇంటి వద్ద ఈ వేడుకలు నిర్వహించుకునేందుకు తగిన ఏర్పాట్లు చేసుకుంటున్నారు.

– నూతన సంవత్సరానికి వెల్‌కం చెప్పేందుకు సర్వం సిద్ధం...

బై.. బై... 2024... వెల్‌కం టూ 2025 అని నూతన సంవత్సరానికి వెల్‌కం చెప్పేందుకు యువత, జిల్లా ప్రజలు సర్వం సిద్ధం చేసుకున్నారు. 31వ తేదీ మంగళవారం అర్ధరాత్రి 11.59 నిమిషాల వరకు వెయిట్ చేసి 12 గంటలు అయిన వెంటనే అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పేందుకు తమదైన రీతిలో ప్లాన్‌లు వేసుకుంటున్నారు. యువత ఇలాంటి పార్టీలు జరుపుకునేందుకు ప్లాన్‌లు చేసుకుంటుంటే.. మహిళలు మాత్రం తమ కళా నైపుణ్యాన్ని ప్రదర్శించేందుకు పోటీ పడుతున్నారు. తమ వాకిళ్లను రంగురంగుల రంగవల్లులతో అలంకరించుకొని కొత్త సంవత్సరానికి స్వాగతం చెప్పేందుకు సిద్ధమవుతున్నారు., తమ ఏరియాలో తాము వేసే రంగులే బాగుండాలని మరీ యూట్యూబ్‌తో పాటు సోషల్ మీడియాలో సెర్చ్ చేసి మరీ కొత్త కొత్త డిజైన్లు వేయనున్నారు. డీజే పాటలకు స్టెప్పులేస్తూ కేక్ కట్ చేసి నూతన సంవత్సరానికి సరికొత్తగా ఆహ్వానం పలకనున్నారు.

– ఆఫర్లతో ఆకర్షిస్తున్న వస్త్ర దుకాణాలు, బేకరీలు

అసలే కొత్త సంవత్సరం.. అందరూ వేడుకలు జరుపుకునేందుకు సిద్ధమవుతారు... అయితే ప్రజల చూపును ఆకట్టుకునేలా చికెన్ షాపులతో పాటు బిర్యానీ పాయింట్లు, బేకరీలు, వస్త్ర దుకాణాలు అన్ని ఆఫర్లు ప్రకటించాయి. ఒకటి కొంటే ఒకటి ఉచితం అంటూ బోర్డులు పెట్టడంతో ప్రజలు పరుగులు తీస్తున్నారు. చికెన్ ధరలను కూడా తగ్గించేశారు. ఇక బిర్యాని విషయం చెప్పనక్కర్లేదు. సాధారణ రోజుల్లో రూ.100, రూ.150కి బిర్యాని ప్యాకెట్ అమ్మేవారు ఇప్పుడు కొత్త సంవత్సరం కావడంతో రూ.150కి వన్ ప్లస్ వన్ ఆఫర్ అంటూ ప్రకటించేశారు. అంతే కాకుండా ఫ్యామిలీ ప్యాక్ తీసుకుంటే ఒక కూల్ డ్రింక్ ఇలా ఆఫర్లు పెట్టేశారు. అదే విధంగా కేకులు కూడా కట్ చేయనుండటంతో కేజీ కేక్ రూ.200కు అమ్మడం, అదే విధంగా కేక్‌తో పాటు కూల్‌డ్రింక్‌లు కూడా ఇవ్వనుండటంతో భారీగా కేకులు కొనుగోలు చేయనున్నారు. తామేమీ తీసిపోనట్లుగా పండగ అంటే చాలు వస్త్ర దుకాణాల వారు వన్ ప్లస్ వన్ ఆఫర్‌తో పాటు ఏకంగా 50 శాతం డిస్కౌంట్ ప్రకటించడంతో షాపింగ్ మాల్స్ అన్ని ప్రజలతో కిక్కిరిసిపోతున్నాయి. జనం సందడితో కొత్తగూడెంలో వారం రోజుల నుంచే కొత్త సంవత్సర సందడి నెలకొంది.

# శిల్పారామం తరహాలో వెలుగుమట్ల ఖమ్మం ఖిల్లా



(మొదటి పేజీ తరువాయి..)

రైతులకు సాగునీరు అందిస్తామని తెలిపారు.ఖమ్మం ఉమ్మడిజిల్లాలోని 10 నియోజకవర్గాలకు గోదావరి జలాలతో సాగునీరు అందించేందుకు చర్యలు చేపడుతున్నామని ఇప్పటికే సీతారామ ప్రాజెక్టు పనులు శరవేగంగా జరుగుతున్నాయని 10లక్షల ఎకరాలకు సాగునీరు అందించేందుకు వివిధ ప్రాంతాల్లో టన్నెల్ కాలువలు చేపడుతున్నామని అదే విధంగా సీతమ్మసాగర్ ప్రాజెక్టు నిర్మాణానికి తన శాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు.

– ఖమ్మంకు వరద తాకిడి లేకుండా పటిష్ట చర్యలు –

ఖమ్మంకు వరదలు వచ్చి తీవ్ర నష్టాన్ని గురిచేశాయని అటువంటి పరిస్థితి రాకుండా ఉండేందుకు మున్నేరు ప్రాంతానికి ఇరువైపులా సిమెంట్ నిర్మాణాలు తరహాలో కరకట్టను చేపట్టపోతున్నామని అదే విధంగా కాల్వొడ్డులో తీగల వంతెన పూర్తి చేయనున్నట్లు తెలిపారు. ప్రకాష్‌నగర్ బ్రిడ్జి మరమ్మత్తు పనులు చేపడతామని వీటికి అవసరమైన నిధులు ఇప్పటికే మంజూరయ్యాయని తెలిపారు. ఖమ్మంలో అండర్ డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. యుద్ధ ప్రాతిపదికన జిల్లా సమగ్రాభివృద్ధికి కృషిచేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ విలేకర్ల సమావేశంలో జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, కార్పొరేటర్లు సైదాబాబు, కమర్తపు మురళి పాల్గొన్నారు.

# శాంతిభద్రతల విషయంలో రాజీపడేదే లేదు...

- గ్రామాల్లో పోలీసులపై మంచి నమ్మకాన్ని సాధించాం
- నాలుగు అంశాల్లో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో ఉన్నాం
- మావోయిస్టుల కార్యకలాపాలపై ఉక్కుపాదం
- ఇప్పటి వరకు మొత్తం 31 మంది లొంగుబాటు
- గంజాయి పై ఉక్కుపాదం ..
- మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో అద్భుత ఫలితాలు..
- పెద్ద ఎత్తున మావోయిస్టుల లొంగుబాట్లు..
- అందరి సమిష్టి కృషితో మెరుగైన సేవలు అందించాం
- రివ్యూ మీటింగ్, మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు




*కొత్తగూడెం క్రైం, - ప్రభాతవార్త:* జిల్లాలో శాంతిభద్రతల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని, గ్రామాల్లో ప్రభుత్వం అంటే పోలీసులు అనే నమ్మకాన్ని సాధించగలిగామని, అందరి సమిష్టి కృషితో ప్రజలకు మెరుగైన సేవలు అందించామని జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు వెల్లడించారు. ఎస్పీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన రివ్యూ మీటింగ్, విలేఖరుల సమావేశంలో ఆయన ఈ ఏడాదిలో పోలీస్‌శాఖ ద్వారా అందించిన సేవలు, సాధించిన విజయాలు, గంజాయి రవాణాకు అడ్డుకట్ట తదితర వివరాలను వెల్లడించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఈ ఏడాది పలు విజయాలు సాధించామని భద్రాచలంలో వరదలతో పాటు అశ్వారావుపేట మండలం పెద్దవాగు ప్రాజెక్టుకు వరద వచ్చి 40 మంది వరదలో చిక్కుకున్న సంఘటనలో ఒకరికి కూడా హాని జరగకుండా కాపాడగలిగామని, ఇది తనకు సంతృప్తి ఇచ్చిన అంశం అని వ్యాఖ్యానించారు. గంజాయి రవాణా అడ్డుకునేందుకు ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, భద్రాచలం లో ఒక శాశ్వత చెక్ పోస్ట్ ఏర్పాటు చేసి ఒక ఎస్సై ను నియమించమన్నారు. ఉత్తర భారత దేశానికి ఇటునుండే గంజాయి సరఫరా అవుతుంది. దీన్ని అడ్డుకుంటున్నామన్నారు. ఇప్పటి వరకు 106 కేసులో 8 వేల కిలోల గంజాయి పట్టుకున్నామన్నారు,రాష్ట్రం లో తొలిసారి నార్కోటిక్స్ విభాగం లో జాగిలానికి శిక్షణ ఇచ్చాము, దాని ద్వారా అనుమానితుల ఇళ్లలో, వాహనాల్లో తనిఖీలు చేసి కేసులు పెడుతున్నామన్నారు. ప్రతి స్టేషన్ వారీగా గంజాయి వాడే వాళ్లు, రవాణా చేసే వాళ్ళను గుర్తించి, నిరంతర నిఘా పెట్టామన్నారు. భద్రాద్రి జిల్లాను చూసి మిగతా జిల్లాల్లో కూడా పోలీసు జాగిలాన్ని ఇందుకు వాడుతున్నారన్నారు. ఇప్పటివరకు 36 వేల గంజాయిని ఆరు విడతల్లో ధ్వంసం చేశామన్నారు. దీని విలువ 90 కోట్లు ఉంటుందన్నారు. జాతీయ రహదారుల పై కంటే గ్రామీణ ప్రాంతాల్లోనే రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, ఉదయం 4 నుండి ఆరు గంటల లోపు రాత్రి సమయంలో ఈ ప్రమాదాలు జరిగాయని, మద్యం సేవించి కూడా వాహనం నడపడం వల్ల కూడా ప్రమాదాలు చోటు చేసుకున్నాయని ఎస్పీ వివరించారు. ఫోక్సో కేసులు గత ఏడాది 86 కాగా ఈ ఏడాది 105 జరిగాయన్నారు. అట్రాసిటీ కేసులు గత ఏడాది 84 కాగా ఏడాది 102 నమోదయ్యాయని, మహిళలపై క్రైమ్ రేట్లో 5. 9 పెరుగుదల ఉందన్నారు. రేషన్ బియ్యం కేసులు 71, ఇసుక రవాణాపై 218, గేమింగ్ యాక్ట్ లో 206 కేసులు నమోదు చేశామన్నారు. 11,878 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశామన్నారు. 1229 కేసుల్లో నిందితులకు శిక్ష పడిందని ఎస్పి రోహిత్ రాజు వివరించారు. 11 పెద్ద కేసుల్లో 31 మందికి శిక్ష పడగా అందులో నలుగురికి యావజ్జీవ కారాగారం, ఒకరికి 27 ఏళ్ళు, ఇంకొకరికి 12 ఏళ్లు, మరొకరికి 10 ఏళ్ల నలుగురికి ఐదేళ్ల చొప్పున శిక్ష పడిందన్నారు.

జిల్లాలో సైబర్ నేరాలు పెరిగాయాన్ని, ప్రజల్లో చైతన్యం పెరిగి వెంటనే 1930కు ఫిర్యాదు చేస్తున్నారన్నారు. సోషల్ మీడియా అధికంగా వాడకం వల్ల మోసపోతున్నారని, 2.5 కోట్లు ఫ్రీజ్ చేసి ఇప్పటికి కోటి 30లక్షలు తిరిగి బాధితులకు ఇప్పించామన్నారు. తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల్లో ఆయా గ్రామాల్లో ముఖ్యంగా గొత్తి కోయ గ్రామాల్లో మంచి రోడ్లు వేయిస్తున్నామని, ఇప్పటివరకు రూ 90 కోట్ల మేర అభివృద్ధి పనులు జరుగుతున్నాయాన్నారు. కమ్యూనిటీ హాళ్ళు, ఆటలకు అవసరమైన సామాగ్రి, క్రీడ స్థలాలు అవసరం అయినవి ఏర్పాటు చేస్తున్నామని ఎస్పీ చెప్పారు. జిల్లాలో అయిదు డి డి ఆర్ ఎఫ్ బృందాలు ఏర్పాటు చేశామని వివరిస్తూ, ఈ బృందాలు ఖమ్మం లో కూడా సేవలందిచాయన్నారు. కొత్తగా ఏడుగురి పై రౌడీషీట్ తెరిచామన్నారు. ఇప్పటికే వరకు 240 మంది పై రౌడీ షీట్లు ఉన్నాయని ఈ సంవత్సరం 189 మంది పై సస్పెక్ట్ షీట్లు నమోదు చేశామన్నారు.

**- మావోయిస్టుల కార్యకలాపాలపై ఉక్కుపాదం...**

మావోయిస్టుల కార్యకలాపాలపై పూర్తి దృష్టి పెట్టామని మొత్తం 59 మంది అరెస్టు అయ్యారన్నారు. ఇందులో న్యూ డెమోక్రసీ స్టేట్ కమిటీ కార్యదర్శి, ఒక స్టేట్ కమిటీ మెంబర్ ఐదుగురు దళ సభ్యులు, ఇద్దరు పార్టీ కమాండర్, నలుగురు కొరియర్లు, సానుభూతిపరులు, ముగ్గురు ఏసి ఎంలు, స్పెషల్ జోనల్ కమిటీ బస్తర్ కు చెందిన ఒకరు నలుగురు మావోయిస్టు దళసభ్యులు, మిలిషియా డిప్యూటీ కమాండర్ , నలుగురు మిలీషా సభ్యులు , ఇద్దరు విజిలెన్స్ కమిటీ సభ్యులు, 18 మంది కొరియర్లు, 12 మంది మావోయిస్టు సానుభూతిపరులు అరెస్టయ్యారని ఎస్పీ వివరించారు. లొంగిపోయిన 31 మందిలో 11మంది ఏరియా కమిటీ సభ్యులు,, పదిమంది దళ సభ్యులు, ఒక మిలీషియా కమాండర్, మిలిటరీ డిప్యూటీ కమాండర్ మరో ఏడుగురు మిలీషియా సభ్యులు ఉన్నారని వివరించారు. ఐదు రాబరీలు జరిగాయని, ఇంటి తాళాలు పగలగొట్టి గత ఏడాది 18 చోరీలు జరుగుతే ఈ ఏడాది 16 జరిగాయని, రాత్రిపూట గత ఏడాది 137 చోరీలు జరుగగితే, ఈ ఏడాది 130 జరిగాయని, చిన్నచిన్న దొంగతనాలు గత ఏడాది 223 ఏడాది 260 చోటుచేసుకున్నాయని, గత ఏడాది 26 హత్యలు జరగగా ఏడాది 24 జరిగాయన్నారు. 57 అత్యాచారం కేసులు నమోదు కాగా ఈ ఏడాది వాటి సంఖ్య 89 కి పెరిగిందన్నారు. వ్యక్తులపై దాడి చేసి గాయపరిచిన సంఘటనలు గత ఏడాది 676 జరగగా, ఏడాది తగ్గి 574 జరిగాయన్నారు. రోడ్డు ప్రమాదాలు ఏడాది 220 జరిగాయని రెండు శాతం పెరుగుదల ఉందన్నారు.

ఏడాది జనవరిలో ముక్కోటి ఏకాదశి శ్రీరామనవమి ఉత్సవాలు ఎటువంటి ఇబ్బంది లేకుండా నిర్వహించగలిగామని అందరి సహకారంతో సబ్ డివిజన్ పోలీస్ అధికారుల సహకారంతో ముందుకు వెళ్తున్నామని ఎస్పీ వివరించారు రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల పోలీస్ శాఖ పనితీరును మదింపు చేసిన సందర్భంలో ఆరు అంశాలను ప్రభుత్వం పరిగణలోకి తీసుకుంటుందని ఇందులో నాలుగు అంశాల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రథమ స్థానంలో ఉందని ఎస్పీ వివరించారు. ఈ సమావేశంలో కొత్తగూడెం డిఎస్పి షేక్ అబ్దుల్ రహమాన్, డిసిఆర్బి డిఎస్పి మల్లయ్య స్వామి, ఏ ఆర్ డి ఎస్ పి సత్యనారాయణ మణుగూరు డిఎస్పి వీ. రవీందర్ రెడ్డి ఇల్లందు డిఎస్పి ఎం. చంద్రభాను తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### ప్రజావాణికి ముఖ్య మండల అధికారులు గైర్హాజర్ - నిర్వీర్య పరుస్తున్న ప్రజావాణి కార్యక్రమం



*కల్లూరు, డిసెంబర్ 30, ప్రభాతవార్త*

సోమవారం ఉదయం గం. 10.00లకు ప్రారంభమైన ప్రజావాణి కార్యక్రమానికి ముఖ్య మండల అధికారులు గైర్హాజరయ్యారు. ప్రజావాణిలో ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన అధికారులు పై అధికారుల ఆదేశాలను తోసిపుచ్చి గైర్హాజరవుతున్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వీర్యపరుస్తున్నారు. ప్రజావాణి అంటూ ప్రకటనలిస్తూ అధికారులు రాకపోతే తమ సమస్యలు ఎలా పరిష్కారం అవుతాయని మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమానికి ఎంపిడిఓ, వైద్యశాఖ నుండి డాక్టర్లు, ఎంపిఓ, ఎంఈఓ, ఏపిఎంతో పాటు పలువురు అధికారులు మధ్యాహ్నం 12:10 నిమిషాలు సమయమప్పటికీ హాజరు కాలేదు. గైర్హాజరు అయిన అధికారుల వివరాలను జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని తహశీల్దార్ సాంబశివుడు తెలిపారు.

### సీసీ రోడ్లు మంజూరుపట్ల ఎమ్మెల్యే రాగమయికి కృతజ్ఞతలు

*కల్లూరు, డిసెంబర్ 30, ప్రభాతవార్త*



సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆదేశానుసారం కల్లూరు మండల పరిధిలోని పేరువంచ గ్రామ పంచాయితీ పరిధిలోని పురవీధులను సీసీ రోడ్లుగా నిర్మించుటకు సుమారు రూ. 18 లక్షల వ్యయంతో నిర్మించడం జరిగింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎన్నో సార్లు నాయకులను, అధికారులను అడిగినా సీసీ రోడ్‌లు మంజూరు కాలేదు. సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయి మా గ్రామంపై ఉన్న అభిమానంతో సీసీ రోడ్లు మంజూరు చేయించడం జరిగిందని నాయకులు కేసరి శ్రీనివాసరెడ్డి, మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు ఆనందం వ్యక్తపరుస్తూ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

మహిళకు మగ్గం వర్కు ప్రారంభం

### శిక్షణ తరగతులు ప్రారంభించిన జిఎం సతీమణి

*సత్తుపల్లి డిసెంబర్ 30 ప్రభాత వా ర్త*



సింగరేణి ఆధ్వర్యంలో మహిళలకు ఉపాధి కల్పించాలని ధ్యేయంతో సింగరేణి సింగరేణి సేవా సమితి చే ఉచితంగా మగ్గం వర్క్ కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని సింగరేణి జిఎం సతీమణి మధురవాణి సాలెం రాజు ప్రారంభించారు. ఈకేంద్రాల ద్వారా శిక్షణ పొందినటువంటి మహిళకు సోమవారం సేవా సమితి అధ్యక్షురాలు మధురవాణి సాలెం రాజు సర్టిఫికెట్లను అందించటం జరిగింది. సత్తుపల్లి ఫీవిఎన్ కాలనీలో మరల మహిళలకు టైలరింగ్ ఫ్యాషన్ డిజైనింగ్ అండ్ మగ్గం వర్క్ శిక్షణ తరగతులను ఆమె ప్రారంభించడం జరిగింది. శిక్షణ తరగతుల ఫ్యాకల్టీ యనమల సునీత అండ్ వేణి పాల్గొన్న వారిలో ఉన్నారు

## సెల్ ఫోన్ కొనివ్వలేదనే కారణంతో యువకుడు ఆత్మహత్య

*జూలూరుపాడు, డిసెంబర్ 30 - ప్రభాతవార్త:* సెల్ఫోన్ కొనివ్వలేదని మనస్థాపనతో యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన సోమవారం మండల పరిధిలోని వెంగన్నపాలెం గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం వివ రాలిలా ఉన్నాయి... వెంగన్నపాలెం గ్రామానికి చెందిన ఇల్లంగి సాకేత్ (21) తన తల్లిదండ్రులను తనకు కొత్త సెల్ ఫోన్ కొని ఇవ్వాలని అడుగగా, ప్రస్తుతం ఆర్థిక పరిస్థితి బాగు లేదని కొద్దిరోజుల తర్వాత కొనిస్తామని తల్లిదండ్రులు చెప్పారు. తన స్నేహితులందరూ మంచి మంచి సెల్ఫోన్లు వాడుతున్నారని, తనకు సెల్ఫోన్ లేదనే కారణంతో మనస్థాపన చెంది ఇంట్లో ఎవరూ లేని సమయంలో సోమవారం ఉదయం 8 గంటల సమయంలో ఉరి వేసుకొని మృతి చెందాడు. తన కుమారుడి మరణం పై తనకు ఎలాంటి అనుమానం లేదని మృతుడి తండ్రి సంగీతరావు ఫిర్యాదు మేరకు జూలూరుపాడు ఎస్సై రవి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.






# న్యూ ఇయర్ వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరగాలి

**-అలజడులు సృష్టిస్తే ఉపేక్షించేది లేదు**

**-విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు**

**-నిబంధనలను విస్మరిస్తే చర్యలు తప్పవు**

**-భద్రాచలం ఇంచార్జ్ డీఎస్పీ రవీంద్రరెడ్డి**

*భద్రాచలం, ప్రభాతవార్త :*

డిసెంబర్ 31 రాత్రి నిర్వహించుకునే నూతన సంవత్సర వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరగాలని, పోలీస్ యంత్రాంగం ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందని భద్రాచలం ఇంచార్జ్ డీఎస్పీ వీ.రవీంద్రరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. పోలీసుల అధ్వర్యంలో పట్టణ, గ్రామీణా ప్రాంతాల్లోను ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవింగ్ తనిఖీలు నిర్వహించబడుతాయని, అలాగే ప్రజలకు ఇబ్బందులకు గురిచేసే విధంగా బహిరంగ ప్రదేశాల్లో నూతన సంవత్సర వేడుకలను నిర్వహిస్తే వారిపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసుకునే కార్యక్రమాలు రాత్రి 12:30 గంటల వరకు పూర్తి కావాలని, తర్వాత కొనసాగిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని, టపాసులు, మైకులు ఎక్కువ సౌండ్ పెట్టి ఎవరిని ఇబ్బంది పెట్టకూడదని, డీజే లు నిషేధం, వినియోగిస్తే సీజ్ చేసి, కేసులు నమోదు చేస్తామని పేర్కొన్నారు.మద్యం మత్తులో వాహనాలు నడపడం నేరం, వాహనాలు ఇష్టానుసారంగా వేగంగా నడిపితే కేసులు నమోదు చేయడంత ోపాటు జైలు శిక్ష విధించబడుతుందని తెలియజేశారు. ఇల్లు, ప్రవేట్ ఆస్తులపై, వీధి దీపాలపై రాళ్ల వేయడం, అద్దాలను పగలగొట్టడం, మహిళలను ఇబ్బంది పెట్టిన, అసభ్యంగా ప్రవర్తిస్తే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాలని,ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, త్రిబుల్ రైడింగ్, సైలెన్సర్‌లను తీసివేసి వాహనాలు నడపడం, శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, న్యూ ఇయర్ వేడుకలలో నిషేదిత డ్రగ్స్, గాంజా వంటి మత్తు పదార్థాలు విక్రయించిన, వినియోగించిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.మద్యం దుకాణాలను నిర్ణీత సమయంలో క్లోజ్ చేయాలని, మైనర్లకు మద్యం అమ్మకూడదని, బహిరంగ ప్రదేశాల్లో, ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవిస్తే కేసులు పెడుతామని,మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వారికి వాహనాలు ఇచ్చిన వారిపై కేసులు నమోదు చేస్తామని, వారి వల్ల ఏదైనా ప్రమాదం చోటు చేసుకుంటే వారి సంరక్షకుల పైన కేసులు నమోదు చేస్తామని పేర్కొన్నారు.ఈ నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసే ఎలాంటి కార్యక్రమాలు అయన సరే నిర్వహకులు తప్పని సరిగా పోలీసు అధికారుల నుండి ముందస్తూ అనుమతులు తీసుకోవాలని, పై అంక్షలను ఎవరైన అతిక్రమించిన, ఉల్లంఘించినట్లుగా ప్రజల దృష్టికి వస్తే వెంటనే డయల్ 100 నంబర్‌కు సమాచారం అందించడం ద్వారా తక్షణమే స్పందించి వారిపై కఠిన చర్యలు తీసుకోబ డుతాయని తెలియజేశారు. ఈ వేడుకలను ప్రజలు, యువత తమ ఇండ్లలోనే తమ కుటుంబ సభ్యులతో కలిసి సంతోషకరమైన వాతరణంలో నిర్వహించుకోవాలని ప్రజలకు సూచించారు.

## అంబేద్కర్‌ను అవమానించడమంటే దేశాన్ని అవమానించడమే : సిఐటియు

*చర్ల, ప్రభాతవార్త :*



పార్లమెంటు సాక్షిగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నుహేళన చేస్తూ కేంద్ర హోం మంత్రి అమిత్ షా మాట్లాడటం అత్యంత హేయమైన చర్య అని సిఐటియు చర్ల మండల కమిటీ సభ్యులు పేర్కొన్నారు. అంబేద్కర్ ను అవమానించడం అంటే దేశాన్ని అవమానించడమేనని అందుకు నైతిక బాధ్యత వహిస్తూ అమిత్ షాను కేంద్ర మంత్రివర్గం నుంచి తొలగించాలని సిఐటియు డిమాండ్ చేస్తూ సిఐటియు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మండల కన్వీనర్ పాయం రాధాకుమారి, రైతు సంఘం మండల కార్యదర్శి మచ్చా రామారావు మాట్లాడుతూ ... రాజ్యాంగం మీద ప్రమాణం చేసి పార్లమెంట్లోకి అడుగుపెట్టిన అమిత్ షా అదే రాజ్యాంగాన్ని అవమానపరచటం దేశద్రోహ చర్యగా పరిగణించాలని పేర్కొన్నారు. రాజ్యాంగం ఈ దేశ ప్రజలకు ప్రజాస్వామ్యాన్ని, లౌకిక తత్వాన్ని, సమానత్వాన్ని, ప్రసాదించిందని గుర్తు చేశారు. దేశ పాలనకు ,దేశ ప్రజల జీవన గమనానికి అంబేద్కర్ దిశా నిర్దేశం చేశారని పేర్కొన్నారు. అంబేద్కర్ ను అవమానించడం ద్వారా దేశ ప్రజలను అవమానానికి కురిచేస్తుందని ఇటువంటి బిజెపికి దేశాన్ని పరిపాలించే నైతికహక్కులేదని మోడీ అమిత్ షా ఇద్దరు పదవుల నుంచి వైదొలగాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగం ప్రాతిపదికన కార్మికులు, ప్రజలు తమ హక్కుల కోసం పోరాడుతున్నారని సిఐటియు గుర్తు చేస్తుంది. దేశ ప్రజాస్వామిక వ్యవస్థను రక్షించడం కోసం రాజ్యాంగాన్ని, రాజ్యాంగం ప్రసాదించిన విలువలను రక్షించుకోవాల్సిన అవసరం కార్మిక వర్గంపై ఉందని సిఐటియు గుర్తుచేస్తుంది. ఈ నిరసన కార్యక్రమంలో సిఐటియు చర్ల మండల నాయకులు స్వరూప, భానుమతి, శమంతకమణి, రాధా, సరిత, రాణి ,శోభ రాణి తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం పట్టణంలో వెలుగుచూసిన సైబర్‌మోసం

**-సుమారు రూ.32వేలు లూటీ**

**-ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం బాధితుడు ఆవేదన**

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*

ఇటీవల కాలంలో సైబర్ నేరాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉక్కుపాదం మోపుతూ విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. కరోనా జాగ్రత్తలు సూచించినట్టుగానే కాలర్‌టూన్‌లతో సైబర్ మోసాలపై విస్తృత ప్రచారం సైతం చేపట్టారు. అయినా సైబర్ మోసగాళ్ళ ఆగడాలు ఆగడం లేదు. ఈ తరుణంలో తాజాగా భద్రాచలం పట్టణంలో సైతం సైబర్ మోసం వెలుగు చూసింది. పట్టణంలోని వెంకటేశ్వర కాలనీ 8వ సెగ్మెంట్ ఎంపీటీసీ బానోత్ రాముడుకు చెందిన రూ.31,840లు లూటీ అయ్యాయి. బాధితుడు బానోత్ రాముడు తెలిపిన వివరాల ప్రకారం ... ఆదివారం రాముడు ఫోన్‌లోని వాట్సాప్‌కు ఎయిర్‌టెల్ కంపెనీకు వచ్చిన మెసేజ్ రావడంతో ఓపెన్ చేసి లింక్‌ను నొక్కారు. నొక్కడంతో క్రోమ్ యాప్‌లోకి వెళ్లడంతో అప్రమత్తమై ఫోన్ స్విటాఫ్ చేశారు. అయినా సరే రాముడు ఫోన్‌కు వచ్చే మెసేజ్‌లన్ని, డాటా సైబర్ నేరగాడికి చేరడంతో మూడు దఫాలుగా నెంబర్‌కు లింక్ అయిన బ్యాంకు ఖాతాలో నగదు దోచుకున్నాడు. వాట్సాప్‌ను సైతం హ్యాక్ చేశాడు. ఇది గమనించిన బానోత్ రాముడు 1930కు సంప్రదించి విషయం తెలిపి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ప్రభాతవార్తతో మాట్లాడుతూ సైబర్‌క్రైమ్ పోలీసులు ఫార్మెట్‌ను పంపారని, ఫార్మట్‌ను నింపి పంపించానని అన్నారు. అనంతరం క్రైమ్ నెంబర్ కొరకు ఎన్ని సార్లు సంప్రదించినా ఎవ్వరూ స్పందించలేదని వాపోయారు. ఒక మాజీ ప్రజాప్రతినిధి పరిస్థితి ఇలా ఉంటే ఇక సామాన్య ప్రజల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. సైబర్‌మోసగాళ్ల ఉచ్చు నుంచి ప్రజలను ప్రభుత్వం కాపాడాలని కోరారు.

## నేడు పర్ణశాలలో మత్స్యావతారంలో స్వామి వారి దర్శనం

**-వైకుంఠ ఏకాదశి మహోత్సవాలకు పర్ణశాల ముస్తాబు**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::*



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానానికి అనుబంధ దేవాలయమైన దుమ్ముగూడెం మండలంలోని పర్ణశాల పుణ్యక్షేత్రంలో స్వామి వారు మంగళవారం మత్స్యావతారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. శ్రీవైకుంఠ ఏకాదశి మహోత్సవాలకు పర్ణశాల దేవాలయం సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. మంగళవారం నుంచి 9 రోజుల పాటు స్వామి వారు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమివ్వనున్నారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా పర్ణశాలకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా స్వామి వారి దర్శనం త్వరిత గతిన జరిగేలా ఆలయ సిబ్బంది అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. ఈ సందర్భంగా పర్ణశాల దేవాలయానికి నూతన రంగులు అద్దారు. విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా దేవాలయాన్ని అలంకరించారు. భక్తులకు స్వామి వారి దర్శనం సులభతరం అయ్యేలా మొట్టమొదటి సారిగా వివిధ రూపాల్లో అలంకరించిన స్వామి వారిని ప్రత్యేక స్టేజీని నిర్మించి స్టేజీపైన గల సింహాపైన ఉత్సవ మూర్తులను కూర్చోబెట్టి భక్తులకు దర్శనమివ్వనున్నారు. అలాగే ఆలయం వద్ద చలువ పందిళ్ళు వేసి క్లాత్‌తో డెకరేషన్ చేశారు. స్వామి వారి తిరువీధికి అవసరమైన వాహనంను ప్రత్యేకంగా తయారు చేశారు. మంగళవారం స్వామి వారు మత్స్యావతారంలో భక్తులకు దర్శనమివ్వనున్న సందర్భంగా అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు.



## విద్యార్థులు యోగా ద్వారా ఒత్తిడిని తగ్గించుకోవాలి

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::*



కళాశాల విద్యార్థులు పరీక్షలంటే భయాన్ని వీడి యోగా ద్వారా ఒత్తిడిని తగ్గించుకుని మానసిక ప్రశాంతతను కలిగి ఉండాలని తద్వారా పరీక్షలపై భయం పోయి మంచిగా చదువుకొనుటకు యోగా ఉపయోగపడుతుందని దుమ్ముగూడెం జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సీ.హెచ్.కృష్ణవేణి విద్యార్థులకు తెలిపారు. ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కమీషనర్ కృష్ణ ఆదిత్య ఆదేశాల మేరకు దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కళాశాల ప్రిన్సిపల్ సీ.హెచ్.కృష్ణవేణి అధ్యక్షతన ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో హార్ట్‌ఫుల్‌నెస్, ఎక్స్‌పీరియన్స్ లైఫ్, ఫుటేన్సియల్ ప్రోగ్రాంను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ విద్యార్థులతో మాట్లాడుతూ ... క్రమం తప్పకుండా విద్యార్థులు ఉదయం యోగాను చేయాలని తెలిపారు. హార్ట్‌ఫుల్‌నెస్ నోడల్ కో.ఆర్డినేటర్ సీతామహాలక్ష్మి విద్యార్థులతో మాట్లాడుతూ టై ఆఫ్ ఇంపార్టెన్స్, టైమ్ వాల్యూ, టైం ప్రకారం విద్యార్థులు ఒత్తిడి లేకుండా ఎలా చదవాలి అనే తదితర విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వర్ర రాజు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి మల్లెల శ్రీనివాసరావు, పలువురు అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బంగారం చోరీ

*బూర్గంపహాడ్ డిసెంబర్ 30,ప్రభాతవార్త:*



బూర్గంపహాడ్ మండల పరిధిలోని నాగినేని రెడ్డిపాలెం గ్రామంలో ఓ ఇంట్లో బంగారం చోరీ జరిగిన ఘటన ఆదివారం రాత్రి చోటు చేసుకుంటుంది ఈ ఘటనకు సంబంధి ఎస్సై రాజేష్ తెలిపిన వివరాల ప్రకారం నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామంలో ఏపీజీవీబీ గ్రామీణ వికాస బ్యాంకులో క్యాషియర్ గా పనిచేస్తున్న బెజ్జంకి ఉదయ్ అద్దె గృహంలో ఉంటున్నారు ఆదివారం సెలవు కావడంతో తన సొంత ఊరు అశ్వాపురం కుటుంబ సమేతంగా వెళ్లి సోమవారం ఉదయాన్నే ఇంటికి చేరుకోవడంతో ఇంటి తాళాలు పగలకొట్టి ఉండడం బీరువా తెరిచి ఉండడంతో దొంగతనం జరిగి ఉంటుందని భావించి వెంటనే పోలీసులకు సమాచారం అందజేశారు సమాచారం అందిన వెంటనే ఘటన స్థలానికి ఎస్ఐ రాజేష్ చేరుకొని క్లూస్ టీమ్ రప్పించి ఆధారాలు సేకరించారు .సుమారు నాలుగు తులాల బంగారం చోరీకి గురైనట్లు గుర్తించారు. ఈ ఘటనపై బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# సంతోషాల నడుమ నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకుందాం..

**- జిల్లా వ్యాప్తంగా నేడు విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు**

**- డీజే లు,అధిక శబ్దం వచ్చే బాక్స్ లు వినియోగిస్తే ఉపేక్షించేది లేదు..**

**- జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు**

కొత్తగూడెం క్రైం, - ప్రభాతవార్త: జిల్లా ప్రజలందరూ సంతోషాల నడుమ నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకుందామని, జిల్లా వ్యాప్తంగా డిసెంబర్ 31వ తేదీ మంగళవారం నాడు విస్తృతంగా డ్రంకెన్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు వెల్లడించారు. నూతన సంవత్సరం వేడుకల సందర్భంగామైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వారికి వాహనాలు ఇచ్చిన వారిపై కేసులు నమోదుచేస్తామన్నారు. సంతోషాల నడుమ నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలని ప్రజలకు సూచించారు. నూతన సంవత్సర వేడుకలు సమీపిస్తున్న వేళ జిల్లా పరిధిలోని ప్రజలు ప్రశాంతమైన వాతవరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ పోలీస్ శాఖ తరుపున భద్రత ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. మంగళవారంరోజున జిల్లా వ్యాప్తంగా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోను ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవింగ్ తనిఖీలు నిర్వహించబడుతాయని, నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసే ఎలాంటి కార్యక్రమాలు అయన సరే నిర్వాహకులు తప్పని సరిగా పోలీసు అధికారుల నుండి ముందస్తు



అనుమతులు తీసుకోవాలని, అలాగే ప్రజలకు ఇబ్బందులకు గురిచేసే విధంగా నిబంధనలకు విరుద్ధంగా డిజేలు, అధిక శబ్దం వచ్చే బాక్స్ లు ఏర్పాటు చేస్తే ఉపేక్షించేది లేదని తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

– పోలీసుల సూచనలు, నిబంధనలు ఇవే…

1. డిసెంబర్ 31వ తేదీన టపాసులు, మైకులు, ఎక్కువ సౌండ్ పెట్టి ఎవరినీ ఇబ్బంది పెట్టకూడదని , అలా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం.

2. డిసెంబర్ 31న జిల్లా వ్యాప్తంగా డిజేలు నిషేధం. నిబంధనలు విరుద్ధంగా వినియోగిస్తే సీజ్ చేసి కేసులు నమోదు చేస్తాం.

3. మద్యం మత్తులో వాహనాలు నడపటం నేరం. వాహనాలు ఇష్టానుసారంగా వేగంగా నడిపితే కేసులు నమోదు చేయడంతో పాటు జైలు శిక్ష విధిస్తాం.

4. ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్తులపై రాళ్ళు వేయడం, అద్దాలను పగలగొట్టడం, మహిళలను ఇబ్బంది పెట్టినా, అసభ్యంగా ప్రవర్తిస్తే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం.

5. మైనర్ డ్రైవింగ్, ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, త్రిబుల్ రైడింగ్, సైలెన్సర్లు తీసి వాహనాలు నడపటం, శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం.

5. న్యూ ఇయర్ వేడుకల్లో నిషేదిత డ్రగ్స్, గంజాయి లాంటి మత్తు పదార్థాలు విక్రయించినా, వినియోగించినా కఠిన చర్యలు తీసుకుంటాం.

6. మద్యం దుకాణాలను నిర్ణీత సమయంలో మూసివేయాలి. మైనర్లకు మద్యం అమ్మకూడదు.

7. బహిరంగ ప్రదేశాల్లో, ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవిస్తే కేసులు నమోదు చేయడం జరుగుతుంది.ఇ

8. మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వారికి వాహనాలు ఇచ్చి వారిపై కేసులు నమోదు చేస్తాం. వారి వల్ల ఏదైనా ప్రమాదం చోటు చేసుకుంటే వారి సంరక్షకులపైన కేసులు నమోదు చేస్తాం.

ఈ అంశ్ఞలను ఎవరైన అతిక్రమించినా, ఉల్లంఘించినట్లుగా ప్రజల దృష్టికి వస్తే వెంటనే డయల్ 100 కు సమాచారం అందించడం ద్వారా తక్షణమే స్పందించి వారిపై కఠిన చర్యలు తీసుకోబడుతాయని, ఈ వేడుకలను ప్రజలు,యువత తమ ఇండ్లలోనే తమ కుటుంబ సభ్యులతో కలిసి సంతోషకరమైన వాతావరణంలో నిర్వహించుకోవాలని ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేయడం జరుగుతుంది. అదేవిధంగా 2025 సంవత్సరంలో ప్రజలందరికీ మంచి కలగాలని ఆశిస్తూ,జిల్లా ప్రజలందరికీ పోలీస్ శాఖ తరపున ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేశారు.

# శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు

**- కొత్తగూడెం త్రీటౌన్ సీఐ శివప్రసాద్**

కొత్తగూడెం క్రైం, - ప్రభాతవార్త: నూతన సంవత్సర వేడుకల పేరుతో తోటి పౌరులకు అసౌకర్యం కలిగే విధంగా ప్రవర్తిస్తూ, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కొత్తగూడెం త్రీటౌన్ సీఐ శివప్రసాద్ హెచ్చరించారు. పోలీసు శాఖ తరుపున ప్రజలందరికీ ముందస్తు నూతన సంవత్సర హార్థిక శుభాకాంక్షలు తెలిపారు. న్యూ ఇయర్ సందర్భంగా ప్రజా భద్రతను దృష్టిలో ఉంచుకొని ఆయన పలు సూచనలు చేశారు. నూతన సంవత్సరం మొదటి రోజు ఏ కుటుంబం కూడా విషాదకర ఘటనతో ఆరంభం కాకుండా అన్ని జాగ్రతలు తీసుకోవాలని, ముఖ్యంగా తల్లిదండ్రులు తమ యుక్త వయసు పిల్లలకు, మరీ ముఖ్యంగా మైనర్ పిల్లలకు, బైకులు, కార్లను ఇస్తే.. వారు ఆ వాహనాలను వేగంగా,



నిర్లక్ష్యంగా లేక మద్యం, మత్తులో నడపడం వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. ఈ విషయంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండి, సాధ్యమైనంత వరకు పిల్లలను కట్టడి చేసుకోవాలని, న్యూ ఇయర్ సందర్భంగా "డ్రంకెన్ డ్రైవింగ్ కేసులు నమోదు చేసేందుకు, అతివేగం/ప్రమాదకరంగా వాహనాలు నడిపేవారు, త్రిబుల్ రైడింగ్ నడిపే వారి పై నిఘ పెట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. 31వ తేదీ రాత్రి 10 గంటల తర్వాత ఎవరైనా రోడ్లపై అనవసరంగా సంచరిస్తూ పౌరులను అసౌకర్యం కలిగే విధంగా తిరిగే వారిపై న్యూసెన్స్ కేసు బుక్ చేసి వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయన్నారు. ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించి తమ ఏవేడుకలను అర్ధరాత్రి ఒంటిగంట లోపు పూర్తిచేసుకుని తమ తమ ఇళ్లకు వెళ్లాలన్నారు. ఈ విషయాలన్నీ దృష్టిలో ఉంచుకొని ప్రజలందరూ పోలీసు వారితో సహకరించి పూర్తి శాంతియుత, ఆహ్లాదకరమైన వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు సంతోషంగా జరుపుకోవాలని కోరారు.

## గుండెపోటుతో సిపిఎం నాయకురాలు మృతి

నేలకొండపల్లి, డిసెంబర్ 30 ప్రభాతవార్త: మూటాపురం గ్రామానికి చెందిన సిపిఎం నాయకురాలు ఇంటూరి ధనమ్మ (85) సోమవారం గుండెపోటుతో మృతి చెందారు. మృతురాలు ధనమ్మకు కుమారుడు ఉన్నారు. ఈ మృతి సమాచారం తెలుసుకున్న సీపీఎం జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, పార్టీ మండల కార్యదర్శి కె.వి.రామిరెడ్డి ఆమె భౌతిక కాయాన్ని సందర్శించి, ఎర్రజెండా కప్పి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మృతురాలు కుటుంబ సభ్యులకు వారు తమ ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలిపారు. ధనమ్మ ఆకస్మిక మరణం పార్టీ అభివృద్ధికి తీరని లోటు అని వారు అన్నారు. ఆమె పార్టీ పట్ల అత్యంత విశ్వాసం, అంకితభావంతో పార్టీ అభివృద్ధి కోసం కృషి చేశారని వారు కొనియాడారు. ధనమ్మ ఆశయ సాధనకు కోసం పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని వారు చెప్పారు. ధనమ్మ భౌతిక కాయాన్ని సందర్శించిన వారిలో సీపీఎం పార్టీ సీనియర్ నాయకులు ఏలూరి రంగారావు, మండల నాయకులు బెల్లం లక్ష్మీ, ఇంటూరి అశోక్, పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి ఏలూరి రామారావు, నాయకులు తాళ్లూరి శ్రీనివాసరావు, మందుల లక్ష్మయ్య పాల్గొన్నారు.

## గిరిజన వంటకాలు వండేందుకు ధరఖాస్తుల ఆహ్వానం -ఐటిడిఏ పీవో బీ.రాహుల్

భద్రాచలం, ప్రభాతవార్త : సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ, భద్రాచలం కార్యాలయం ఆవరణలో ఉన్న గిరిజన మ్యూజియం నందు స్నాక్స్, చాట్, గిరిజన సాంప్రదాయ, ఇతర వంటకాల తయారీలో ఆసక్తిగల, అనుభవం ఉన్న అభ్యర్థుల నుండి ఈ నెల 31 నాడు దరఖాస్తులు స్వీకరించబడునని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఒక ప్రకటనలో తెలిపారు. కావున ఆసక్తిగల అభ్యర్థులు మీ యొక్క వివరములు, అనుభవ ధ్రువపత్రాలతో ఐటీడీఏ భద్రాచలం సమావేశ మందిరం నందు ఈ నెల 31 మంగళవారం మధ్యాహ్నం రెండు గంటలకు హాజరు కావాలని అదే రోజు అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ నియమ నిబంధనలకు లోబడి జరుపబడునని ఆయన అన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా దేవీలాల్ నాయక్ నియామకం



పాల్వంచ, డిసెంబర్ 30 - ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మండలంలోని పాండురంగాపురం గ్రామానికి చెందిన దేవీలాల్ నాయక్ ఎన్నికయ్యారు. నియామక పత్రాన్ని ఎస్టీ సెల్ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు డాక్టర్ రవి అందజేశారు. గతంలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో చాలా చురుకుగా పనిచేయడం జరిగింది. అదేవిధంగా గతంలో టీపీసీసీగా రేవంత్ రెడ్డి పిలుపు మేరకు రైతుల పక్షాన, నిరుద్యోగుల పక్షాన, విద్యార్థుల పక్షాన, రాస్తారోకోలు, ధర్నా కార్యక్రమాలు చేయడం జరిగిందని, దాని ఫలితంగానే తనకు ఈ పదవి దక్కిందని దేవీలాల్ నాయక్ తెలియజేశారు. అదేవిధంగా ఈ పదవి తనపై ఎంతో బాధ్యతను పెంచిందని కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి అహర్నిశలు కష్టపతానని తెలిపారు. ఈసందర్భంగా రాష్ట్ర డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కకు, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, తుమ్మల నాగేశ్వరరావుకు, వైరా నియోజకవర్గం శాసనసభ్యులు రాందాస్ నాయక్‌కు, పార్లమెంట్ సభ్యులు రఘురామ్ రెడ్డితో పాటు జిల్లా అధ్యక్షులు పోదెం వీరయ్యకు, ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు బెల్లయ్య నాయక్‌కు, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ రవిలకు ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదములు తెలియజేసారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

## రూరల్ సీఐ యం రాజు

ఖమ్మం రూరల్ డిసెంబర్ 30 - ప్రభాతవార్త: మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు, యువకులు నూతన సంవత్సరం సందర్భంగా డ్తీ 30, 31, ర్తి01 రాత్రి వేళలో మద్యం సేవించి వాహనాలు నడిపిన ,మైనర్ డ్రైవింగ్ చేసిన, రాత్రి పూట ఓవర్ స్పీడ్ మరియు ర్యాష్ డ్రైవింగ్ చేసిన, ట్రిపుల్ రైడింగ్ చేసినవారి పైన కఠినమైన చర్యలు తీసుకుంటాము అని రూరల్ సీఐ ముస్కా రాజు తెలిపారు అదేవిధంగా ముందస్తుగా ఎలాంటి పర్మిషన్ లేకుండా డీజే లు పెట్టడం గాని ,రోడ్ల పైన కేకులు కట్ చేసి బాంబులు కాల్చడం గాని, రోడ్డుపైన మద్యం సేవించడం గాని చేస్తే చట్టపరంగా వారిపై కేసులు నమోదు చేసి చర్య తీసుకోవటం జరుగుతుంది అన్నారు. అందరూ తమ కుటుంబ సభ్యులతో క్షేమంగా కొత్త సంవత్సరాన్ని జరుపుకోవాలని కోరారు. ముందస్తుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెపారు.

## కుటుంబ సర్వే ఎన్యుమరేటర్లకు పారితోషకం చెల్లించాలి

ఆళ్లపల్లి డిసెంబర్ 30 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర ఇంటింటి సర్వే నిర్వహించిన ఎన్యుమరేటర్లకు పారితోషకం చెల్లించాలని టి పి టి ఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఈసం ముత్తయ్య బానోత్ బోజ్య అన్నారు సోమవారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సమగ్ర ఇంటింటికి కుటుంబ సర్వే చేసిన ఎన్యుమరేటర్లకు ఉద్యోగ ఉపాధ్యాయులు సర్వేలో పాల్గొని విజయవంతంగా పూర్తి చేసి సంబంధించిన సమాచారం మొత్తం కూడా ఉన్నతాధికారులకు అందజేయడం జరిగిందని వారికి రావాల్సిన పారితోషకం ఇంతవరకు ఇవ్వలేదని తక్షణమే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని వారు అన్నారు

## మహిళలు ఉచిత శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

**- ఏరియా సేవా అధ్యక్షురాలు మధురవాణి షాలెంరాజు**



*రుద్రంపూర్, డిసెంబర్ 30 - ప్రభాతవార్త:*

సింగరేణి సేవా సమితి ద్వారా అందిస్తున్న ఉచిత వృత్తి శిక్షనా తరగతులను మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్తికంగా కుటుంబానికి చేయూతనివ్వాలని ఏరియా సేవా అద్యక్షురాలు మధురవాణి శాలెంరాజు అన్నారు., సోమవారం కొత్తగూడెం ఏరియా సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో సత్తుపల్లి లోని జలగం నగర్ కాలనీ మరియు పివి నరసింహారావు కాలనీ నందు ఉచిత వృత్తి శిక్షణ తరగతులను ఆమె



ప్రారంభించారు. కంప్యూటర్ కోర్స్, టైలరింగ్ కోర్స్, మగ్గం ఫ్యాషన్ డిజైనింగ్ కోర్సులు అందుబాటులో ఉన్నాయన్నారు. సింగరేణి సంస్థ అందిస్తున్న సేవలను కొనియాడారు. సింగరేణి సేవా సమితి ద్వారా ఈ ఉచిత వృత్తి శిక్షణ తరగతులకు హాజరై నిరుద్యోగ మహిళలు, గృహిణులు వారి కుటుంబాలకు ఆర్థిక లబ్ధిని చేకూర్చుకోవాలన్నారు. వారు ఈ శిక్షణ తరగతులకు శ్రద్ధగా క్రమశిక్షణతో, ఆసక్తితో హాజరై నేర్చుకోవాలని, నేర్చుకోవడమే కాకుండా ఇతరులకు కూడా నేర్పించి స్వయం ఉపాధి పొందేలా ప్రోత్సహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భవాని రవీందర్, జే.వి.ఆర్ ఓ.సి సీనియర్ పిఓ కె. దేవదాస్, వార్డు కౌన్సిలర్ నాగలక్ష్మీ, సింగరేణి సేవా సమితి కోఆర్డినేటర్ సిహెచ్ సాగర్‌లు పాల్గొన్నారు.

## ప్రమాదాలకు నిలయం కారేపల్లి బస్టాప్ సెంటర్

*కారేపల్లి, డిసెంబర్ 30, ప్రభాతవార్త*

రోజు రోజుకు పెరుగుతున్న వాహనాల రాకపోకలతో పాటు ట్రాఫిక్ సమస్య అధికం కావడంతో ప్రతి రోజు బస్టాప్ సెంటర్ వాహనాల రాకపోకలతో ప్రమాదాలకు నెలవులుగా మారాయి. రెండురోజుల క్రితం 2 వీలర్పైవస్తున్న వ్యక్తి బస్టాండ్ సెంటర్ వద్ద లారీ డి కొనే ఘటన తృటిలో తప్పిపోయింది. పలువురు వాహనదారులు కూరగాయల దుకాణాలు ప్రధాన రహదారి కూడలిపై వాహనాలనునిలిపి ఉంచటం ప్రదానసమస్యగా మారింది ప్రతి నిత్యం వందలాది వాహనాల రాకపోకలతోపాటు వివిధ కళాశాలలకు వచ్చే విద్యార్థులు వివిధ గ్రామాల నుండి వచ్చే ప్రజలు వ్యాపారకూడలి కావడంతో విపరీతంగా జనసమూహంతో రద్దీగా ఉండే కారేపల్లి బస్ స్టాప్ సెంటర్ నేడు ఆర్ అండ్ బి రహదారి మార్గం ఆక్రమణలకు గురై ప్రమాదకరంగా మారింది. కారేపల్లి, ఇల్లందు వెళ్లే ప్రధాన రహదారి కూడలి మూలమలుపు ప్రమాదాలకు నిలయంగా ఉంది. ఈ రహదారి టర్నింగ్లో ఇల్లందు వెళ్లే ఆటోలు రహదారిపైనేనిలుపుదల చేయడం ప్రధాన సమస్యగా మారింది. ఇకపోతే ఆర్ అండ్ బి రహదారి ఇరువైపులా వ్యాపారవర్గాలు ఆక్రమించుకోవడంతో పాటు రహదారిపైనే వ్యాపార లావాదేవీలు కొనసాగించటంతో ట్రాపిక్ సమస్యతో పాటు ప్రజలకు తీవ్ర అసౌకర్యం నెలకొంది. ఇదే కూడలికి రైల్వే స్టేషన్కు వెళ్లే రహదారి మార్గంలో చిరువ్యాపారులు రహదారిపైనే విక్రయాలు కొనసాగినూ ఉంటారు.ఇకపోతే ప్రతి నిత య్ వందలాది మంది విద్యార్థులు రైల్వే, బస్ల రాకపోకలతో నిత్యం రద్దీగా ఉండే ఈ సెంటర్ వద్ద పోలీస్ నియంత్రణ లేదు. కనీసం వాహనదారులైన తమ వంతు బాధ్యతనుకూడా వట్టించుకోని దుస్తితి. ఇక పోలీసులు మొక్కుబడిగా సాయంత్రం వేళలో వాహనాలను తనిఖీ చేయడం, జరిమానాలు విధింటంతోనే పని అయిపోయిందని భావిస్తున్న ట్లుగా విమర్శలు వస్తున్నాయి. ఇంత దారుణంగా ఉన్నా ఆర్ అండ్ బి శాఖ మాత్రం మొద్దు నిద్ర వహిస్తూ తమకు ఏదీ పట్టనట్లు వ్యవహరించటంగమనార్హం. ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు ఆలోచిస్తే పోతుందని నిర్లక్ష్యంగా వ్యవహరించే ఆర్ అండ్ బి శాఖ తీరుపట్ల సర్వత్రా విమర్శలు వస్తున్నాయి.

## తిమ్మంపేట పాఠశాలలో విద్యార్థులకు సైకిల్స్ పంపిణీ



*ములకలపల్లి, డిసెంబర్ 30 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని తిమ్మంపేట ప్రాథమికోన్నత పాఠశాలలోని విద్యార్థిని, విద్యార్థులకు సోమవారం ఉచిత సైకిల్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. పలువురు దాతలు, సంస్థల సహకారంతో పాఠశాల హెచ్ఎం కృషితో ఏర్పాటు చేసిన సైకిల్స్‌ను గ్రామ పూర్వ నివాసి తాండ్ర వెంకట కృష్ణ(అడ్వకేట్) చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం బి శంకర్ మాట్లాడుతూ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల



అవసరాన్ని గుర్తించి సైకిల్ ్స పంపిణీ చేయాలనే కృతనిశ్చయంతో చేసిన ప్రయత్నం విజయవంతమైందని ఇందుకు జలగం లీలా సంతోష్ కుమార్, జలగం చంద్ర శేఖర్ దాతలు ఆర్థిక సహకారం చేశారని అన్నారు. విద్యార్థులకు సైకిల్స్ పంపిణీ కార్యక్రమం స్పూర్తి నిచ్చేదని, పాఠశాలకు నడిచి వస్తూ ఇబ్బందులు పడుతున్న విద్యార్థుల అవసరం మేరకు తీసుకున్న నిర్ణయానికి దాతల దాతృత్వం తోడవడంతో ఒక స్పూర్తినిచ్చే కార్యక్రమానికి తిమ్మంపేట పాఠశాల వేదికైందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్‌రావు, పాఠశాల అభివృద్ధి కమిటి సెక్రటరీ జలగం చంద్ర శేఖర్, సభ్యులు మధు సూధన్, గ్రామ పెద్దలు కాంతారావు, భాస్కర్, జోగయ్య, ఉపాధ్యాయులు నిర్మల, సురేష్, ప్రశాంత్, ముత్తేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను మంత్రివర్గం నుండి తొలగించాలి

**-చట్ట ప్రకారం కేసు నమోదు చేయాలి**

**-వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిరసన**

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*

భారత పార్లమెంట్‌లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా ను తక్షణమే మంత్రివర్గం నుండి తొలగించాలని, అతనిపై కేసు నమోదు చేయాలని వామపక్ష పార్టీలు సిపిఎం,సిపిఐ,సిపిఐ (ఎంఎల్ మాస్ లైన్)ల ఆధ్వర్యంలో సోమవారం ప్లకార్డులు చేతబూని నిరసన తెలిపారు. సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగిన సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బి.నర్సా రెడ్డి, సిపిఐ పట్టణ నాయకులు మారెడ్డి శివాజీ, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు సాయిలు మాట్లాడుతూ .. భారత రాజ్యాంగాన్ని రచించి భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచం ముందు ఉంచిన మహా మేధావి, బడుగు బలహీన వర్గాల ఆరాధ్య దైవం అయిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పట్ల కేంద్రంలోని బిజెపికి గాని, ఆ నాయకత్వానికి గాని ఏమాత్రం గౌరవం లేదని దుయ్యబట్టారు. కులాల పేరుతో, మతాల పేరుతో భారత ప్రజల ఐక్యతను విచ్ఛిన్నం చేసి రాజకీయంగా లబ్ధి పొందాలని కేంద్రప్రభుత్వం కుట్ర పన్నుతున్నాయని విమర్శించారు. రాజ్యాంగబద్ధంగా పార్లమెంటు సభ్యునిగా ఎన్నికై హోం మంత్రిగా బాధ్యతలలో ఉన్న అమిత్ షా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయటం అభ్యంతరకరమని, తక్షణమే అమీషాను బర్తరఫ్ చేయాలని, ఈ విషయంలో ప్రధాని నరేంద్ర మోడీ నోరు విప్పాలని డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు మాట్లాడి కార్యక్రమాన్ని ముగించారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ నాయకులు డి.సీతాలక్ష్మి, ఎన్.నీలావతి, యు.జ్యోతి, ఎన్.నాగరాజు, కుంజా శ్రీనివాస్, అజయ్ కుమార్, చాట్ల శ్రీను, ధనకొండ రాఘవయ్య, కోరాడశ్రీనివాస్, మచ్చా రమా, సక్కుబాయి,రాధ, నాగలక్ష్మి పాల్గొన్నారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మిదేవిపల్లి, చంద్రుగొండ**

## అమిత్‌షాను కేంద్ర మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలి



*ములకలపల్లి, డిసెంబర్ 30 ప్రభాతవార్త:*

భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాను వెంటనే మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు అన్నవరపు కనకయ్య డిమాండ్ చేశారు. మండల కేంద్రం ప్రధాన సెంటర్‌లో రహదారిపై సోమవారం అమిత్‌షాకు వ్యతిరేకంగా నిరసనలు చేస్తూ రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా కనకయ్య మాట్లాడుతూ భారతరత్న అంబేద్కర్‌ను అవమానించడం అంటే భారత దేశ ప్రజలను అవమానించడమేనని అన్నారు. 75ఏళ్ళ భారత రాజ్యాంగంపై చర్చ జరుగుతున్న సమయంలోనే రాజ్యాంగ నిర్మాతను అవమానించేలా చేయడం సరైనది కాదని అన్నారు. నోటితో నవ్వి నొసటితో వెక్కిరించిన తీరుగా అంబేద్కర్ పట్ల బిజెపి వ్యవహరిస్తుందని అన్నార. రాజ్యాంగ హక్కులను, విలువులను పరిరక్షించేందుకు దేశ ప్రజలు పాటు పడాలని పిలుపునిచ్చారు. మహానుభావుడు అంబేద్కర్‌పై అమిత్‌షా చేసిన వ్యాఖ్యలను ఖండించాలని ఆయన్ను వెంటనే కేంద్ర మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు, నిమ్మల మధు, జి లక్ష్మి, నరసయ్య, గడ్డం వెంకటేశ్వర్లు, కంపసాటి వెంకటేశ్వర్లు, వగ్గెల ఏసు, కృష్ణయ్య, భద్రయ్య, సుందర్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ దినోత్సవ వేడుక



*ములకలపల్లి, డిసెంబర్ 30 ప్రభాతవార్త:*

ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ దినోత్సవ వేడుక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జెండాను ఆవిష్కరించి భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా కమిటి సభ్యులు రామ్ చరణ్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పరిష్కార పోరాటంలో ఎస్ఎఫ్ఐ మడమతిప్పని పోరాటాలు చేసిందని అన్నారు. ఎస్ఎఫ్ఐ ఏర్పడిన నాటి నుండి విద్యార్థుల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారం కోసం అలుపెరుగని పోరాటం చేస్తుందన్నారు. ఈ పోరాటాలలో చాలా మంది విద్యార్థి నాయకులను కోల్పోవడం, నిర్బంధాలు, కేసులు ఎదుర్కొంటూ, ప్రభుత్వాలు దాడులు చేస్తున్నప్పటికి మతోన్మాద దాడులను తిప్పికొడుతూ శాస్త్రీయ విద్యావిధానం కోసం అనునిత్యం పోరాడుతూ వస్తుందన్నారు. భవిష్యత్‌లో విద్యారంగం కోసం అనేక రూపాల్లో పోరాటాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సూర్య, కీసరి స్వాతి, సోహెల్, శృతి, అమృత, దివ్య, అంజలి, శైలజ, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో రైతుకు భరోసా




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## పంచాయతీ ఎన్నికలకు గ్రామ కాంగ్రెస్ శ్రేణులుసిద్ధం గా ఉండాలి

### క్లస్టర్ సమావేశంలో సూరంశెట్టి

*మధిర డిసెంబర్ 30 ప్రభాతవార్త*



రాష్ట్రంలోని రైతులకు కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అండగా నిలుస్తున్నదని మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ పేర్కొన్నారు. మధిర మండల పరిధిలోని మాటూరు గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షుడు ఇటికల కృష్ణారావు అధ్యక్షతన క్లస్టర్ ఇన్చార్జులు దారా బాలరాజు, కర్నాటి రామారావు ఆధ్వర్యంలో క్లస్టర్ సమావేశం సోమవారం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో కిషోర్ పాల్గొని గ్రామ కాంగ్రెస్ నాయకులకు దిశా నిర్దేశం చేశారు. మధిర నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు అహర్నిశలు కృషి చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రివర్యులు గౌరవనీయులైన మల్లు భట్టి విక్రమార్క మదిర మండలాన్ని అభివృద్ధిలో పరచటంలో భాగంగా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వందల కోట్ల రూపాయలతో లింకు రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారన్నారు., ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేశారని అన్నారు, మధిర పట్టణంలో అండర్ డ్రైనేజ్ నిర్మాణానికి 120 కోట్ల రూపాయలు మంజూరు చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన వెంటనే ఉచిత విద్యుత్, ఉచిత బస్సు వెంటనే అమలు చేసిందన్నారు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం కార్యచరణ చేపడుతుందన్నారు. భట్టి విక్రమార్క మానసపుత్రిక అయినటువంటి ఇందిరమ్మ డైరీ పనులను శరవేగంగా ప్రారంభించి మహిళలను మహారాణులను చేయాలని ప్రణాళిక రూపొందించారు అన్నారు, దేశంలో ఏ రాష్ట్రాలు చెయ్యని విధంగా తెలంగాణ రైతులు దేశానికి ఆదర్శంగా ఉండేలా ప్రజా ప్రభుత్వం తొలి ఏడాదిలోనే రెండు లక్షల వరకు రైతు రుణమాఫీ కింద రెండు నెలల వ్యవధిలోనే 21 వేల కోట్ల రూపాయల నగదును రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసినట్టు తెలిపారు.రాష్ట్ర బడ్జెట్లో వ్యవసాయం అనుబంధ రంగాలకు 72,659 కోట్లు కేటాయించినట్లు తెలిపారు.ప్రజా ప్రభుత్వం రైతు భరోసా ఇచ్చేందుకు కట్టుబడి ఉంది అని పంటల బీమా పథకం కింద ప్రీమియం మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వమే రైతుల పక్షాన చెల్లిస్తుందని తెలిపారు. పంటలకే కాదు రైతు కుటుంబానికి భరోసాగా నిలిచేందుకు రైతు బీమా పథకం కింద రైతుల పక్షాన ప్రభుత్వమే ప్రీమియం చెల్లిస్తుంది అన్నారు. మండలం లోని కాంగ్రెస్ గ్రామ శాఖ నాయకులు పంచాయతీ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని గ్రామాల్లో తిరిగి ప్రజా ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమ పథకాలు ప్రజలందరికి అందేలా చూడాలని ఈ సందర్భంగా నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో మండల బీసీ సెల్ అధ్యక్షుడు చిలువేరు బుచ్చిరామయ్య సైదల్లిపురం మాజీ సర్పంచ్ పులి బండ్ల చిట్టిబాబు మాటూరు గ్రామ కాంగ్రెస్ నాయకులు పుట్టా పుల్లారావు, కొంగల ప్రసాద్, కొంగల భాస్కర్, కోటేశ్వరరావు, శ్రీనివాస్ రాజు, వెంకటేశ్వర్లు, ఆదినారాయణ, రాంబాబు సత్యనారాయణ మొదలగువారు పాల్గొన్నారు

## మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు నివారణకు చర్యలు

## ఇందిరమ్మ ఇళ్ల సర్వేని వేగంగా పూర్తి చేయాలి



*ముదిగొండ ప్రభాతవార్త డిసెంబర్ 30*

ముదిగొండ మండల పరిధిలోని బాణాపురం, వల్లభి గ్రామాలలో జిల్లా పంచాయితీ అధికారి ఆశాలత క్షేత్ర స్థాయిలో పర్యటించి ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.లోపాలు లేకుండా సర్వే జాగ్రత్తగా నిర్వహించాలని సూచించారు వారి వెంట మండల పంచాయితీ అధికారి వాల్మీకి కిషోర్, గ్రామ పంచాయతీ సెక్రటరీలు,గ్రామ పంచాయితీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## టాలెంట్ టెస్టులో ప్రతిభ చాటిన విద్యార్థులు

*బోనకల్, ప్రభాతవార్త :*



ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు టాలెంట్ టెస్ట్ లో తమ ప్రతిభను చాటారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించిన మండల స్థాయి సాంఘిక శాస్త్ర ప్రతిభా పాటవ పరీక్షలో ఇంగ్లీష్ మీడియం విభాగంలో ముష్టికుంట్ల, బోనకల్, గోవిందాపురం విద్యార్థులు డి. విమల, జి. మనస్విని, సిహెచ్. మహితలు వరుసగా మొదటి మూడు స్థానాలలో నిలిచారు. తెలుగు మీడియం విభాగంలో మోటమర్రి, చిరునోముల, గోవిందాపురం పాఠశాలలో చదువుతున్న కే వంశీ, కే వెంకట శివతేజ, ఎస్ ఝాన్సీలు తన ప్రతిభా పాటవాలు ప్రదర్శించి మొదటి మూడు స్థానాలలో నిలిచారు. ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న మేఘన, సుస్మిత, జోషితలు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. బోనకల్ జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు గోపీచంద్ విద్యార్థులకు బహుమతులను అందజేశారు. క్రమశిక్షణతో చదివి వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలను సాధించాలని విద్యార్థుల నుద్దేశించి మాట్లాడారు. ప్రతిభాపాటవ పరీక్షలో నైపుణ్యం కనబరిచిన విద్యార్థులను ఉపాధ్యాయులు విజయలక్ష్మి, నరసింహారావు, సురేష్, శారద, ఝాన్సీ, లక్ష్మణరావు రమేష్ , శ్రీనివాసరావు, లక్ష్మణరావు, తదితరులు అభినందించారు.

## బోనకల్ లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం ఏకగ్రీవం

*బోనకల్. ప్రభాతవార్త,*

,మండల కేంద్రంలో నూతనంగా లయన్స్ క్లబ్ ఏర్పాటు చేసినట్లు డిస్టిక్ గవర్నర్ కాపా మురళీకృష్ణ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవా భావం గల వ్యక్తులు క్లబ్బులో మెంబర్స్ కావటం శుభ పరిణామం ఇది ప్రపంచవ్యాప్తంగా 210 దేశాలలో ఏర్పడి 50వేల క్లబ్బులు ఉన్నాయి భారతదేశపరంగా ఐదువేల క్లబ్లు ఉన్నట్లు లయన్స్ క్లబ్ ద్వారా కంటి ఆపరేషన్లు, కుట్టు మిషన్ల పంపిణీ, పెద్ద పెద్ద ప్రాజెక్టులు చేయనున్నట్లు అనేక సేవా కార్యక్రమాలు జరిగినట్లు తెలిపారు చైర్మన్ గా బీపీ నాయక్, సెక్రెటరీగా భాగం రాకేష్, ట్రెజరర్ గా మరసకట్ల సంజీవరావు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది వీరు చార్టెడ్ మెంబర్స్ గా ఉంటారు ఈ కార్యక్రమంలో డిస్టిక్ గవర్నర్ కాపా మురళీకృష్ణ వైరా, బాలయ్య గారు పాల్వంచ, చింతల వెంకట శివప్రసాద్ భద్రాద్రి కొత్తగూడెం గవర్నర్ పాల్వంచ, లగడపాటి ప్రభాకర్ వైరా క్లబ్ చైర్మన్ , ఉంద్రు శ్యాంబాబు లైన్స్ క్లబ్ డైరెక్టర్ వైరా, తోటకూర శ్రీకాంత్ లైన్స్ మెంబర్ వైరా,మాజీ లైన్స్ నెంబర్ పాసంగుల కోటేశ్వరావు, పారా కోటేశ్వరావు, గుగులోతు నాగేశ్వరావు, మరీద్ శ్రీను, గద్దల కరుణాకర్, రమేష్ నాయక్, కిషోర్, మొదలగు వారు పాల్గొన్నారు

## కుర్నవల్లిలో సర్వే వేగవంతం చేయండి

### - ఆర్డిఓ రాజేంద్రగౌడ్

*తల్లాడ, డిసెంబర్ 30, ప్రభాతవార్త*



కుర్నవల్లిలో ఇందిరమ్మ ఇళ్ళ సర్వేను వేగవంతం చేయాలని కల్లూరు ఆర్డిఓ ఎల్. రాజేంద్ర గౌడ్ కోరారు. సోమ వారం కుర్నవల్లిలో ఇందిరమ్మ ఇళ్ళ సర్వే ను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ 60 శాతమే సర్వే పూర్తయిందని సిబ్బందిని పెంచి సర్వే ప్రక్రియ వేగవంతమయ్యేలా చేయాలని ఆర్డిఓ ఎంపిఓ కొండపల్లి శ్రీదేవిను ఆదేశించారు. జనాభా ప్రాతిపదికన కుర్నవల్లి గ్రామం పెద్దదని, ఒకే లాగిన్ ద్వారా ఎన్ని రోజులు సర్వే చేస్తారని, సిబ్బందిని నియమించి ఎక్కువ లాగిన్‌ల ద్వారా సర్వే వేగవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిర్దావర్ ఖాజా మొయినుద్దీన్, కార్యదర్శి రాంబాబు, ఏపిఓ కోటయ్య పాల్గొన్నారు.

## నూతన సంవత్సర వేడుకలను సరదాగా గడుపుకోండి

### - అత్యుత్సాహం చూపితే చర్యలు తప్పవు
### - ఎస్సై కొండలరావు హెచ్చరిక


*తల్లాడ, డిసెంబర్ 30, ప్రభాతవార్త*



నూతన సంవత్సర వేడుకలను సరదాగా గడుపుకోవాలని ఎస్సై బి. కొండలరావు కోరారు. నూతన సంవత్సరం పురస్కరించుకుని తల్లాడ మండలంలో న్యూ ఇయర్ వేడుకల్లో ప్రమదాలకు తావు లేకుండా ప్రధానంగా యువత అత్యుత్సాహంతో కాకుండా ఆనందంగా కుటుంబ సభ్యులతో గడుపుకోవాలని ఎస్సై కోరారు. మంగళవారం రాత్రి మండల వ్యాప్తంగా సిబ్బందితో గస్తీ ఏర్పాటు చేయడం జరుగుతుందని, వాహనాలపై ట్రిబుల్ రైడింగ్, ర్యాష్ డ్రైవింగ్ చేస్తే కఠినచర్యలుంటాయని హెచ్చరించారు. అలాగే డిజేలు పెట్టుకుని నృత్యాలు చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఈ విషయాల్లో ఎవరిని ఉపేక్షించబోమని ఎస్సై స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మండల ప్రజలకు ఎస్సై నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## కోటి పన్నెండు లక్షల రూపాయల విలువగల గంజాయి దగ్ధం

*తల్లాడ, డిసెంబర్ 30, ప్రభాతవార్త*



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో వివిధ కేసుల్లో పట్టుకున్న గంజాయిని మండల పరిధిలోని గోపాలపేట వద్ద ఉన్న ఏడబ్ల్యూఎం కన్సల్టెంగ్ లిమిటెడ్ నందు దగ్ధంచేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో 24 కేసుల్లో పట్టుబడ్డ కోటి పన్నెండు లక్షల రూపాయలు విలువైన 449 కేజీల గంజాయిని ఎక్సైజ్ అధికారులు సోమవారం దగ్ధం చేశారు. నాలుగు నెలల క్రితం పోలీస్‌లు రెండు కోట్ల రూపాయలు విలువైన గంజాయిని దగ్ధం చేసిన విషయం తెలిసిందే.

# మారుమూల గ్రామమైన పూసుకుంట గ్రామానికి వసతి సౌకర్యాలు కల్పించాలి

## -సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పనులు మొదలు పెట్టాలి

## -ఐటిడిఏ పీవో బీ.రాహుల్

*భద్రాచలం, ప్రభాతవార్త :*



పూసుకుంట గ్రామంలో నివసిస్తున్న కొండరెడ్ల గిరిజనులకు మౌలిక వసతులు ముఖ్యంగా కరెంటు, రోడ్డు, వ్యవసాయానికి సంబంధించిన పనులు ఫారెస్ట్ క్లియరెన్స్ కొరకు ప్రతిపాదనలు పంపినందున ఆ గ్రామాల లోని గిరిజనులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోని పనులు ప్రారంభించాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. సోమవారం తన చాంబర్లో హార్టికల్చర్, అగ్రికల్చర్, కరెంటు, ఫారెస్ట్ అధికారులతో ఆ గ్రామంలో కల్పించవలసిన మౌలిక వసతుల గురించి ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, చేనేత మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పర్యటన సందర్భంగా గ్రామస్తులు కోరిన విధంగా రోడ్డు సౌకర్యం, పంటలు పండించుకోవడానికి కరెంటు సౌకర్యం, బోర్లు వేయడానికి ప్రతిపాదించినందున తప్పనిసరిగా రోడ్డు క్లియరెన్స్ కి ప్రతిపాదనలు సమర్పించినందున ఆర్ అండ్ బి అధికారులు ఈనెల 31 నుండి రోడ్డు పనులు గ్రామంలో నుండి ప్రారంభించాలని, కల్వర్టులు సంబంధించిన పనులు కూడా ప్రారంభించి రెండు నెలల్లో పూర్తి చేయాలని అన్నారు. అలాగే ఆ గ్రామంలో నీటి వసతి కొరకు తప్పనిసరిగా బోర్లు, కరెంట్ సరఫరా గ్రౌండ్ వాటర్, విద్యుత్ శాఖ అధికారులు జాయింట్ గా సర్వే చేసి జనవరి 20 వరకు బోర్లు, విద్యుత్ సరఫరా అయ్యేలా చూడాలని, ప్రస్తుతం ఉన్న పాత బోర్లు ఏమైనా చెడిపోయి ఉంటే వాటి స్థానంలో రైతులందరికీ సరిపడే విధంగా 14 బోర్లు వేయించాలని అన్నారు. అవసరమైతే సోలార్ విద్యుత్తు కనెక్షన్లు ఇవ్వడానికి కూడా ప్రయత్నించాలని అన్నారు. బోర్లు, కరెంటు సరఫరా అయిన వెంటనే ఐటీడీఏ ద్వారా హార్టికల్చర్ మరియు వ్యవసాయం చేసుకునే 20 మంది రైతులకు ఐటీడీఏ ద్వారా మోటార్లు అందిస్తామని, కరెంట్ సరఫరా చేయడానికి సబ్సిడీ 70 ఉన్నందున మిగతా 30 శాతం ఐటీడీఏ ద్వారా చెల్లించడానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తామని, బోరు, కరెంటు సౌకర్యం కలగగానే తమ పొలాల్లో కనీసం రెండు లక్షల ఆయిల్ ఫామ్ చెట్లు వేయించి, అంతర్ పంటలుగా జొన్న, కొండజొన్నలు, బొబ్బర్లు, పొలం గట్ల వెంట వెదురు వేసుకునేలా వ్యవసాయ అధికారులు వారికి సలహాలు సూచనలు ఇవ్వాలని, మునగ చెట్లు, ఇతర పండ్లకు సంబంధించిన చెట్లు వేసే విధంగా సూచించాలని అన్నారు. అధికారులందరూ సమన్వయంతో మంత్రివర్యులు చెప్పిన విధంగా వారికి కావాల్సిన అన్ని వసతులు కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి (జనరల్) డేవిడ్ రాజ్, కరెంటు ఎస్సీ మహేందర్ రెడ్డి, ఏడి వెంకటరత్నం, జిల్లా ఉద్యానవన అధికారి కిషోర్, డీఎవో బాపూరావు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి రాములోరి హుండీ ఆదాయం రూ.1,71,20,321లు

## -వివరాలు వెల్లడించిన దేవస్థాన ఈవో ఎల్.రమాదేవి

*భద్రాచలం కల్చరల్, ప్రభాతవార్త :*



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలోని హుండీలలో సమకూరిన ఆదాయాన్ని సోమవారం దేవస్థానంలోని చిత్రకూట మండపంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి(ఈవో) ఎల్.రమాదేవి పర్యవేక్షణలో నిర్వహించారు. లెక్కింపు అనంతరం సమకూరిన ఆదాయ వివరాలను ఈవో రమాదేవి వెల్లడించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ... మొత్తం ఆదాయం రూ.1,71,20,321లు సమకూరిందని, ఇందులో 92 గ్రాముల బంగారం, 1.485 కేజీల వెండి సమకూరిందని తెలియజేశారు. అదేవిధంగా విదేశీ ఖరెన్సీ అయిన యూఎస్ఏ డాటర్లు 923, ఆస్ట్రేలియా డాలర్లు 165, సింగపూర్ డాలర్లు 12, కెనడా వింగిట్ డాలర్స్ 20, ఇంగ్లాడ్ ఫైండ్స్ 5, యూరప్ యూరో 10, మలేషియా రింగిట్స్ 20లు, థైలాండ్ బాట్స్ 20లు సమకూరాయాన్నారు. శ్రీస్వామి వారి హుండీ ఆదాయాన్ని చివరిసారిగా గత నెల అయిన నవంబర్ 7వ తేదీన లెక్కించామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన సిబ్బంది, ఎస్టీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

# దేశ ప్రజలకు అమీత్‌షా క్షమాపణ చెప్పాలి

## - వామపక్షాల జిల్లా నేతలు డిమాండ్

## - కొత్తగూడెం బస్టాండ్ సెంటర్‌లో నిరసన

*కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 30 - ప్రభాతవార్త:*



రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబెద్కరును అవహేళన చేస్తూ అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్రహోం శాఖ మంత్రి అమిత్‌షా దేశ ప్రజలకు భేషరతుగా క్షమాపణ చెప్పాలని, తక్షణమే పదవికి రాజీనామా చేయాలని వామపక్షాల జిల్లా నేతలు డిమాండ్ చేశారు. వామపక్షాల జాతీయ కమిటి పిలుపుమేరకు దేశ వ్యాపితంగా చేపట్టిన నిరసన కార్యక్రమాల్లో భాగంగా జిల్లా కేంద్రంలోని బస్టాండు సెంటరులో సిపిఐ, సిపిఎం, సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ, సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్, సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ పార్టీల ఆధ్వర్యంలో సోమవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. అమిత్ షా వ్యాఖ్యలను నిరసిస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సలిగంటి శ్రీనివాస్, సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు సహాయకార్యదర్శి గౌని నాగేశ్వరరావు, చంద్రన్నవర్గం నాయకులు కందగడ్ల సురేందర్, సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా నాయకులు ముద్దా బిక్షంలు మాట్లాడుతూ... కేంద్రంలోని బీజేపి ప్రభుత్వానికి రాజ్యాంగం పట్ల గౌరవం లేదని, రాజ్యాంగాన్ని మార్చాలనే బీజేపీ ఆంతర్యం అమీతాషా వ్యాఖ్యలతో బహిర్గతమైందన్నారు. అంబేద్కర్, రాజ్యాంగాన్ని అవహేళన చేస్తే చూస్తూ ఊరుకోబోమన్నారు. అమితాషా వ్యాఖ్యలపై స్పందించాల్సిన ప్రధాని తప్పును కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. సిపిఐ, సిపిఎం, ఎమ్మెల్ పార్టీల నాయకులు కంచర్ల జమలయ్య, ఏజే రమేష్, భూక్యా శ్రీనివాస్, అన్నవరపు సత్యనారాయణ, ఎస్ కె ఫహీమ్, యూసుఫ్, రేపాకులా శ్రీనివాస్, ధర్మరాజు, మంద నర్సింహారావు, భూక్యా రమేష్, హరికృష్ణ, ఖయూమ్ పాల్గొన్నారు.

# విద్యార్థి పోరాటాల వేగు చుక్క ఎస్ఎఫ్ఐ

*భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :*

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక ప్రభుత్వ, జూనియర్, డిగ్రీ కాలేజ్ పతాకావిష్కరణ గావించారు. పట్టణ నాయకుడు రవీంద్ర అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు యస్.భూపేందర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లడుతూ ... విద్యార్థి ఉద్యమాల పోరాటాల వేగుచుక్క ఎస్ఎఫ్ఐ అని కొనియాడారు. ఎస్ఎఫ్ఐ ఏర్పడడానికి గల కారణాలను, చేసిన పోరాటాలను గుర్తు తెచ్చుకున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దేశంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందించి విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్లో 15 నిధులు కేటాయించి ప్రభుత్వ విద్యా రంగాన్ని కాపాడాలని విద్యారంగ సమస్యలను బాగుచేయాలని డిమాండ్ చేశారు. రవీంద్ర, చందు వర్ధన్, ప్రశాంత్, కార్తీక్, తదితరులున్నారు.

# కేంద్ర హోం శాఖ మంత్రి రాజీనామా చేయాలి

## -వామపక్షాల ఆధ్వర్యంలో అమిత్‌షా దిష్టిబొమ్మ దగ్ధం

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::*



భారత రాజ్యాంగ నిర్మాత డా.బీ.ఆర్.అంబేద్కర్ అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా రాజీనామా చేయాలని దుమ్ముగూడెం వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో సోమవారం అమిత్‌షా దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. మండల పరిధిలోని ములకపాడు గ్రామంలో అంబేద్కర్ విగ్రహం వద్ద అమిత్‌షా దిష్టిబొమ్మను దగ్ధం చేసిన అనంతరం సీపీయం పార్టీ జిల్లా నాయకులు యలమంచి వంశీకృష్ణ, కారం పుల్లయ్య, సీపీఐ (ఎం.ఎల్) మాస్‌లైన్ నాయకులు మాట్లాడుతూ ... అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు భారత దేశ ప్రజానీకాన్ని అవమానపరిచినట్లేనని, దేశంలోనే అత్యున్నతమైన పదవి ఉండి రాజ్యాంగ విలువలను, హక్కులను చట్టాలను కాపాడాల్సినటువంటి బాధ్యతలో ఉన్న అమిత్‌షా బాధ్యతా రహితంగా అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం అభ్యంతరమన, తక్షణమే అమిత్‌షా రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. ఏ సభలో అయితే అంబేద్కర్‌ను కించపరిచారో అదే సభలో అమిత్‌షా అన్న మాటలు వెనక్కి తీసుకొని క్షమాపణలు చెప్పాలని వారు డిమాండ్ చేశారు. దేశంలోని వెనుక బడిన బడుగు ,బలహీన వర్గాల ప్రజలందరూ ఐక్యపోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీయం పార్టీ నాయకులు మర్మం చంద్రయ్య, కొర్సా చిలకమ్మ, జీ.పద్మ, బొల్లి సత్యనారాయణ, కొమురం చంటి, మహ్మద్‌భేగ్, కల్లూరి లక్ష్మయ్య, నల్లూరి వీర్రాజు, కొర్సా నాగరాజు, అరవింద్‌రాజమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# రామాలయం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదానానికి విరాళం

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి సోమవారం హైద్రాబాద్‌కు చెందిన బాపురావు, సుబ్బాయమ్మ దంపతులు రూ.లక్ష విరాళాన్ని దేవస్థాన పర్యవేక్షకుడు లింగాల సాయిబాబాకు అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థాన అధికారులు శ్రీస్వామి వారి అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహింపజేశారు. వేదపండితులు దేవస్థాన ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదాశీర్వచనం అందజేసి శ్రీస్వామి వారి లడ్డూ ప్రసాదం వితరణ గావించారు.

# ఆదాయం పన్ను నుంచి ఉపాధ్యాయులను మినహాయించాలి

*కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 30 - ప్రభాతవార్త:*



ఉపాధ్యాయులను ఆదాయం పన్ను చట్టం నుంచి పూర్తిగా మినహాయించాలని తెలంగాణ స్టేట్ ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ (టిఎస్పిటిఏ) రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ షౌకత్ అలీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. ఆయన సోమవారం కొత్తగూడెంలో జిల్లా కార్యాలయంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కె.హెచ్ జవహర్ బాబు అధ్యక్షతన జరిగిన జిల్లా కౌన్సిల్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఉపాధ్యాయ వృత్తి ఆదాయాన్ని ఆర్జించే వృత్తిగా చూడకుండా, జాతిని నిర్మించే పవిత్రమైన వృత్తి గా పరిగణించాలన్నారు. కేంద్ర ప్రభుత్వానికి ఉపాధ్యాయ వృత్తిపై ఏ మాత్రం గౌరవం ఉన్నా, వెంటనే ఉపాధ్యాయులను ఆదాయం పన్ను చట్టం నుంచి పూర్తిగా మినహాయించి తన చిత్తశుద్ధిని నిరూపించాని షౌకత్ అలీ కోరారు. గడిచిన పదకొండు సంవత్సరాలుగా అచ్ఛేదిన్, సబ్కాసాత్‌సబ్కా వికాస్ అంటూ నరేంద్రమోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం, ఉపాధ్యాయ, ఉద్యోగులకు అరచేతిలో స్వర్గాన్ని చూపిస్తూ మోసం చేస్తోందని, ఆదాయం పన్ను స్లాబ్ ను పెరిగిన ద్రవ్యోల్బణం మరియు జీవన వ్యయం లను పరిగణనలోకి తీసుకొని ఒక్క పైసా కూడా పెంచకుండా, వేతన జీవుల నడ్డి విరిచి వసూలు చేస్తోందని ఆయన విమర్శించారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు కె.హెచ్.జవహర్ బాబు, కె మంగా, రజియా, బి మోతిలాల్, షేక్ మహమూద్ పాషా, డి రాధ, విజయలత, బి స్వామి తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడు కె హెచ్ జవహర్ బాబు, ప్రధాన కార్యదర్శి బి మోతిలాల్ , మహిళా అధ్యక్షురాలు కె మంగా ఉపాధ్యక్షులు కె నాగేశ్వరరావు, బి శోభారాణి, కె రామారావు మహిళా ప్రధాన కార్యదర్శి రజియా బేగం, కార్యదర్శిలు ఎ రఘుపతి, ఎస్ రాజమోళితో పాటు మరో ఏడుగురు కార్యవర్గ సభ్యులు గా ఎన్నికైనారు.

# అమీత్ షా రాజ్యాంగ ద్రోహి పదవి నుంచి వెంటనే తప్పుకోవాలి

## వామపక్షనేతల డిమాండ్

## అమిత్ షా దిష్టిబొమ్మదగ్ధం

ఖమ్మం 30 డిసెంబర్, ప్రభాత వార్త :
భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ను పార్లమెంట్లో కించపరిచే విధంగా మాట్లాడిన అమిత్ షా రాజ్యాంగ ద్రోహి అని వామపక్షనేతలు ఆరోపించారు. ఆయనకు పదవిలో కొనసాగే కనీస అర్హత లేదని పదవి నుంచి తప్పుకోవాలని డిమాండ్ చేశారు. సి.పి.ఐ, సి.పి.ఎం., సి.పి.ఎం (ఎం.ఎల్) మాస్ లైన్, సి.పి.ఐ (ఎం.ఎల్) ఎన్డీ ఆధ్వర్యంలో సోమవారం సి.పి.ఐ కార్యాలయం నుండి ప్రదర్శనగా వెళ్ళి బైపాస్ రోడ్ లో అమిత్ షా దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వామపక్షాల నేతలు మాట్లాడుతూ ప్రపంచ చరిత్రలోనే అతి పెద్ద లిఖిత రాజ్యాంగాన్ని అందించిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సబ్బండ వర్గాల అందరికీ హక్కులు, సంక్షేమ అర్హతులు కల్పించారని వారు తెలిపారు. భారత




రాజ్యాంగం ద్వారా అధికారంలోకి వచ్చిన అమిత్ రాజ్యాంగ నిర్మాతనే కించపరిచారని, ఎం.పి.గా, మంత్రిగా ఆయన కొనసాగే నైతిక హక్కులేదన్నారు. బీజేపీ ఈ దేశానికి ప్రమాదకరంగా మారిందని భారత రాజ్యాంగాన్ని పక్కన పెట్టి పాలన చేయాలనే ప్రయత్నంలోనే బీజేపీనేతలు రాజ్యాంగాన్ని కించపరుస్తున్నారని వారు తెలిపారు. మతోన్మాధం రెచ్చకొట్టడం ద్వారా రాజకీయ లబ్దిపొందుతున్న బీజేపీ లౌకిక వాదానికి తూట్లు పొడుస్తుందన్నారు. అమీత్ రాజీనామా చేయక పోతే పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, సి.పి.ఎం. జిల్లా కార్యదర్శివర్గసభ్యులు వై. విక్రమ్, మాస్లైన్ జిల్లా కార్యదర్శివర్గసభ్యులు ఆవుల అశోక్, ఎన్డీ నాయకులు రాజేంద్రప్రసాద్ తదితరులు ప్రసంగించగా ఈ కార్యక్రమంలో సి.పి.ఐ రాష్ట్ర సమితిసభ్యులు యర్రాబాబు, ఎన్.కె. జానిమియా, ఏపూరి లతాదేవి, కొండపర్తి గోవిందరావు, జిల్లా కార్యవర్గసభ్యులు శింగు నర్సింహారావు, పోటు కళావతి, తాటి వెంకటేశ్వరరావు, రావి శివరామకృష్ణ, తోట రామాంజనేయులు, నాయకులు పగిడిపల్లి ఏసు, యడ్లపల్లి శంకరయ్య, సి.పి.ఎం నాయకులు మాదినేని రమేష్, యర్రా శ్రీను, నాగేశ్వరరావు, ఎం. ఎల్. నాయకులు, సి.వై.పుల్లయ్య, ఝాన్సీ, శిరోమణి పాల్గొన్నారు.




## నిషేధించిన గంజాయి స్వాధీనం

క్రైమ్ ఖమ్మం డిసెంబర్ 30 ప్రభాతవార్త :
నిషేధించిన గంజాయిని తాగుతూ వారి వద్ద కలిగి ఉన్న సుమారు 975 గ్రాములు గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకోని అట్టి వ్యక్తులకు కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచిన సంఘటన ఇది. ఖానాపూర్ర హవేలీ పోలీసులు కథనం ప్రకారం నమ్మ దగిన సమాచారం పురస్కరించుకొని గోపాలపురం ఓ డాబా వద్ద కొంతమంది వ్యక్తులు గంగా అమ్ముతున్నారని సమాచారం అందింది ఎస్సై వరాల శ్రీనివాసులు తన సిబ్బందితో వెళ్లి సోదా చేయగా 8 మంది వ్యక్తులు పట్టుబడ్డారు అట్టి గంజాయిని ఆంధ్రప్రదేశ్ లోని మారేడు మిల్లి దగ్గర బొందల వీధి అనే గ్రామంలో గంజాయిని కొనుగోలు చేసి ద్విచక్ర వాహనంపై ఖమ్మం తీసుకెళ్లి చిన్న చిన్న ప్యాకెట్లు చేసి అధిక ధరలకు విక్రయిస్తున్నారు పోలీసులు తనిఖీలో క్రయవిక్రయాలు గంజాయి తాగుతున్నామని అంగీకరించిన వారిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచారు.

## నూతన సంవత్సర వేడుకలకు పటిష్ట బందోబస్తు

### గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని నిఘా

### అర్ధరాత్రి దాటితే కఠినంగా వ్యవహరిస్తాం

### ఒంటిగంటలోపు ఇళ్లకు చేరుకోవాలి

### జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్

క్రైమ్ ఖమ్మం డిసెంబర్ 30 ప్రభాతవార్త :



నూతన సంవత్సర వేడుకల దృష్టిలో పెట్టుకొని పక్కా ప్రణాళికతో పకడ్బంద్ వ్యూహంతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ప్రకటించారు సోమవారం ఈ మేరకు నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల నిర్వహణలో ఎవరనీ ఉపేక్షించబమని హెచ్చరించారు గత అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని బహిరంగ ప్రదేశాల్లో న్యూస్ చేస్తే కఠినంగా వ్యవహరిస్తామని పేర్కొన్నారు ఖమ్మం కమీషనరేట్ పరిధిలో పోలీస్ పీకెటింగ్ పాటు మతపరమైన ప్రార్ధన స్థలాలు ప్రధాన రహదారులు పై దృష్టి పెడతామన్నారు సినిమా థియేటర్లు లకారం ట్యాంక్ బండ్ వెలుగుమట్ల అర్బన్ పార్క్ తదితర పబ్లిక్ ప్రదేశాల్లో పోలీస్ పెట్రోలింగ్ ముమ్మరంగా ఉంటుందన్నారు యువత రాష్ డ్రైవింగ్ రాంగ్ డ్రైవింగ్ సెల్ఫోన్ డ్రైవింగ్ ట్రిపుల్ డ్రైవింగ్ తగ్గించడానికి ప్రధాన రహదారులపై వాహనాల తనిఖీలు ఉంటాయన్నారు నూతన సంవత్సర వేడుకున్న పురస్కరించుకొని అత్యుత్సాహం ప్రదర్శిస్తూ రోడ్లపై సంచరిస్తూ ఉండడాన్ని నిషేదిస్తూ పోలీస్ అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు కొత్త సంవత్సరంలో ఎలాంటి విషాదకర సంఘటనలు చోటు చేసుకోకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచనలు చేశారు తల్లిదండ్రులు తమ యుక్త వయసు పిల్లలకు మైనర్ పిల్లలకు బైక్స్ కార్లు ఇస్తే ఆయా వాహనాలను నిర్లక్ష్యంగా నడుపుతూ మద్యం మత్తులో ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని హెచ్చరించారు డ్రంక్ అండ్ డ్రైవింగ్ తనిఖీల్లో భాగంగా ప్రమాదకర వాహనాలు నడిపే వారి కోసం ప్రత్యేక బృందం ఏర్పాటు చేశామన్నారు ఈనెల 31 తేదీ అర్ధరాత్రి ఒంటిగంట తర్వాత ఎవరైనా రోడ్ల పైన అనవసరంగా సంచరిస్తూ ఉండే వారిపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు ప్రతి ఒక్కరు ఇళ్లకు చేరుకోవాలని శాంతియుత ఆహ్లాదకర వాతావరణంలో వేడుకలు సంతోషంగా జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## మారుమూల గ్రామంలో వైద్యశిభిరం

చర్ల, ప్రభాతవార్త :
చర్ల మండలంలోని మారుమూల గ్రామమైన ఉంజుపల్లిలో వైద్యాధికారి డా. శ్రీధర్ ఆధ్వర్యంలో ఆరోగ్య శిభిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిభిరంలో 43 మంది చిరువ్యాధులకు వైద్యం చేయించుకున్నారు. అనంతరం ఉంజుపల్లి ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ను సందర్శించి రికార్డ్ లను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ రామ్ప్రసాద్, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ గీత, ఆశ కార్యకర్త తిరుపతమ్మ పాల్గొన్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా పద కోండోవ ఆపరేషన్ స్మైల్

### జనవరి ఒకటి నుండి శ్రీకారం

### బాల కార్మికుల విముక్తికి బ్లాక్ స్పాట్


### అక్రమంగా తరలించే పిల్లలపై నిఘా

### ఉమెన్ సేఫ్టీ వింగ్ డిఐజి రమా రాజేశ్వరి

క్రైమ్ ఖమ్మం డిసెంబర్ 30 ప్రభాతవార్త.




రాష్ట్రవ్యాప్తంగా ఆపరేషన్ స్మైల్ 11వ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని తెలంగాణ రాష్ట్ర ఉమెన్ సేఫ్టీ వింగ్ డిఐజి రమా రాజేశ్వరి తెలిపారు , సోమవారం జిల్లా పోలీస్ మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ కార్మిక విద్య ఆరోగ్యశాఖ చైల్డ్ ప్రొటెక్షన్ యూనియన్ ఎన్జీవో అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ జనవరి 1 నుండి 31వ తేదీ వరకు ఈ పథకానికి శ్రీకారం చుట్టామని పేర్కొన్నారు రాష్ట్రంలో బాల కార్మికులు తప్పిపోయిన పిల్లలను గుర్తించడం అక్రమ రవాణాకు గురైన చిన్నారులను రక్షించి వారికి పునరావసం కల్పించేందుకు చేపడుతున్న ఆపరేషన్ స్మైల్ విజయవంతం చేయాలని కోరారు, బాల కార్మికులు చిన్నారులు దుర్భర స్థితిలో ఉండే ప్రాంతాలను తెలుసుకొని వాటిని బ్లాక్ స్పాట్లుగా గుర్తించి చిన్నారులకు విముక్తి కల్పించాలని అన్నారు ప్రధానంగా రైల్వే స్టేషన్లు బస్ స్టేషన్లు ట్రాఫిక్ కోడళ్ళు మెకానిక్ షాపులు ఇటుక బట్టీలు దుకాణాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు ఆపరేషన్ స్మైల్ లో భాగంగా చైల్డ్ ట్రాక్ పోర్టల్




మకవళికలను గుర్తించే దర్పణ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడం వల్ల సత్ఫలితాలను ఇస్తుందన్నారు అనేకమంది తప్పిపోయిన పిల్లలను దర్పణం అప్లికేషన్ సాయంతో గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించారని వివరించారు ఇతర రాష్ట్రాల చిన్నారుల వివరాలు సేకరించి వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగింది అన్నారు చిన్నారులు రక్షించేందుకు జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్త ఆధ్వర్యంలో ఒక్కో డివిజన్లో ఒక సబ్ ఇన్స్పెక్టర్ ఇద్దరు కానిస్టేబుల్స్ మహిళ అధికారులతో సహా కూడిన ఐదుగురు సభ్యులతో బృందాలు తనిఖీలు చేస్తున్నట్లు సందర్భంగా మైనర్లను కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఖమ్మం పోలీస్ కమిషనరేట్ అడిషనల్ అడ్మిన్ ఏ నరేష్ కుమార్ వివిధ శాఖల అధికారులు కూడా పాల్గొన్నారు

## గోశాలకు దాణా వితరణ

ఖమ్మం ప్రభాతవార్త



శ్రీ స్థంభాద్రి సేవా సమితి వారి ఆధ్వర్యంలో స్థానిక గొల్లగూడెం లోని ఓమ్ శ్రీకృష్ణ గోశాల వారికీ మార్గశిర మాస బహుళ అమావాస్య తిథి(విశేషమైన సోమావతి అమావాస్య) పురస్కరించుకొని నగర పెద్దలు, స్థానిక దాల్ మిల్ యజమానులు, మొక్కజొన్నల వ్యాపారులు, గో ప్రేమికులు, సేవా సమితి సభ్యులు మరియు స్నేహితుల ద్వారా సేకరించిన రూ.60,000/ల విలువ గల గో దాణాను శ్రీ స్థంభాద్రి సేవా సమితి వారు దాతల పక్షనా వితరణ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో సేవా సమితి కన్వీనర్ తూములూరి లక్ష్మీ నరసింహారావు, సభ్యులు పెనుగొండ శ్రీనివాసరావు, దేవరశెట్టి రామారావు, సూరినేటి మల్లేశం, గజ్జి సూర్యనారాయణ, జంగిలి రమణ, పులిపాటి సంపత్ కుమార్, సోమారపు సుధీర్ పెనుగొండ ఉమాశంకర్ చల్లా రమేష్, సుంకర యెల్లారావు, వంగవీటి నవీన్, సుబ్బారావు,మైలవరపు భద్రయ్య, నరేందర్ మణియార్, తదితరలు, సేవా సభ్యులు పాల్గొనగా, గోశాల భాద్యులు శ్రీ ఓం నారాయణ ,కేసా హనుమంతరావు , దాతలందరకు ధన్యవాదములు తెలిపి, గోప్రేమికులకు, భక్తులకు, దాతలందరకు అన్న ప్రసాదములు వితరణ చేసినారు.

## 46వ డివిజన్లో అయ్యప్ప పడిపూజ

### ప్రత్యేక పూజలో పాల్గొన్న కార్పొరేటర్ వైష్ణవి ప్రసన్న

ఖమ్మం కార్పొరేషన్ డిసెంబర్ 30 ప్రభాత వార్త
ఖమ్మం నగరంలోని 46వ డివిజన్ జూబ్లీ క్లబ్ విభూది ప్రసాద్ కుమారుడు విభూది సాయిభవాని స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్పస్వామి పడిపూజ కార్యక్రమంలో కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ గారు పాల్గొని ప్రత్యేక పూజలు చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... హరిహరసుతుడు అయ్యప్పస్వామి దీవెనలతో అందరూ ఆయురారోగ్యాలతో, సకలసంపదలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్నారు. బాల్దె నాగేశ్వరరావు, విభూది సురేష్, కిషోర్ , ప్రసాద్ , శివ, అశోక్, పానుగంటి వెంకన్న , సాంబయ్య, చిట్టూరి వెంకటేశ్వర్లు, టుంగుటూరి రాజేశ్వరరావు, తుపాకుల నవీన్ మరియు తదితరులు పాల్గొన్నారు.






## ప్రజలు ప్రశాంతంగా న్యూ ఇయర్ వేడుకలు జరుపుకోవాలి

**-న్యూసెన్స్ చేస్తే అరెస్టు చేసి జైలుకు పంపుతాం**

**-మణుగూరు డీఎస్పీ వి. రవీందర్‌రెడ్డి**

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 30 :*



నూతన సంవత్సర వేడుకలు ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవలని మణుగూరు డీఎస్పీ వి.రవీందర్‌రెడ్డి అన్నారు. ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడారు. ఎవరైనా నూతన సంవత్సరం వేడుకల్లో భాగంగా బహిరంగ ప్రదేశాల్లో రోడ్డుపై న్యూసెన్స్ చేసిన, ఈవ్ టీజింగ్‌కు పాల్పడిన వారిని చట్ట ప్రకారం వారిని అరెస్టు చేసి జైలుకు పంపుతామన్నారు. అర్ధరాత్రి తర్వాత ఎవరైనా రోడ్డుపై సంచరిస్తే చర్యలు ఉంటాయన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేస్తామని తల్లిదండ్రులు పిల్లలకు ముఖ్యంగా మైనర్లకు బైక్‌లు, కార్లు ఇవ్వవద్దన్నారు. ప్రతి ఒక్క తల్లిదండ్రులు పిల్లల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అతివేగంగా వాహనాలు నడిపినా, ట్రిపుల్ రైడింగ్ చేసిన కేసులు నమోదు చేస్తామని, ఇందుకు ప్రత్యేకంగా బృందాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. న్యూ ఇయర్ ఈవెంట్లకు పోలీసు శాఖ అనుమతి లేదని ఎవరై నిబంధనలు ఉల్లంఘించి ప్రవర్తించిన వారిపై చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మణుగూరు సబ్ డివిజన్ పోలీసు శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ప్రజలకు 2025 న్యూ ఇయర్ శుభాకాంక్షలు ఆయన తెలిపారు.

## దేశం మహోన్నత వ్యక్తిని కోల్పోయింది

**-ఐఎన్‌టీయూసి సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ సీ. త్యాగరాజన్**

**-మన్మోహన్ సింగ్‌కు ఘన నివాళి**

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 30 :*



భారతదేశం అభివృద్ధికి ఎన్నో రకాలుగా సేవలు చేసిన వ్యక్తి మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ అని, దేశం ఓ మహోన్నత వ్యక్తిని కోల్పోయిందని ఐఎన్‌టీయూసి సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ సీ. త్యాగరాజన్ అన్నారు. ఆయన సోమవారం ఆ యూనియన్ ప్రధాన కార్యదర్శి అల్బర్ట్‌తో కలిసి మణుగూరు ఏరియా పీకేఓసీ-2 వద్ద నిర్వహించిన మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్‌సింగ్ సంతాప సభలో పాల్గొని మాట్లాడారు. దేశం ఆర్థిక వ్యవస్థను సంస్కరించడంలో మన్మోహన్ సింగ్ కీలక పాత్ర పోషించారని, ఆర్థికవేతగాగా, రిజర్వ్‌బ్యాంకు గవర్నర్‌గా, ఆర్థిక మంత్రిగా దేశంలో ఎన్నో ఆర్థిక సంస్కరణలకు దిశానిర్ధేశం చేశారన్నారు. తొలుత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ళులర్పించారు. ఏరియా బ్రాంచి ఉపాధ్యక్షులు వి. కృష్ణంరాజు, సీఎంవోఏఐ బ్రాంచి ఉపాధ్యక్షలు కల్యాణ్‌రామ్, ప్రాజెక్టుమేనేజర్ రాంబాబు, ఐఎన్‌టీయూసీ బ్రాంచి నాయకులు ఎస్. రాములు, బుర్రా వెంకటేశ్వర్లు, బానోత్ కృష్ణ, అబ్దుల్ రవూఫ్, మల్లిఖార్జున్, చేతన్, అజహర్, రాము, అభిలాష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు డయల్‌యువర్ ఆర్టీసీ డిపోమేనేజర్

**- మణుగూరు ఆర్టీసీ డిపోమేనేజర్ శ్యాంసుందర్**

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్30 :*

ఈ నెల 31న సాయంత్రం 3 నుంచి 4 గంటల వరకు డయల్‌యువర్ డిపో మేనేజర్ ఫోన్‌ఇన్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు మణుగూరు ఆర్టీసీ డిపోమేనేజర్ శ్యాంసుందర్ సోమవారం తెలిపారు. మణుగూరు ఆర్టీసీ డిపోపరిధిలోగల పినపాక, కరకగూడెం, అశ్వాపురం, మణుగూరు మండలాల్లోని గ్రామాల ప్రజలు 9959225963 నెంబర్ ఫోన్‌చేసి బస్సుల రాకపోకలపై తగు సూచనలు, సలహాలు ఇవ్వగలరని ఆయన తెలిపారు.

## మణుగూరు ఏరియా స్ట్రక్చర్ సమావేశం

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్30:*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా స్ట్రక్చర్ సమావేశాన్ని సోమవారం స్థానిక జీఎం కార్యాలయం కాన్ఫరెన్స్‌హాల్ నందు ఏరియా జీఎం దుర్గం రామంచందర్ అధ్యక్షతన ప్రాతినిధ్య సంఘం నాయకులు, ఏరియా అధికారులతో నిర్వహించారు. ఈసమావేశంలో ఏరియా ప్రాతినిధ్య సంఘం(ఐఎన్‌టీయూసీ) ప్రతినిధులతో పాటు ఆ యూనియన్ జనరల్ సెక్రటరీ సీ. త్యాగరాజన్‌లు పది సమస్యలపైన యజమాన్యంతో చర్చించారు. అన్ని సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని ఆయా విభాగాల అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ఈసమావేశంలో ఏరియా ఎస్వోటూ జీఎం డి.శ్యామ్‌సుందర్,ఏజీఎం (సివిల్) డి. వెంకటేశ్వర్లు, పీకేఓసీ పీవో టి. లక్ష్మీపతిగౌడ్, డీజీఎంలు సలగల రమేష్, కె. వెంకట్రావు, మధన్ నాయక్, ఏఎస్‌వో వెంకటరమణ, డీవైసీఎంవో మేరి కుమారి, మధుసూదన్, శోభన్‌బాబు,కె.శ్రీనివాస్, రామేశ్వరరావు, ఏరియా ప్రాతినిధ్య సంఘం ఐఎన్‌టీయూసీ అల్బర్ట్,వి.కృష్ణంరాజు, గట్టయ్యయాదవ్, షాబుద్దీన్, అబ్దుల్‌రవూఫ్, రాములు, రామారావు, తదితరులు పాల్గొన్నారు.

## కంపెనీ క్వార్టర్స్‌కు కౌన్సిలింగ్

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 30 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీకాలనీలో కంపెనీ క్వార్టర్స్‌కు కౌన్సిలింగ్‌ను స్థానిక జీఎం కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. సింగరేణి కంపెనీ క్వార్టర్ ఎలాట్‌మెంట్ కమిటీ ఆధ్వర్యంలో క్వార్టర్ కౌన్సిలింగ్ నిర్వహించినట్లు, 14 మంది కౌన్సిలింగ్‌కు దరఖాస్తు చేసుకున్నట్లు వారిలో 8 మంది ఉద్యోగులు క్వార్టర్స్ తీసుకునేందుకు అంగీకరించినట్లు ఏరియా డీజీఎం(పర్సనల్) సలగల రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్వోటూజీఎం డి.శ్యాంసుందర్, ఏజీఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు, పర్సనల్ ఆఫీసర్ సింగు శ్రీనివాస్,గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు వై.రాంగోపాల్, గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

*అశ్వాపురం టౌన్, ప్రభాతవార్త , డిసెంబర్ 30 :*

మండల పరిధిలోని మొండికుంట గ్రామం కు చెందిన సిపియం పార్టి సినియర్ మహిళ నాయకురాలు కామ్రేడ్ కొట్టె పిచ్చమ్మ దశదిన కర్మల సందర్బంగా ఆ కుటుంబానికి ఆశ్వాపురం మండలంలోని మెండికుంట, మల్లెలమడుగు, రామచంద్రాపురం మూడు గ్రామలకు చెందిన సిపిఎం పార్టి నాయకులు పిచ్చమ్మ కుటుంబానికి 8500 రూపాయాలు ఆ పార్టీ సినియర్ నాయకులు సర్గం బాలనర్సయ్య చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది పినికెసి సుధాకర్ రెడ్డి ,ఆవుల సుధాకర్,మంగి వెంకట రమణ, సింగం సత్యానారాయణ, గొడుగు వెంకన్న,సర్గం వీర రాఘవులు,వెల్పుల వీర రాఘవులు, బొల్లం ఆయిలయ్య,దండి రాములు,కొప్పుల పద్మ,బొడ్డు రాముల, రామయ్య,తూము వెంకన్న, శంబిరెడ్డి, ఆశోక్ రెడ్డి, పాల్గొన్నారు.



## గంజాయి వేటలో పోలీసులు

**డాగ్ స్క్వాడ్ రీనా తో తనిఖీలు.**

*అశ్వాపురం టౌన్, ప్రభాతవార్త , డిసెంబర్ 30:*



గంజాయి నియంత్రణ చర్యల్లో భాగంగా సోమవారం అశ్వాపురం మండలంలో నార్కోటిక్ డాగ్ స్క్వాడ్ రీనా తో పోలీసులు ఆకస్మికంగా సోదాలు చేపట్టారు. మండలంలో గంజాయి సప్లై చేస్తున్నారనే సమాచారంతో ఈ తనిఖీలు చెప్పట్టినట్లు అశ్వాపురం సిఐ అశోక్ రెడ్డి పేర్కొన్నారు. సిఐ అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో అశ్వాపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామంలో అనుమానిత గంజాయి సేవించే వ్యక్తుల ఇండ్లను గంజాయి దాచిపెట్టేందుకు అవకాశం ఉన్న పొదలు పెరిగివున్న ఖాళీ స్థలల్లో నార్కోటిక్ డాగ్ స్క్వాడ్ రీనా తో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనను గమనిస్తూ ఉండాలని వారికి ఎప్పటికప్పుడు పలు అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. ప్రజల ప్రాణాలకు హాని చేసే గంజాయి లాంటి మత్తు పదార్థాలను నిర్మూలించడంలో ప్రజలు, యువత కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. మండలంలో గంజాయి మూలాలను తొలగించడం కోసం అశ్వాపురం పోలీసులు పటిష్ఠంగా పనిచేస్తున్నామన్నారు. ఈ తనిఖీల్లో హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రగతిశీల పంచాయతీ వర్కర్స్ యూనియన నూతన కమిటీ ఎన్నిక

*పినపాక ప్రభాత వార్త, డిసెంబర్ 30.*





ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా అనుబంధ తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నూతన మండల కమిటీని సోమవారం ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షులు ఆర్. మధుసూదన్ రెడ్డి,తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి జి ముత్తయ్య ఒక ప్రకటన లో తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల నూతన కమిటీ సభ్యుల వివరాలు తెలిపారు. గౌరవ అధ్యక్షులుగా ఆర్.మధుసూదన్ రెడ్డి, సలహాదారుగా రవి. అధ్యక్షులుగా డి చంటి, ఉపాధ్యక్షులుగా కే.తిరుపతి, నాగరాజు, కార్యదర్శిగా రామకృష్ణ, సహాయ కార్యదర్శులుగా బాలరాజు, లక్ష్మయ్య, కోశాధికారిగా ఎం సతీష్,కమిటీ సభ్యులుగా వెంకన్న,స్వామి, సంపత్,సమ్మయ్య, రామనాథం,సుమన్, మోనిక,కన్నయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.నూతన కమిటీ కార్యవర్గం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం చిత్తశుద్ధిగా పనిచేసి, కార్మికుల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు.

## డీజేలకు పర్మిషన్ లేదు

*అశ్వాపురం టౌన్, ప్రభాతవార్త, డిసెంబర్ 30:*



అశ్వాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో డిసెంబర్ 31 మరియు నూతన సంవత్సర వేడుకలలో భాగంగా మండల ప్రజలు ఎవ్వరూ డీజే లు వినియోగించరాదని,రోడ్లపై రాష్ డ్రైవింగ్ చేయడం,రోడ్లపై కేకులు కట్ చేయడం లాంటివి చేయరాదని, మద్యం తాగి వాహనాలు నడపరాదని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించరాదని మద్యం తాగి వాహనాలు నడిపి పట్టుబడిన వారిపై చట్టపరంగా చర్య తీసుకుని జైలుకు పంపబడును అని అలాగే వాహనాలు సీజ్ చేయబడునని అశ్వాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో ఎటువంటి ఈవెంట్ లకు పర్మిషన్ ఇవ్వలేదు కనుక ప్రజలందరూ వారి వారి ఇళ్లలోనే డిసెంబర్ 31,నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని , నూతన సంవత్సర వేడుకలు సందర్భంగా గస్తీ నిర్వహించే పోలీసులకు సహకరించి వారి సూచనలు పాటించగలరని నూతన సంవత్సర వేడుకలు ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా ఉండరాదని ఎవరైనా పై నిబంధనలు ఉల్లంఘించిన చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడునని శాంతి భద్రతల విషయమై ఎటువంటి సమాచారం ఉన్న డయల్ 100 కి ఫోన్ చేయగలరని అశ్వాపురం సీఐ జి అశోక్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

# నూతన సంవత్సర వేడుకలను సంతోషంగా జరుపుకోవాలి

## -రౌడీ షీటర్లకు పోలీస్ స్టేషన్‌లో డీఎస్పీ కౌన్సిలింగ్

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:



నూతన సంవత్సర వేడుకలను ప్రజలు సంతోషంగా జరుపుకోవాలని ఇల్లెందు డీఎస్పీ చంద్రబాను అన్నారు. సోమవారం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పోలీస్‌స్టేషన్‌లో రౌడీషీటర్లకు, సస్పెక్ట్ షీటర్లకు, ఆటో డ్రైవర్లకు, డీజే నిర్వాహకులకు పలు సలహాలు,సూచనలను చేశారు. కొత్తసంవత్సరం వేడుకలకు అందరూ సహకరించాలన్నారు. ఎటువంటి అల్లర్లు సృష్టించినా, మద్యం సేవించి, ర్యాష్‌డ్రైవింగ్‌లకు పాల్పడినా నిబంధనల మేరకు కఠిన చర్యలు తప్పవన్నారు. రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీటర్లు ఎటువంటి అల్లర్లలో పాల్పడకూడదని అలా చేస్తే పట్టణ, గ్రామ బహిష్కరణ తప్పదని హెచ్చరించారు. రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీటర్లు సత్ప్రవర్తనతో ఉంటే వారిపై షీటర్స్ ఎత్తివేసే అవకాశం ఉంటుందని గమనించాలన్నారు. నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొనేందుక బయటకు రావొద్దని ఎవరి ఇళ్లవద్ద వారే వేడుకలను ఘనంగా జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు. గంజాయి అమ్మకాలపై నిఘా ఉంటుందని అమ్మకాలు, విక్రయాలకు సంబందించిన వివరాలను పోలీసులకు తెలియజేయాలని ఆటో డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎటువంటి ఇబ్బందులు తలెత్తినా, సమాచారం కోసం 100కు డయల్ చేయాలని సూచించారు. 2024లో ఇల్లెందులో నేరచరితా తగ్గిందని, 2హత్య కేసులు నమోదయ్యాయని, వరకట్న కేసులు పెరిగాయని, దొంగతనాలకు సంబందించి 60శాతం రికవరీ చేశామన్నారు. ఎన్డీబీఎస్ కేసులలో అనుమ3ఆసస్పద ఇండ్లలో తనిఖీలు చేస్తున్నామన్నారు. పీడీఎస్ రవాణాను అరికట్టేందుకు నిఘా పెట్టి కేసులు పెడుతున్నామని, 13 సంవత్సరాలు అజ్ఞాతంలో ఉన్న ఎన్డీ పార్టీ పూనెం రమేష్‌ను అరెస్టు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఇల్లెందు సబ్ డివిజన్ ప్రజలందరికీ నూతన సంతవత్సర శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ సమావేశంలో సిఐ బత్తుల సత్యనారాయణ, ఎస్సైలు సూర్య, నాగుల్‌మీరా, సందీప్‌కుమార్ ఉన్నారు.

# పాత వీడియోలను సోషల్‌మీడియాలో పోస్ట్‌చేస్తే కఠిన చర్యలు: డిసిపి

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:



సోషల్‌మీడియాలో పాతవిడియోలను పోస్ట్ చేస్తూ వైరల్ చేసి ప్రజలను ఆందోళనలకు గురి చేసేవారిపై కఠిన చర్యలు ఉంటాయని ఇల్లెందు డీఎస్పీ చంద్రబాను ప్రకటించారు. సోమవారం ఈ మేరకు ఆయన విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంటూ గత రెండు రోజులుగా ఇల్లెందు సోషల్ మీడియాలో ఓ విడియో వైరల్ అవుతుందని పేర్కొన్నారు. వైరల్ అవుతున్న వీడియో 2023 ఆగష్టు 30వ తారీఖున తీశారని ఈ వీడియోలో ఇద్దరు స్నేహితులు కలసి కారేపల్లి ప్రాంతంలో ఒక వ్యక్తిని కొడుతున్నట్లు వీడియో తీసుకోవడం జరిగింది. ఈ వీడియో సుమారు ఒకటిన్నర సంవత్సరం క్రితం జరిగిందని మందా శ్యాంకుమార్ అనే వ్యక్తి సోషల్ మీడియాలో వీడియో గురించి పోస్టు పెట్టినట్లు పేర్కొన్నారు. ఈ వీడియో స్నేహితులిద్దరం సరదాగా తీసుకున్న ఫ్రాంక్‌వీడియో అని కొంత మంది వ్యక్తులు కావాలనే స్నేహితులైన శ్యాం, ఈసం లక్ష్మణ్‌ను రాజకీయంగా దెబ్బదీసేందుకు చేస్తున్నారని పేర్కొన్నారు. స్నేహితులిద్దరి మద్య విభేధాలు సృష్టించాలని సెల్ఫీ వీడియోద్వారా వివరించాడని తెలిపారు. సోషల్ మీడియాలో పాత వీడియోలను పోస్టులు చేస్తూ ప్రజలను ఆందోళనలకు గురిచేయడం సరికాదని అలాంటి పనులు మానుకోవాలని హెచ్చరించారు. ఇకపై ఎవరైనా ఇటువంటి దస్సాహసానికి పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల సర్వే తేదీ ని పొడిగించాలి

టేకులపల్లి, ప్రభాతవార్త:

ఇందిరమ్మ ఇండ్ల సర్వే తేదీ ని పొడిగించాలి ప్రగతిశీల యువజన సంఘం పి వై ఎల్ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల భానుచందర్ రాష్ట్ర ప్రభుత్వం ని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తరువాత పెట్టిన ప్రజాపాలన లో దరఖాస్తులు పెట్టుకున్న వారికి అనేక ఇబ్బందులు వస్తున్నాయనీ దరఖాస్తు చేసుకున్న అనేక మంది పేర్లు మిస్ అయ్యాయని, యాప్ లో కూడా ఇంటి పేర్లు తప్పు గా ఉన్నాయనీ అన్నారు. మిస్ అయిన వాటిని సరిచేయలని అదే విధంగా ఆడిట్ చేసిన తరువాత రీ ఎడిటింగ్ ఆప్షన్ లేకపోవడం వల్ల అనేక ఇబ్బందులు ఏర్పడుతున్నాయనీ అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అన్లైన్ చేయడం లో లోపాల వాళ్ళ పేర్లు ఎంటర్ కానీ వారి కోసం నూతన దరఖాస్తులను పెట్టుకొనే విధంగా ప్రభుత్వం అవకాశం కల్పించాలని వాటి కోసం వెంటనే తహాశీల్దార్, యం. పి. డి. ఓ కార్యాలయం నందు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిరుపేదలకు అర్హులకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని కోరారు.

# అమిత్ షా తక్షణమే రాజీనామా చేయాలి



టేకులపల్లి, ప్రభాతవార్త:

భారత రాజ్యాంగ నిర్మాత నిమ్న కులాల ఆశాజ్యోతి ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తూ పేదల బతుకులు మారడానికి హక్కులు కల్పించడానికి అనేక ప్రజాస్వామ్య విలువలను ఆత్మ గౌరవాన్ని పెంపొందించే విధంగా భారత దేశ రాజ్యాంగాన్ని నిర్మించి భారత ప్రజలకి దిక్సూచిలా తన స్వరంతో పేదలకు అండగా ఉన్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ని అవమానిస్తూ దేవుడికి మొక్కిన పుణ్యముంటది అంబేద్కర్ కి మోకటం వల్ల ప్రయోజనం లేదని అనుచిత వ్యాఖ్యానాలు చేసిన కేంద్రమంత్రి అమిత్ షా తక్షణమే రాజీనామా చేయాలని వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఈ రోజున దేశవ్యాప్త పిలుపులో భాగంగా టేకులపల్లి లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ టేకులపల్లి మండల కార్యదర్శి కత్తి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి( చంద్రన్న వర్గం)బానోత్ ఉక్లా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి ధర్మపురి వీర బ్రహ్మాచారి ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు భూక్య హర్జ మాట్లాడుతూ.... భారత రాజ్యాంగాన్ని రాసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై హోం శాఖ మంత్రి అమిత్ షా అవమాన పరచడం దేశ రాజకీయ వ్యవస్థను తెలియజేస్తుందని దేశంలో బిజెపి పోకడలను విషదీ కరిస్తుందని అన్నారు. అమిత మాట వెనక బిజెపి మత రాజకీయాలు దాగి ఉన్నాయని దేశ ప్రజానీకం అర్థం చేసుకోవాలని వారు కోరారు. అమిత్ షా రాజ్యాంగ నిర్మాతను అవమానపరిచి తను నిజస్వరూపాన్ని చాటుకున్నాడని అన్నారు అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షా తక్షణమే క్షమాపణ చెప్పాలని తన కేంద్ర హోం మంత్రి శాఖకు రాజీనామా చేసి నిజాయితీని చాటుకోవాలని హితువు పలికారు లేనియెడల బిజెపి తన రాజకీయ విధానమేమిటో దేశ ప్రజలు మేధావులు ఆలోచిస్తారని ఆ తదుపరి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.అమిత్ షా వైఖరికి వ్యతిరేకంగా దేశ ప్రజానీకం మేధావులు ప్రజాస్వామ్యవాదులు ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల నాయకులు గుగులోతు రామచందర్ .ఎట్టి నరసింహారావు. మాజీ సర్పంచ్ భూక్య కీరియా.తదితరులు పాల్గొన్నారు.




# రైతులకు పట్ట పుస్తకాలు జారీ చేయండి...



టేకులపల్లి, ప్రభాతవార్త:

టేకులపల్లి మండలం రామచంద్రునిపేట గ్రామానికి చెందిన గిరిజన రైతులు రైతుబంధు తీసుకుంటున్న రైతులకు పట్ట పుస్తకాలు ఇవ్వాలని బేతంపూడి పిఏసిఎస్ చైర్మన్ లక్కినేని సురేందర్ రావు కోరారు. సుమారు 58 మంది రైతులకు అటవీ హక్కుల చట్టం కింద పోడు పట్టా ఇవ్వకుండా నెంబర్ కేటాయించడంతో వారందరికీ రైతుబంధు వస్తుందనీ అందరి రైతుల లాగే పోడు పట్టా ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఇదిలా ఉండగా అటవీశాఖ అధికారులు ఈ మధ్య పట్టాలు లేవని అవి అటవీ భూలంటూ రైతుల్ని వేధిస్తున్నారని సోమవారం ఐటిడిఏ అధికారిని రైతులతో కలిసి విన్నవించారు. ఉన్న ఆధారాల ప్రకారం పోడు పట్టాలు ఇచ్చి గిరిజన రైతులకు న్యాయం చేయాలనీ విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే అటవీ హక్కుల కమిటీ ఆమోదం పొంది నెంబర్ కూడా కేటాయించారని, అందుకే వారందరికీ రైతుబంధు వస్తుందని తెలిపారు. అటవీ అధికారుల వేధింపులు లేకుండా చేయాలనీ ఆయన కోరారు.

# జాన్ రామయ్య చర్చిలో ప్రభుత్వం క్రిస్మస్ విందు



టేకులపల్లి, ప్రభాతవార్త:

టేకులపల్లి మండలంలోని జాన్ రామయ్య చర్చిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రిస్మస్ సందర్భంగా ఇచ్చిన కానుక విందును సోమవారం నిర్వహించినట్లు పాస్టర్ అధ్యక్షులు బి జాన్ రాజ్, జనరల్ సెక్రటరీ పాస్టర్ టి బోయాజ్ లు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకుని జరుపుకోవడం సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల పాస్టర్స్, సిస్టర్స్ లు ప్రెసిడెంట్ పాస్టర్ బి జాన్ రాజ్ , వైస్ ప్రెసిడెంట్ పాస్టర్ జి రాజు రామ్ చందర్,జనరల్ సెక్రెటరీ, పాస్టర్ టి బోయాజ్, జాయింట్ సెక్రెటరీ పాస్టర్ పి అబ్రహం, కోశాధికారి పాస్టర్ డి హానోకు, పాస్టర్ బి దేవరాజ్ , కార్యవర్గ సభ్యులు సీనియర్ పాస్టర్ దావీదు, పాస్టర్ వాగబోయిన మార్కు, రెడ్డయ్య కమలాకర్, అబ్రహం, దానియేలు, సుమంత్ పాల్, సిమోన్ పేతురు మార్కు , తిమోతి మోసే, ప్రేమ రాజ్ , జాన్ ఫిట్టర్, స్టీవెన్ శ్యాంబాబు, రాజ్ కుమార్ , సిస్టర్ స్వతంత్ర మేరీ , సోనీ, సారా కుమారి, లుదియా తదితరులు పాల్గొన్నారు.

# 643 గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తులు

గుండాల, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలోని 643 గురుకులాల్లో 5వ తరగతిలో అన్ని సీట్లకు 6,7,8,9 తరగతులకు బ్యాక్‌లాగ్ సీట్ల భర్తీకోసం 23.02.2025న పరీక్ష నిర్వహించనున్నట్లు గుండాల గిరిజన గురుకుల కళాశాల ప్రిన్సిపల్ విప్పా సత్యనారాయణ తెలిపారు. సోమవారం ఈ మేరకు విడుదల చేసిన ప్రకటనలో ఆయన పేర్కొంటూ ఈ పరీక్షల్లో పాల్గొనేందుకు 01.02.2025వరకు ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. గురుకులాల్లో చదవాలనే ఆసక్తిఉన్న విద్యార్థులు ఆధార్, ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రాలతోపాటు, స్టడీ సర్టిఫికేట్స్ తో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మరిన్ని వివరాల కోసం 6302299811 నెంబర్‌కు సంప్రదించాలన్నారు.



# యథేచ్ఛగా తోడేస్తున్నారు

**దమ్మపేట, ఏజెన్సీ, డిసెంబర్ 30 ప్రభాతవార్త :**

అనుమతులు లేకుండానే అక్రమంగా నర్సరీలకు ఎర్ర మట్టిని యదేచ్ఛగా తోడేస్తున్నారు. ఈ మట్టి నీ నర్సరీలలో గుట్టలు,గుట్టలుగా ఏర్పాటు చేసుకుంటున్నారు. అధికారులు లేని సమయంలో సెలవు దినాలలో ఈ దందాఎక్కువగా సాగిస్తున్నారు. దీనితో సామాన్యుడు ఇంటి నిర్మాణం చేపట్టి పునాదిలోకి మట్టిని నింపుకోవాలంటే ఒక ట్రక్కు మట్టి రూ :1000 నుంచి 1300 వరకు వసూలు చేస్తున్నట్లు



పలువురు ఆరోపిస్తున్నారు. అంట్లు కట్టే దశ నుంచి రైతుకు విక్రయించేంతవరకు ఎర్ర మట్టి, వెదురు నర్సరీలో మొక్కల పెంపకానికి చాలా కీలకం. ఎర్ర మట్టి నర్సరీలకు అక్రమంగా తోడేస్తుంటే చుట్టుపక్కల ఉన్న గుట్టలు కనుమరుగవుతున్నాయి. ఇది ఇలాగే కొనసాగితే ముందు ముందు ఇంటి నిర్మాణాలు చాలా



కష్టతరం. ఇంటి నిర్మాణం చేపట్టాలంటే సామాన్య ప్రజలు ఎన్నో వ్యాయా ప్రయాసలకు ఎదుర్కోవాల్సిందే. అశ్వరావుపేట నియోజకవర్గం గిరిజన ప్రాంతం కావడంతో అమాయక గిరిజనుల అవసరాలను ఆసరాగా చేసుకుని వారు భూములకు నామ మాత్రపు లీజుల పేరుతో డబ్బులు చెల్లించి ఏజెన్సీలలో కోట్లాది రూపాయల నర్సరీ వ్యాపారం కొనసాగిస్తున్నారు. అసలు ఏజెన్సీ ఏరియాలలో కమర్షియల్ వ్యాపారం చేయకూడదని పీసా చట్టం చెబుతున్న వీరా చట్టాన్ని తుంగలోకి తొక్కుతున్నారు. వీరి వ్యాపారం ముడుపులు, ఆరు కాయలు చందంగా సాగుతుంది. ముఖ్యంగా దమ్మపేట మండలంలోని వందలాది ఎకరాలలో మామిడి, కొబ్బరి, జీడి మామిడి వంటి మొక్కలను వందల ఎకరాలలో సాగు చేస్తున్నారు. ఈ ప్రాంతం నుండి వివిధ ప్రాంతాలకు వ్యాపారం కోట్ల రూపాయలలో సాగుతుంది. వందలాది ఎకరాల్లో నర్సరీ వ్యాపారం చేస్తున్న అనుమతులు ఉన్నాయా అంటే భగవంతుడికి ఎరుక. అనుమతులు లేకుండా ఎర్రమట్టిని, అంట్ల కట్టటానికి కావలసిన వెదురును యదేచ్ఛగా ఉపయోగిస్తున్న సంబంధిత అధికారులు వారికి సంబంధం లేనట్టుగా వ్యవహరిస్తున్నారని పలు విమర్శలు వినిపిస్తున్నాయి. అక్రమంగా కోట్లలో సాగే ఈ నర్సీల వ్యాపారంపై నియంత్రణ కోసం ప్రభుత్వం నిఘ ఏర్పాటు చేసినట్టు విశ్వాసం



సమాచారం. ఇష్ట రాజ్యాంగ సాగుతున్న గాడి తప్పిన వ్యవస్థను దారిలో పెట్టేందుకు ప్రస్తుత సర్కార్ దృష్టి సారించినట్లు దీని కొరకు మార్గదర్శకాలు రూపొందించినట్లు సమాచారం. ఇంత జరుగుతున్న చూసి చూడనట్లు వదిలేస్తున్న అధికారుల తీరుపై ప్రజలు పలు రకాలుగా అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.




**అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి**

## మంత్రి పదవికి అమిత్‌షా వెంటనే రాజీనామా చేయాలి



**దమ్మపేట, డిసెంబర్ 30 ప్రభాతవార్త:**

డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్‌ని అవమానకరంగా వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి అమిత్‌షా తక్షణమే మంత్రి పదవికి రాజీనామా చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు అమర్లపూడి రాము డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని లింగాలపల్లిలో అంబేద్కర్‌పై అమిత్‌షా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా వామపక్ష పార్టీలు దేశవ్యాప్త నిరసనలకు ఇచ్చిన పిలుపులో భాగంగా మాస్‌లైన్ ఆధ్వర్యంలో అమిత్‌షా దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా అమర్లపూడి రాము మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, నిమ్న కులాల ఆశాజ్యోతి అయిన అంబేద్కర్ పేదల బ్రతుకులు మారడానికి, హక్కులు కల్పించడానికి, ఆత్మగౌరవాన్ని పెంపొందించే విధంగా భారత దేశ రాజ్యాంగాన్ని నిర్మించి భారత ప్రజలకు దిక్సూచిలా ఉన్నారన్నారు. అలాంటి అంబేద్కర్‌ను అవమానిస్తూ దేవుడికి మొక్కిన పుణ్యముంటది అంబేద్కర్‌కి మొక్కడం వల్ల ప్రయోజనం లేదని అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షా వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాక రమేష్, చాప ముత్యాలరావు, వాడె గిరి, కాక రాజు, సోయం సీతారాములు, తాటి నారాయణ, మాజీ సర్పంచ్‌లు సున్నం లక్ష్మి, వాడె జయ, విజయ, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## వామపక్ష నాయకుల నిరసనలో ఉద్రిక్తత



**దమ్మపేట, డిసెంబర్ 30 ప్రభాతవార్త:**

అంబేద్కర్‌పై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా జాతీయ స్థాయిలో వామపక్ష పార్టీల పిలుపు మేరకు మండల కేంద్రం దమ్మపేటలో సిపిఎం, సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా, మాస్‌లైన్ పార్టీల ఆధ్వర్యంలో సోమవారం జరిపిన నిరసనలో కాస ్త ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. వామపక్షాల ఆధ్వర్యంలో అమిత్‌షాకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ దమ్మపేటలో నిరసన ర్యాలీ చేసి అనంతరం అమిత్‌షా దిష్టిబొమ్మ దగ్ధం చేస్తున్న క్రమంలో పోలీస్‌లు అడ్డగించి దిష్టిబొమ్మను లాక్కెళ్ళారు. దీంతో వామపక్ష నాయకులు, కార్యకర్తలు పోలీసుల జులుం నశించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు దొడ్డా లక్ష్మినారాయణ, అమర్లపూడి రాములు మాట్లాడుతూ భారత రాజ్యాంగ రూపకర్త, మేధావి అయిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ని అవమానపరిచే విధంగా రాజ్యసభలో అమిత్‌షా చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. వెంటనే అమిత్‌షాను మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మోరంపూడి శ్రీనివాసరావు, కొలికపోగు శ్రీనివాసరావు, రామ్‌ప్రసాద్, పండూరి వీరబాబు, ముక్తేశ్వరి, నాగమణి, నాగరాజు, అనిల్ కుమార్, రాఘవులు, ప్రశాంత్, వెంకాయమ్మ, మాధవి తదితరులు పాల్గొన్నారు.

## కొత్తూరులో ఇందిరమ్మ ఇంటి సర్వే



**అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 30 ప్రభాతవార్త:**

మండల పరిధిలోని గుమ్మడవల్లి గ్రామ పంచాయతీ కొత్తూరు గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ళ సర్వేలో ఇందిరమ్మ ఇళ్ళ కమిటి సభ్యులు సోమవారం పాల్గొన్నారు. ఈ క్రమంలో గ్రామంలో జరుగుతున్న సర్వేతీరును పంచాయతీ కార్యదర్శితో కలిసి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో అనపర్తి సత్యనారాయణ, శివరాసి సురేష్, కొర్రి రాజు, కోడె రాము, భీముడు, యాకూబ్, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌ను అవమానించడం అంటే.. రాజ్యాంగాన్ని కించపరచడమే

**అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 30 ప్రభాతవార్త:**



అంబేద్కర్‌ను అవమానించడం అంటే రాజ్యాంగాన్ని కించపరచడమే నని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె పుల్లయ్య ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం స్థానిక రింగ్‌రోడ్‌సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద కేంద్ర కమిటి పిలుపు మేరకు అమిత్‌షా దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పుల్లయ్య మాట్లాడుతూ పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హోంమంత్రి అమిత్‌షా మాట్లాడుతూ అంబేద్కర్‌ను మూడు సార్లు తలవడం కంటే శివుడిని తలిస్తే పుణ్యం వస్తుందని అంబేద్కర్‌ను కించపరుస్తూ మాట్లాడటం భారతీయ లౌకిక తత్వానికి భంగం కలిగించడమే అవుతుందని అన్నారు. అంబేద్కర్ సృష్టించిన ప్రజాస్వామ్య సిద్ధాంతం అయిన రాజ్యాంగం ప్రకారం ఎంపికైన అమిత్‌షాను వెంటనే మోడీ ప్రభుత్వం నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అర్జున్, చిరంజీవి, సోడెం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో అన్నదానం



**అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 30 ప్రభాతవార్త:**

స్థానిక అమ్మసేవా సదనం వృద్ధాశ్రమంలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. లయన్స్‌క్లబ్ సభ్యులు కోటగిరి మోహన్‌రావు తండ్రి కోటగిరి సీతారామస్వామి వర్ధంతి పురస్కరించుకొని ఆశ్రమంలోని వృద్ధులకు అన్నదానం ఏర్పాటు చేసి అందజేశారు. ఈ కార్యక్రమంలో దుర్గారావు, ప్రకాషరావు, చలపతిరావు, ఆశ్రమ నిర్వాహకురాలు అనసూయ తదితరులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లాలో హెచ్‌ఎంపై దాడిని ఖండించాలి

**అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 30 ప్రభాతవార్త:**



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడ హైస్కూల్ హెచ్‌ఎం రాములుపై మతోన్మాద మూకలు భక్తి ముసుగులో దాడి చేయడాన్ని ఉద్యోగ కార్మికులకు, ప్రజాతంత్ర్య వాదులు, లౌకిక శక్తులు ఖండించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ కోరారు. సోమవారం స్థానిక హమాలీ అడ్డా వద్ద జరిగిన కార్యక్రమంలో హెచ్‌ఎంపై దాడిని ఖండిస్తూ ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అర్జున్ మాట్లాడుతూ విధి నిర్వహణలో ఒక విద్యార్థిని లెక్కలు అడిగే సందర్భంగా నిలబెట్టగా దీనిని మతోన్మాదమూకలు అనేక రకాలుగా చిత్రీకరిస్తూ హెచ్‌ఎంపై దాడి చేశారని అన్నారు. జరిగిన విషయం ఉద్దేశ్యపూర్వకంగా చేసింది కాదని రాములు క్షమాపణ చెప్పినప్పటికి వినకుండా అయ్యప్ప మాల ధరించిన విద్యార్థితో పాటు ఇతర స్వాముల కాళ్ళను రాములుతో మొక్కించడం హేయమైన చర్య అని అనా ్నరు. భవిష్యత్‌లో ఇటువంటివి పునరావృతం కాకుండా ఈ చర్యలకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏసు, నాగేంద్రరావు, శ్రీను, రాంబాబు పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## వ్యవసాయ కూలీలకు ఇస్తామన్న భరోసాకి
# ఉపాధిహామీ పథకం లింకు ఆలోచన విరమించుకోవాలి

### మున్సిపాలిటీల్లో ఉపాధి పథకం ఎత్తివేసేందుకు కుట్ర

*వైరా, డిసెంబర్30,ప్రభాతవార్త:*

రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ కూలీలకు ఇస్తామన్న భరోసా అమలుకు వంద రోజులు ఉపాధి హామీ పథకంలో పనిచేసి ఉండాలనే నిబంధన మున్సిపాలిటీల పరిధిలో ఉన్న కూలీలకు మొండి చెయ్యి చూపడం అవుతుందని, మున్సిపాలిటీ పరిధిలో ఉపాధిహామీ పథకం అమలు ఎత్తివేసిన ప్రభుత్వం కూలీల భరోసాకు లింకు చేస్తుందని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు ప్రశ్నించారు. సోమవారం వైరా మున్సిపాలిటీ పరిధిలో గండగలపాడులో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కిన్నెర రాఘవులు 20వ వర్ధంతి సందర్భంగా పాపగంటి రాంబాబు అధ్యక్షతన జరిగిన సభలో బొంతు రాంబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ వార్డు సభలు ద్వారా



కూలీలను గుర్తించాలని డిమాండ్ చేశారు. భూమి ఉంటే కూలీ భరోసా నిరాకరించే విధానం సరికాదని, అరకొర భూమి ఉన్న కూలీపై ఆధారపడి జీవించే కుటుంబాలను ప్రభుత్వం నమోదు చేయాలని, సంవత్సరం కాలంలో పేదలకు అందించే కూలీ భరోసా పథకం విధివిధానాలు రూపొందించకుండా కాలయాపన చేసి ఇప్పుడు హడావుడి ప్రకటనలు చేసి కూలీలను గందరగోళం చేయడం సరికాదని అన్నారు. సిపిఎం వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్‌ను కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా పార్లమెంటులో అవమానం చేయడం సరికాదని అన్నారు. పేదలకు, నిమ్న వర్గాల ప్రజలకు భారగ రాజ్యాంగం వలన ప్రయోజనం చేకూరింది అనాననరు. ఈ సందర్భంగా కిన్నెర రాఘవులు స్మారక స్థూపం వద్ద చిత్రపటానికి కిన్నెర మోతి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సిపిఎం జెండాను పల్లెబోయిన కృష్ణ ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు మల్లెంపాటి రామారావు, వాసిరెడ్డి విద్యాసాగర్‌రావు, కార్యదర్శి గుమ్మా నర్సింహారావు, ఇమ్మడి సుధీర్, కామినేని రవి, ఖాజా కృష్ణ, సొసైటీ డైరెక్టర్ బాలెపోగు శ్రీనివాస్, దేవభక్తిని నర్సింహారావు, కిన్నెర నారాయణ, కుటుంబ సభ్యులు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విశిష్ట ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏకరూప దుస్తులు పంపిణీ

*వైరా, డిసెంబర్30,ప్రభాతవార్త:*

ప్రభుత్వ పాఠశాలకు అవసరమైన మౌళిక వసతులతో పాటుగా విద్యార్థులను వివిధ రంగాల్లో తీర్చిదిద్దే విధంగా విశిష్ట ఫౌండేషన్ సహకరిస్తుందని ఫౌండేషన్ నిర్వాహకులు గుర్రం లీలాలాస్య, రామ్, వేద, సాత్విక అన్నారు. మండలంలోని గరికపాడు ఉన్నత పాఠశాల నందు ప్రధానోపాధ్యాయులు డి.సత్యనారాయణ ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులకు రూ.20వేలు విలువ చేసే ఏకరూప దుస్తులు పంపిణీ చేసే కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ ఉపాధ్యాయులు పెనుగొండ ఉపేంద్రరావు అభ్యర్ధన మేరకు విద్యార్థులకు అవసరమైన వసతులు అందిస్తున్నామని భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామని ఇప్పటికే ఎనీమియాతో బాధపడుతున్న వారికి నెలవారి ఆర్థిక



సహాయానినన అందజేస్తున్నామని వారి కోసం బ్లడ్ క్యాంపు నిర్వహిస్తున్నామని వారు తెలియజేశారు. ప్రధానోపాధ్యాయులు దొంతెబోయిన సత్యనారాయణ మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా పాఠశాలల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న విశిష్ట ఫౌండేషన్ వారిని మండలంలోని వివిధ పాఠశాల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న పెనుగొండ ఉపేంద్రరావును వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో విశిష్ట ఫౌండేషన్ నిర్వాహకులు గుర్రం లీలా లాస్య, రామ్, వేద, సాత్విక, లయన్స్ జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేంద్రరావు, ఆర్యవైశ్య మండల ప్రధాన కార్యదర్శికొల్లా రాంబాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.సత్యనారాయణ, కృష్ణార్జున్‌రావు, కొండలరావు, రమేష్, మహిళా ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పి ఆర్ టి యు క్యాలెండర్ ఆవిష్కర ణ

*కారేపల్లి డిసెంబర్ 30 ప్రభాతవార్త*

పి ఆర్ టి యు సింగరేణి మండల శాఖ క్యాలెండర్ ఆవిష్కరణ జడ్.పి.హెచ్.ఎస్ కారేపల్లి పాఠశాల ఆవరణ నందు సోమవారం 2025 సంవత్సరం పి ఆర్ టి యు క్యాలెండర్ ను ఎంఇఓ దీ.జయరాజు నోడల్ అధికారి రీ.శ్రీనివాసరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రానికి మంచి జరగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బాలిన వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి వాంకుడోత్ మంగీలాల్ మండల బాధ్యులు



కమల, సాల్మన్ రాజ్, కనకరాజు, నరసింహా, సాదిక్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# అజ్గర్‌కు విప్లవ నివాళులు, నీరాజనాలు

*గుండాల, ప్రభాతవార్త:*

అనారోగ్యంతో న్యూడెమోక్రసీ గుండాల సబ్ డివిజన్ కమిటీ సభ్యుడు ఎస్కే అజ్గర్ ఆదివారం అర్థరాత్రి మృతి చెందాడు. అజ్గర్ మృతి వార్త తెలుసుకున్న సిపిఐ(ఎంఎల్) ఎన్డీ, సిపిఐ(ఎంఎల్)మాస్‌లైన్, ప్రజాపంథా నాయకులు అజ్గర్ భౌతికకాయంపై పూలమాలలు, పార్టీ జెండా, ఎర్రజెండాలను కప్పి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం యాసారపు వెంకన్న అధ్యక్షతన నిర్వహించిన సంతాప సభలో నాయకులు గుండాల మాజీ సర్పంచ్ కోరం సీతారాములు, సిపిఐ(ఎంఎల్)మాస్‌లైన(ప్రజాపంథా) ఇల్లెందు డివిజన్ కార్యదర్శి ఈ సంద శంకర్ మాట్లాడుతూ అజ్గర్ 1992 నుంచి న్యూడెమోక్రసీ గ్రామకమిటీ సభ్యుడిగా, గుండాల లోకల సెల్ కార్యదర్శిగా అమరుడు పాషన్న అందిం చిన స్ఫూర్తితో విప్లవోద్యమంలో అంచె లంచెలుగా ఎదిగాడన్నారు. ఉగండాల ప్రాంతం లో ప్రజా సమస్యలపై చురుకైన పాత్ర పోషిం చాడని ప్రజల గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోతారని అన్నారు. రైతుల, నిరుద్యోగ, గ్రామాల సమస్యలపై అలుపెరగని పోరాటాలు చేశాడని ఆయన సేవలను కొనియాడారు. అజ్గర్ మృతి గుండాల ప్రాంత ప్రజలకు తీరని లోటని అన్నారు. ఈ సందర్భంగా ఇరుపార్టీలు కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని వ్యక్తం చేశాయి. అంతే కాకుండా అజ్గర్‌కు నివాళులు అర్పిస్తూ నాయకులు ర్యాలీని నిర్వహించి నీరాజనాలు



తెలిపారు. ఈ కార్యక్రమంలో మాస్‌లైన్, (ప్రజాపంథా)నాయకులు నాయిని రాజు, తుపాకుల నాగేశ్వర్ఆవు, ఆరెం నరేశ్, గుండాల మాజీ ఎంపీపీ ముక్తి సత్యం, మాచర్ల సత్యం, ఈసం కృష్ణ, వాంకుడోతు అజయ్, అజ్మీర బిచ్చా, పెండకట్ల పెంటన్న, పూనెం మంగయ్య, పరిషక రవి, పొడుగు జార్జి, తెల్లం రాజు, పాయం ఎల్లన్న, మానాల ఉపేందర్, కోడూరి జగన్, బానోత్ లాలు, మాదాల అశోక్, టీ.యూ.సి,ఐ నాయకులు మొక్క నరి, ఇఫ్టూ నాయకులు తాటి కృష్ణ పాల్గొన్నారు.

## పంచాయితీ అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలి



*కారేపల్లి డిసెంబర్ 30 ప్రభాతవార్త*

పంచాయతీ అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని ప్రత్యేక అధికారి ఇరిగేషన్ ఏఈ నాగయ్య అన్నారు. సింగరేణి మండలం ఎర్రబోడు గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం గ్రామ సభలో డెవలప్మెంట్ ప్లాన్ కార్యదర్శి రాజేశ్వరి అధ్యక్షతన నిర్వహించారు . స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతు మాట్లాడుతూ పంచాయతీలో వార్షిక ప్రణాళిక సంబంధించి వివిధ పనులు నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందించామన్నారు. ప్రధానంగా గ్రామపంచాయతీకి ఆదాయం సమకూర్చే క్రమంలో ప్రజలు క్రమం తప్పకుండా ఇంటి వృత్తి పన్నులు అన్నారు. మాజీ సర్పంచ్ కుర్సం సత్యనారాయణ మాట్లాడుతూ నూతన పంచాయతీ అయినందున ప్రత్యేక నిధులు ప్రభుత్వం మంజూరు చేస్తే అంతర్ రహదారులు పూర్తవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కుమ్మరి నాగేశ్వరరావు సుధాకర్ అంగన్వాడి టీచర్లు కృష్ణకుమారి ఉమాదేవి ఆశా వర్కర్ సావిత్రి మహిళలు సీతమ్మ ధనమ్మ సత్యవతి జ్యోతి రోజా.సిబ్బంది రాము రమేష్ భాస్కర్ బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ



*కారేపల్లి: డిసెంబర్ 30 ప్రభాతవార్త*

పిఎస్ఆర్ యూత్ కారేపల్లి మండల అధ్యక్షుడు జర్పుల ధోని నాయక్ పుట్టినరోజు వేడుకలను సోమవారం పొంగులేటి క్యాంపు కార్యాలయంలో ఘనంగా జరిపారు.ఖమ్మంలోని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయంలో తంబూరి దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ధోని పుట్టినరోజు వేడుకలను జరిపారు. దయాకర్ రెడ్డి ధోనీకి శాలువా కప్పి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలను చేస్తూ ప్రజాభిమానాన్ని చూరగొనాలని దయాకర్ రెడ్డి సూచించారు.అనంతరం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ వేడుకలలో కాంగ్రెస్ జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు,మల్లెల నాగేశ్వరరావు,డేగల ఉపేందర్,తొగర శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బత్తుల యాకూబ్ మృతి

*కారేపల్లి : డిసెంబర్ 30 ప్రభాతవార్త*

మండల అంబేద్కర్ యువజన సంఘ వ్యవస్థాపక సభ్యులు బత్తుల యాకూబ్ అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. పలువురు నేతలు యాకూబ్ భౌతికకాయానికి పూలమాలలు వేసి, ఘన నివాళులు అర్పించారు. యాకుబ్ మండలం మాజీ ఎస్సీ యూనిటెడ్ ఫ్రంట్ అధ్యక్షులు, ఎస్సీ మోర్చా బిజెపి జిల్లా నాయకులుగా నిబద్ధతతో పని చేశారని అన్నారు.ఎస్సీ యునైటెడ్ ఫ్రంట్ అధ్యక్షులుగా పనిచేసిన రోజుల్లో ఎస్సీల అభివృద్ధికై అనేక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేవారిని కొనియాడారు. కాగా మృతుని భార్య రోజా రమణి అప్పాయిగూడెం అంగన్వాడి ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్నారు. పార్టీల, సంఘాల నాయకులు, తదితరులు ఉన్నారు.

## అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందించాలి
## జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్య పరిష్కరించాలి



*మధిర డిసెంబర్ 30 ప్రభాతవార్త*

తెలంగాణలో ఉన్న కాంగ్రెస్ మిత్రుని ప్రజా ప్రభుత్వం ఎన్నికలు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుట్లైన అందరికీ సంక్షేమ పథకాలను వర్తింపజేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మున్నా నాగేశ్వరరావు డిమాండ్ చేశారు సిపిఎం పార్టీ మధిర డివిజన్ కమిటీ సమావేశం స్థానిక బోడేపూడి భవన్ నందు దొండపాటి నాగేశ్వరరావు అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లెక్కకు మించి హామీలను ఇచ్చి హామీలు అమలులో కోతలు విధిస్తోందని అన్నారు. రైతులందరికీ రుణమాఫీ అంటూ సగానికి పైగా రైతుల రుణమాఫీ మరిచిపోయిందని రేషన్ కార్డులు పెన్షన్లు ఇందిరమ్మ ఇల్లు ప్రజలకు తీరని కలలాగా మిగిలిపోతున్నాయి అన్నారు. భూమిలేని పేదలకు 12 వేల రూపాయల ఆర్థిక సహాయం. కార్మికుల కనీస వేతనం అమలు నిరుద్యోగ భృతి మాటల్లో చెప్పి ప్రజలను ఊరించడం తప్ప ఆచరణలో అమలుకు నోచుకోవడం లేదని పథకాలను అన్నిటిని అమలు చేయాలని అర్హులైన పేదలందరికీ పథకాలు అందించాలని. కొద్దిమందికి పథకాలు అందించి ప్రజలందరికీ అందించినట్లు ప్రకటనలు చేయడం విడ్డూరం అని అన్నారు. రాష్ట్రంలోని అర్హులైన జర్నలిస్టులకు ఎన్నికల ముందు ప్రసన్నం చేసుకోవడం కోసం ఇల్లు ఇస్తామని ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని హెల్త్ కార్డులని వాగ్దానాలు చేసి వాటిని మరవటం దురదృష్టకరమని అన్నారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నూటికి నూరు శాతం అమలు చేసేందుకు ఉద్యమం నిర్వహిస్తామని అన్నారు. గ్రామాలలో కొంతమంది పథకాల అందిస్తామంటూ పార్టీలోకి రావాలంటూ ప్రజలను ఒత్తిడి చేయడం మరి కొంతమంది డబ్బులు వసూలు చేయడం అధికార పార్టీ నాయకుల పేర్లతో అధికారులు బెదిరించడం సహజంగా జరిగిపోతున్నాయని ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధమైన చర్య అని దీనిపై అధికార పార్టీ స్పందించి కట్టడి చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు సమస్యలపై ఉద్యమాలు నిర్వహించి పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు యువకులు మహిళలపై దృష్టి సారించి మరిన్ని ఉద్యమాలు నిర్వహించాలని పార్టీ డివిజన్ కమిటీకి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు బండి పద్మ జిల్లా కమిటీ సభ్యులు శీలం నరసింహారావు దివ్వెల వీరయ్య మందా సైదులు పట్టు పురుషోత్తం పయ్యావుల ప్రభావతి పార్టీ మండల కార్యదర్శిలు కిలారి సురేష్ రాచబంటి రాము పడకంటి మురళి మద్దాల ప్రభాకర్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## గోపాలమిత్ర పశు వైద్య శిబిరం విజయవంతం

*కల్లూరు, డిసెంబర్ 30, ప్రభాతవార్త*



మండల పరిధిలోని బత్తులపల్లి గ్రామంలో పశు సంవర్ధక శాఖ, పశు గణాభివృద్ధి సంస్థ సంయుక్తంగా నిర్వహించిన గోపాలమిత్ర ఉచిత పశు వైద్య శిబిరాన్ని డాక్టర్ కె. మమత ప్రారంభించారు. ఈ శిబిరంలో గర్భకోశ వ్యాధులకు సంబంధించి 38 పశువులకు చికిత్స చేసినట్లు, 56 దూడలకు నట్టల నివారణ మందులు తాగించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మమత మాట్లాడుతూ చలికాలం ప్రారంభమైనందున గేదెలు ఎక్కువగా ఎదకు వస్తాయని, పశువులు ఎదకు వచ్చి అరవడం, బెదురుగా చూడటం, చిరు మూత్రం పోయడం, పలుచని తీగలు వేయడం లాంటివి చేస్తాయని, పాడి రైతులు సకాలంలో ఎదను గుర్తించి సమీప పశువైద్యశాలలో గాని గోపాలమిత్రలచే గాని కృత్రిమ గర్భధారణ చేయించాలని, తద్వారా మేలుజాతి పశు సంతతిని పొందవచ్చని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వీఎల్ఓ శ్రీనివాసరావు, గోపాలమిత్ర సూపర్‌వైజర్ తుమ్మల వెంకటేశ్వర్లు, నాగిరెడ్డి, ఖమ్మంపాటి అప్పారావు, కృష్ణప్రసాద్, బి. వెంకటేశ్వర్లు, విజయ్‌కుమార్, రైతులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర వేడుకలు పోలీసు నిబంధనలు పాటించండి
## రాత్రి 1:00 లోపే వేడుకలు ముగించండి :

*సత్తుపల్లిడిసెంబర్ 30 ప్రభాతవా ర్త*



నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా మరియు ఆనందంగా జరుపుకునేందుకు కొన్ని ముఖ్యమైన నియమాలు మరియు సూచనలు పాటించాల్సి నదిగా సత్తుపల్లి సీఐటీ కిరణ్ సోమవారం పత్రికలకు తెలిపారు.. ప్రజల భద్రత మరియు శాంతి భద్రతలను దృష్టిలో పెట్టుకుని, కింది సూచనలను కచ్చితంగా పాటించాలని ఆయన సూచించారు. నూతన సంవత్సర వేడుకలు రాత్రి 1:00 గంటలోపు ముగించాలి. వేడుకలు నిర్వహించే ప్రదేశాలకు ముందస్తుగా అనుమతి తీసుకోవాలి. మద్యం సేవించి వాహనాలు నడపరాదు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు కఠినంగా నిర్వహించబడతాయి. నిబంధనలు ఉల్లంఘించినవారిపై చర్యలు తీసుకోబడతాయి అని ఆయన అన్నారు. బహిరంగ ప్రదేశాల్లో శాంతి భద్రతలకు భంగం కలిగించేలా ప్రవర్తించి నఅధిక శబ్దంతో పాటలు లేదా ఫైర్‌క్రాకర్స్ ఉపయోగించవద్దు అని. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత భద్రతను కాపాడుకోవడానికి జాగ్రత్తలు తీసుకోవాలి అని సీఐ కిరణ్ కోరుతున్నారు. ప్రైవేట్ వేడుకల నిర్వహణలో చట్టాలకు అనుగుణంగా వ్యవహరించాలి. ఎవరైనా కష్టాల్లో ఉన్నప్పుడు 100 నంబర్‌కు డయల్ చేసి పోలీసుల సహాయాన్ని కోరండి ని మీ చుట్టూ అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వండిన్ని సీఐ కోరారు. ఈ వేడుకలు ప్రజలందరికీ సంతోషకరమైనవి కావాలి. మీ బాధ్యతలను మరువకుండా వేడుకలను ఆనందించండి. చట్టాలు ఉల్లంఘించిన వారికి చట్టపరమైన చర్యలు తప్పవు అనే సిఐ హెచ్చరించారు. మీ అందరి సహాయ సహకారాలతో నూతన సంవత్సరాన్ని సంతోషంగా సుఖంగా జరుపుకుందామని ముందస్తుగా మీ అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అని సిఐటి కిరణ్ తెలిపారు.

## ధ్యానంతో జ్ఞానము లభిస్తుంది.



## విశ్వశాంతి లో విద్యార్థులకు ధ్యాన అవగాహన ..

*. సత్తుపల్లి డిసెంబరు 30 ప్రభాతవార్త ...*

ధ్యానముతో జ్ఞానము, క్రమశిక్షణతో కూడిన జీవన విధానము లభిస్తుందని ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆదియోగి పరమేశ్వర యోగా అకాడమీ అధ్యక్షులు, యోగా తెరపిస్ట్ చింతకింద రామకృష్ణ అన్నారు. సోమవారం ఆయన విశ్వశాంతి విద్యాలయంలో ధ్యానము, యోగ ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు. యోగ సాధన వలన శారీరక ,మానసిక సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. విద్యార్థులచే ధ్యానము,



యోగ ముద్రలు చేయించడం ద్వారా అవగాహన కల్పించారు. రామకృష్ణ మాట్లాడుతూ... ధ్యానముతో ప్రశాంతత, ఏకాగ్రత, జ్ఞానము , ఒత్తిడి నుంచి విముక్తి లభిస్తుందన్నారు. ఈ సందర్భంగా రామకృష్ణను విశ్వశాంతి విద్యాలయం ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు సత్కరించారు.




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## ఘనంగా ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ వేడుకలు

*పెనుబల్లి, డిసెంబర్ 29, ప్రభాతవార్త*



ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎస్ఎఫ్ఐ పెనుబల్లి మండల కమిటి ఆధ్వర్యంలో వి.యం. బంజర్ నందు జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు చలమాల నరసింహారావు హాజరై మాట్లాడుతూ గత 55 సంవత్సరాలుగా విద్యార్థుల కోసం ఎస్ఎఫ్ఐ అలుపెరుగని పోరాటం చేస్తుందన్నారు. ఆనాడు పనిచేసిన మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, ఎమ్మెల్సి తాతా మధు, జట్పి చైర్మన్ లింగాల కమల్‌రాజు, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వరరెడ్డి ఇంకా ఎంతో మంది నాయకులను ఎస్ఎఫ్ఐ తయారు చేసిందని గుర్తు చేశారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జెండాను ఆవిష్కరించి విద్యార్థులు, విద్యార్థి సంఘ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బెజవాడ సాయి శేషు, పెనుబల్లి మండల అధ్యక్ష కార్యదర్శులు తేలూరి భాను, సత్తుపల్లి టౌన్ కార్యదర్శి మల్లూరి సత్య, కల్లూరు మండల అధ్యక్ష కార్యదర్శులు ఈలప్రోలు మణికంఠ, ప్రేమ్‌కుమార్, తల్లాడ మండల కార్యదర్శి బి. కార్తీక్, నాయకులు బాలచంద్ర, భూపతి, త్రివేణి, స్వాతి, రమ్య తదితరులున్నారు.

## ప్రపంచ తెలుగు రచయితల మహాసభల్లో గోపిశెట్టికి నిర్వహణ బాధ్యతలు

*పెనుబల్లి, డిసెంబర్ 29, ప్రభాతవార్త*



ఆరవ ప్రపంచ తెలుగు రచయితల మహాసభలు విజయవాడలోని కెబిఎన్ ఇంజనీరింగ్ కాలేజిలో శనివారం సంతోషకరమైన వాతావరణంలో ప్రారంభమయ్యాయి. ఈ మహాసభలలో పెనుబల్లి మండలం రంగారావు బంజర గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు గోపిశెట్టి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. వరుసగా నాలుగు సభలలో పాల్గొన్న వెంకటేశ్వరరావుకు మూడవ సభ వేదిక నిర్వహణ బాధ్యతలను అప్పగించారు. రెండు తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా ఇతర దేశాలు, రాష్ట్రాల నుంచి రచయితలు, కవులు, రచయితలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## టాలెంట్ టెస్ట్‌లో ర్యాంక్‌లు సాధించిన లక్ష్య విద్యార్థులు



*పెనుబల్లి, డిసెంబర్ 29, ప్రభాతవార్త*

తెలంగాణ సోషల్ టీచర్స్ ఫోరం ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి టాలెంట్ టెస్ట్‌లో లక్ష్య టాలెంట్ స్కూల్ విద్యార్థులు ర్యాంక్‌లు సాధించి రికార్డు సృష్టించారు. మండల ప్రథమ, ద్వితీయ ర్యాంక్‌లను బొర్రా కాంతి చరిత కైవసంర చేసుకోగా, థర్డ్ ర్యాంక్ గుంజా భాను ప్రకాష్ సాధించాడు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల యాజమాన్యంతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

## ఇందిరమ్మ ఇంటి నమూనా ఆదుర్స్



*కూసుమంచి, డిసెంబర్ 30 (ప్రభాతవార్త) :*

ఇందిరమ్మ ఇంటి నమూనా పేదవాని కల నిజమయ్యే విధంగా ఉందని పాలేరు నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ రమేష్ అన్నారు. సోమవారం కూసుమంచి మండలకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో నిర్మిస్తున్న మోడల్ హౌస్‌ను ఆయన మంత్రి క్యాంపు కార్యాలయం ఇన్‌చార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డితో కలిసి పరిశీలించారు. పేదల కలలు నిజం చేసే విధంగా ఇందిరమ్మ ఇంటి నిర్మాణం నమూనా చేసిన పంచాయతీ రాజ్ అధికారులను ప్రశంసించారు. ఇంతటి పటిష్టమైన నిర్మాణం చేపడుతున్న కాంట్రాక్టర్ కంచర్ల జీవన్‌రెడ్డిని అభినందించారు. మండలంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను త్వరగా పూర్తి చేసి లబ్ధిదారుల గుర్తింపు చేపట్టాలని కోరారు. మండలంలో పూర్తవుతున్న ఇందిరమ్మ నమూనా ఇల్లు చాలా బాగుందని అధికారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వేణుగోపాల్‌రెడ్డి, ఏపీఎం సత్యవర్ధన్‌రాజు, గుత్తేదారు కంచర్ల జీవన్‌రెడ్డి, మండల నాయకులు బాసు నాయక్, రవినాయక్, యూత్ కాంగ్రెస్‌నాయకుడు ఐతగాని ప్రభాకర్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొండ శ్రీనివాసరావు, శేఖర్‌రెడ్డి, భగత్‌వీడు మాజీ సర్పంచ్ రవి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ జన సమితి ప్లీనరీని జయప్రదం చేయండి



*గుండాల, ప్రభాతవార్త:*

భద్రాద్రికొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలంలోని కొమరంభీం ప్రాంగణంలో 03.01.2025 మధ్యాహ్నం 2గంటలకు తెలంగాణ జన సమితి జిల్లాప్లీనరీని జయప్రదం చేయాలని ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంఛార్జీ గొపగాని శంకర్‌రావు పిలుపునిచ్చారు. పంచాయితీ కార్యాలయం ఆవరణలో గొల్లపల్లి రమేశ్ అధ్యక్షతన జరిగిన సమావేశం ఏర్పాటైంది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో అనేక సమస్యలు ఉన్నాయన్నారు. ముఖ్యంగా రహదారులు లేక రవాణా సౌకర్యం కుంటుపడిందన్నారు. కిన్నెరసాగి వాగుపై చెక్‌డ్యాంను, ప్రభుత్వ డిగ్రీకళాశాలను వెంటనే నిర్మించాలని, ఆర్టీసీ బస్టాండ్‌ను నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ ప్రాంతంలో కాలువలు, వాగులపై చెక్‌డ్యాంలను నిర్మిచి పోడుభూములకు నీళ్ల అందించాలని అన్నారు. అండర్ గ్రౌండ్ భూగర్భ గనులను తీసి వందశాతం ఈ ప్రాంతం వారికే ఉద్యోగావకాశాలను కల్పించాలని, విద్య, వైద్యంను అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారులకు సంక్షేమబోర్డును ఏర్పాటు చేయాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరుగ్యారెంటీలను అమలు చేయాలని, విలేకరులకు ఇండ్ల స్థలాలను, ఇండ్లను ఇవ్వాలని, భూమాత ద్వారా సాగుభూములకు పట్టాలివ్వడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. 3వ తేదీన జిల్లాలో జరిగే ప్లీనరీని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు బరగడి దేవదానం, ప్రధాన కార్యదర్శి పగడాల కరుణాకర్‌రెడ్డి, గుండాల మండల నూతన అధ్యక్షుడు గొల్లపల్లి రమేశ్, ప్రధాన కార్యదర్శి కుంజా రమ్మూర్తి, కల్తి పాపారావు, గడ్డం భద్రం, గడ్డం రాములు, సుతారి ముత్తయ్య పాల్గొన్నారు.



## వెంకటాచారిని పరామర్శించిన నేతలు



*నేలకొండపల్లి, డిసెంబర్ 30 ప్రభాతవార్త:*

ఇటీవల అనారోగ్యంకు గురై హస్పిటల్ నుంచి డిశ్చార్జ్ అయి ఇంటికి వచ్చిన నేలకొండపల్లి గ్రామంకు చెందిన సిపిఎం పార్టీ సీనియర్ నాయకుడు కోడూరి వెంకటాచారీని సోమవారం సిపిఎం జిల్లా కమిటి సభ్యుడు గుడవర్తి నాగేశ్వరరావు, సిపిఎం డివిజన్, మండల నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు, డేగల వెంకటేశ్వరరావు, పట్టణ సిపిఎం కార్యదర్శి మందడపు మురళీకృష్ణ వెళ్ళి పరామర్శించారు. వెంకటాచారీ త్వరగా కోలుకుని ఆరోగ్యవంతులై సిపిఎం పార్టీకి అవసరమైన సేవలను అందించాలని వారు కోరారు.

## విద్యార్థులకు స్కూల్ బ్యాగ్‌లు, నోట్‌బుక్స్ పంపిణీ



*నేలకొండపల్లి, డిసెంబర్ 30 ప్రభాతవార్త:*

చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం నాచేపల్లి గ్రామం నందు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగ్‌లు, పదవ తరగతి విద్యార్థులకు నోట్ బుక్స్‌ను నేలకొండపల్లి ఎంఇవో బి.చలపతిరావు పంపిణీ చేసారు. చేతన ఫౌండేషన్ చేస్తున్న సేవలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో దాతలు దొండపాటి సాత్విక్, శ్రీహస్, చేతన ఫౌండేషన్ సభ్యులు దొడ్డా సీతారామయ్య, ముత్తినేని సురేష్, చంద్రకాని నవీన్, షేక్.రషీద్, దొండపాటి వెంకటేశ్వర్లు, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోటేశ్వరరావు, సురేష్, వీరబాబు, అమ్మ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వేడుకలు విషాదం, వివాదం కాకూడదు..

*కూసుమంచి, డిసెంబర్ 30 (ప్రభాతవార్త) :*



మండల ప్రజలకు కూసుమంచి ఎస్సై నాగరాజు ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం ఆయన మండల ప్రజలకు నూతన సంవత్సర వేడుకలకు సంబంధించి పలు సూచనలు, సలహాలు చేశారు. వేడుకలలో అపశృతులు చోటుచేసుకోకుండా జరుపుకోవాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, త్రిపుల్ డ్రైవింగ్, ర్యాష్ డ్రైవింగ్ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డీజేలు, నడిరోడ్లపై కేక్ కటింగ్, బాణాసంచా కాల్చడం వంటి కార్యక్రమాలు చేపడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు జిల్లా అధికారులు ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. నూతన సంవత్సర వేడుకలు ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యులతో ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## టాలెంట్ టెస్ట్‌లో చేగొమ్మ విద్యార్థుల ప్రతిభ

*కూసుమంచి, డిసెంబర్ 30 (ప్రభాతవార్త) :*

తెలంగాణ సోషల్ టీచర్స్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి సాంఘిక శాస్త్ర టాలెంట్ టెస్ట్‌లో చేగొమ్మ విద్యార్థులు తమ ప్రతిభ కనబరిచినట్లు ప్రధానోపాధ్యాయుడు టీ రాధాకృష్ణ అభినందించారు. కూసుమంచి ఉన్నత పాఠశాలలో జరిగిన ఈ పోటీలలో చేగొమ్మ విద్యార్థులు ఎన్ సురేష్‌బాబు, ప్రథమ స్థానం, ఎన్ పవన్‌తేజ ద్వితీయస్థానం, ఎన్ త్రివిక మూడవ స్థానంలో గెలుపొందినట్లు తెలపారు. ఈ సందర్భంగా సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు వీ శ్రీనివవాసరావు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు సత్కరించి, అభినందించారు.




నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం

## విద్యార్థులలో సృజనాత్మకశక్తి వెలికి తీసేందుకు టాలెంట్ టెస్ట్ పోటీలు



*నేలకొండపల్లి, డిసెంబర్ 30 ప్రభాతవార్త:*

విద్యార్థులలో అంతర్లీనంగా దాగిఉన్న సృజనాత్మకశక్తి, ప్రతిభను వెలికి తీసేందుకు టాలెంట్ టెస్ట్ పోటీలు ఎంతో ఉపయోగపడతాయని నేలకొండపల్లి మండల విద్యాశాఖ అధికారి బి.చలపతిరావు వెల్లడించారు. సోమవారం నేలకొండపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు తెలంగాణ రాష్ట్ర సాంఘికశాస్త్ర టీచర్స్ ఫోరం ఆధ్వర్యంలో విద్యార్థులకు మండల స్థాయి సోషల్ టాలెంట్ టెస్టు పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో విజేతలయిన విద్యార్థులకు సర్టిఫికెట్‌లను ఆయన అందజేసారు. ఈ సందర్భంగా చలపతిరావు మాట్లాడుతూ మండల స్థాయిలో గెల్చిన విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు వెళ్ళి గెలుపొంది నేలకొండపల్లి మండలంకు రాష్ట్ర స్థాయిలో మంచి పేరు తేవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సాంఘికశాస్త్ర టీచర్స్ ఫోరం మండల కన్వీనర్ బేతమల్ల ప్రసాద్, స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఇంచార్జ ప్రధానోపాధ్యాడు ద్వారకపూడి గోవిందరెడ్డి, ఉపాధ్యాయులు పెంటి రామారావు, షేక్.నవాబ్‌సాహెబ్, పోలెపాక సునీత, పెరుమాళ్ళపల్లి రాములు, చిమట జాన్సీ రాణి, పుంగరల్ పూర్ణచందర్‌రావు, ఏ.గణేష్ ,షేక్.నాగుల్‌మీరా, సయ్యద్ మన్సూర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## శిక్షణ పొందిన దివ్యాంగుల రుణాల కోసం ప్రజావాణిలో వినతి



*నేలకొండపల్లి, డిసెంబర్ 30 ప్రభాతవార్త:*

వ్యాపార నైపుణ్య శిక్షణ పొందిన 35మంది దివ్యాంగులకు వెంటనే బ్యాంక్‌ల ద్వారా రుణాలు అందచేయాలని బిటిడిజేఏసి చైర్మన్ పివి చలమయ్య ఆధ్వర్యంలో దివ్యాంగులు సోమవారం జిల్లా కలక్టరేట్‌లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో డిప్యూటి కలక్టర్‌కు వినతిపత్రం అందజేసారు. దీంతో వెంటనే స్పందించిన డిప్యూటి కలక్టర్ దివ్యాంగులకు గాను వారి వారి గ్రామాలకు సంభందించిన బ్యాంక్‌ల ద్వారా రుణ సౌకర్యం అందచేయాలని బ్యాంకర్‌లను ఆధేశించారు. దివ్యాంగులు ఎవ్వరు ఏవ్యాపారం చేస్తారో అట్టి వివరాలను అందచేస్తే బ్యాంకర్‌లకు రిఫర్ చేస్తామని చెప్పారన్నారు. ఈ సందర్భంగా బిటిడిజేఏసి పివి చలమయ్య మాట్లాడుతూ 2025 జనవరి 2వ తేదీన నేలకొండపల్లి నందు రెండవ బ్యాంచ్ దివ్యాంగులకు వ్యాపార నైపుణ్య శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ శిక్షణ ప్రారంభానికి ముఖ్యఅతిధిగా దివ్యాంగులు జిల్లా సంక్షేమ అధికారి రామ్‌గోపాల్‌రెడ్డి హాజరౌతారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ట్రైనర్‌లు రాంబాబు, జి.సురేష్, దివ్యాంగులు పాల్గొన్నారు.

# పేట ఎండిఓ ఆఫీస్‌లో ఇంటిదొంగలు

**ఖరీదైన కుట్టుమిషన్లు దోచుకున్నారు**

**వేసిన తాళాలు వేసినట్లే ఉన్నాయి**

**గదిలో సరుకు మాత్రం మటుమాయం**

**ఎవడెత్తుకుపోయాడో నాకేం తెలుసంటున్న ఓ మాజీ**

**ఐదునెల్ల తర్వాత బయటపడ్డ భాగోతం**

**పోలీస్‌కి ఫిర్యాదు చేసిన ఎంపిడిఓ**

అశ్వారావుపేట-ప్రభాతవార్త

అశ్వారావుపేట ఎంపిడిఓ కార్యాలయంలో ఇంటిదొంగల చేతివాటం బయటపడింది. 2023 అసెంబ్లీ ఎన్నికల కోడ్‌కి కొద్దిరోజుల ముందు నిరుపేద మహిళల ఆర్థిక స్వావలంబన కోసం నాటి బిఆర్ఎస్ సర్కార్ 83 కుట్టుమిషన్లను (వాటి మోటార్లతో సహా) ఇక్కడి మండల ప్రజాపరిషత్ కార్యాలయానికి పంపింది. వీటిని లబ్ధిదారులకు పంపిణీ చేయాల్సి ఉండగా ఇంతలోనే ఎలక్షన్ ప్రవర్తనా నియమావళి ముంచుకొచ్చి అవన్నీ ఇక్కడి ఆఫీస్‌లోని ఒక గదిలో భద్రపరచబడ్డాయి. సరే ఎన్నికలైపోయిన తర్వాతైనా ఎవరికి వీటిని పంచాలో వారికి ఇచ్చారా అంటే అదీ లేదు. ఈపని చేయకపోవడానికి కారణమేంటో ఎవ్వరూ సరిగా చెప్పలేక పోతున్నారు. కాగా ఈమధ్యన 20రోజుల క్రితం ఈ స్టాక్‌లోంచి 10 మిషన్లను "ఐకెపి" వారికి పంపినసందర్భంలో దొంగతనం బయటికొచ్చింది. కార్యాలయానికి ప్రభుత్వం పంపింది 83. ఇందులో 10 పోతే ఇంకా ఉండాల్సింది 73 కదా. కానీ చాలా జాగ్రత్తగా భద్రపరచబడిన గదిలో మాత్రం 52 కుట్టుమిషన్లే ఉన్నాయి. 21శాల్తీలు గల్లంతు. మరి ఇవెలా పోయాయో తెలయడంలేదు. సిబ్బంది చెబుతున్న దాన్నిబట్టి చూస్తే ఇంటిదొంగలెవరో కావాలనే కక్కుర్తి పడ్డట్లు అర్థమవుతున్నది. పోయిన ఆగష్టులో ఎంపిపి-ఎంపిటిసి ల పదవీ కాలం ముగిసింది. ఆ సందర్భంగా ఏదేని వ్యక్తిగత వస్తువులను బయటికి పట్టుకుపోయే సందర్భంలో పనిలోపనిగా వీటిమీదా ఎవరైనా కన్నేశారా అనేది ఇప్పుడు సందేహంగా ఉన్నది. ఎందుకంటే ఆ వ్యక్తిగత వస్తువులను పట్టుకురమ్మని యజమానులు ఎవరికో పురమాయిస్తారు. ఇదే అదనుగా బయటి వ్యక్తులు కాజేశారేమో తెలియడంలేదు. వేసిన తాళాలు వేసినట్లే ఉన్నాయి. అందులో సరుకు మాయమైంది. తాళాల గుత్తి స్వీపర్, అటెండర్, అడపాదడపా ఎన్ఆర్ఇజిఎస్ వారి వద్ద ఉంటుంది. అంటే వీళ్ళని అనుమానిస్తున్నామని కాదుసుమా. ఎలక్షన్స్‌కి ముందు సరుకుని ఇద్దరు సిబ్బంది రిసీవ్‌చేసుకుని ఆనాటి ఎంపిడిఓ శ్రీనివాసరావుకి అప్పగించారు. సరే ఎంపిపి కేవలం ప్రజాప్రతినిధి. ఈ ప్రాపర్టీకి తను కస్టోడియన్ కాదు. ఇప్పుడు కూడా కొన్ని అవసరాల దృష్ట్యా తొలి స్టోర్‌రూం నుంచి ఇంకో గదికి ఈ మిషన్లను మార్చాల్సి వచ్చిన సందర్భంగా ఈ 21 శాల్తీల వ్యవహారం వెలుగు చూసింది. దీనిపై ఓ మాజీ అధికారి సిబ్బ ందితో మాట్లాడుతూ.. "ఏమో., ఎన్నివచ్చాయో ఎవడు చూశాడు., ఎవడెత్తుకుపోయాడో నాకేం తెలుసు" అంటూ బాధ్యత లేకుండా మాటలు తూలినట్లు తెలుస్తున్నది. ఎన్ని వచ్చాయో కూడా చూడకుండానే ఉద్యోగాలు చేశారా సార్. అంటే పబ్లిక్ ప్రాపర్టీ పట్ల మీకంత బాధ్యత ఉన్నదన్నమాట. అంతేగా. మిషన్లకు అనుబంధంగా వినియోగించే మోటార్లు కూడా పోయాయి. మిషన్లే పట్టుకుపోయిన వాడు మోటార్లను మాత్రం ఎందుకు వదులుతాడు మన పిచ్చిగానీ. పొరబాటున మిస్‌ప్లేస్ అవ్వడానికి ఇదేం చిన్న వస్తువు కాదుకదా. ఖచ్చితంగా ఉద్దేశ్యపూర్వకంగానే దొంగిలించారు. కార్యాలయం మన సామ్రాజ్యం అనుకుని ఇష్టారాజ్యంగా వెలగబెట్టిన ప్రబుద్ధులెవరో ఈ పనిచేశారనే అనుమానాలు బలపడుతున్నాయి. పోయిన సరుకు విలువ ఎంతలేదన్నా రూ.3లక్షలు దాకా ఉంటుంది. సరే రేట్లసంగతిని పక్కన పెడితే నిరుపేదల ఆర్థిక ప్రయోజనం కోసం ప్రభుత్వాలు కోట్లు ఖర్చుచేసి ఇలాంటి పథకాలు పెడితే.,వీటిని అమలుచేయాల్సిన అధికార యంత్రాంగమే ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరించిందో చూస్తే వ్యవస్థలు భ్రష్టుపట్టిపోతున్న వయనం బయటపడుతుంది. దీనిపై ఎంపిడిఓ ప్రవీణ్‌కుమార్‌ని ప్రభాతవార్త వివరణ కోరగా, దొంగతనం జరిగిన మాట యదార్థమని అంగీకరించారు. ఈ పని ఎవరు చేశారో అంతుపట్టకుండా ఉన్నదని అందువల్ల పోలీస్ ఫిర్యాదు చేస్తున్నానని అన్నారు.

# ప్రతీ దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించాలి





**- దరఖాస్తులు పెండింగ్ పెడితే చర్యలు తప్పవు**

**- ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

కొత్తగూడెం, డిసెంబర్ 30 – ప్రభాతవార్త:

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, పెండింగ్ పెడితే సదరు అధికారులపై చర్యలు ఉంటాయని కలెక్టర్ జితేష్ వి పాటిల్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు. ఈ సందర్భంగా దరఖాస్తు చేసిన అభ్యర్థులను వివరాలను అడిగి తెలుసుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని శాఖల వారీగా అధికారులను ఆదేశించారు.

**- గ్రీవెన్స్ లో కొన్ని ఫిర్యాదులు..**

1. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా హనుమాన్ బస్తీకి చెందిన రాజుల సరోజిని .. తన భర్త గుండె నొప్పితో చనిపోయారని, సొంత ఇల్లు లేక కిరాయి ఇంటిలో ఉంటున్నామని, పెన్షన్ కూడా రావడం లేదని తనకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పించగలరని దరఖాస్తుచేశారు.

2. కొత్తగూడెం మున్సిపాలిటీ గాజులరాజాం బస్తి కి చెందిన మహేష్ శంకర్... తాను కూలి పని చేసుకుని జీవిస్తున్నానని చాలీచాలని కూలీతో తీవ్రంగా ఇబ్బంది పడుతున్నామని, తన భార్య చనిపోయిందని తనకు ప్రభుత్వం నుండి పెన్షన్ మంజూరు చేయించగలరని దరఖాస్తు చేసుకున్నారు.

3. చంద్రుగొండ మండలం తోకలగూడెం గ్రామానికి చెందిన బురుగు రామారావు... తాను ఉపాధ్యాయ వృత్తికి సంబంధించి బిఈడి కోర్సు పూర్తి చేసి దీనికి సంబంధించిన ప్రిపరేషన్ లో ఉన్నానని ఆర్థిక ఇబ్బందుల వలన నేను ఏదైనా ఉపాధిని పొందాలనుకుంటున్నానని, అందుకోసం చంద్రుగొండ మండల పరిధిలో విద్యా సంస్థల్లో ఏదైనా ఉపాధిని కల్పించాలని కోరారు.

4. మణుగూరుకు చెందిన మాదాసు రిషిత... తాను పదో తరగతి వరకు చదివి ఉన్నానని, తన చిన్నతనంలోనే తల్లిదండ్రులు చనిపోవడంతో తనకంటూ ఎవరూ లేక ఒంటరిగా జీవనం సాగిస్తూ చాలా దీనమైన పరిస్థితిలో ఉన్నానని, తన పరిస్థితిని ఆలోచించి జిల్లాలోని గురుకులాల్లో హాస్టల్లో ఖాళీగా ఉన్న కుక్/ వాచ్మెన్ పోస్టులలో ఏదైనా ఒకటి ఇప్పించగలరని కోరారు.

5. మణుగూరు మున్సిపాలిటీ పరిధిలో పశువులు విచ్చలవిడిగా రోడ్లమీద మరియు పంట పొలాల్లో పంటను నాశనం చేస్తున్నాయని, రహదారులు వెంట వాహనదారులు ఇబ్బందులకు గురి అవుతున్నారని, మున్సిపాలిటీ పరిధిలో బందెల దొడ్డి నిర్వహణ చేపట్టాల్సిందిగా స్థానికులు చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం మున్సిపల్ కమిషనర్ మణుగూరుకు ఎండార్స్ చేశారు.



## ప్రజావాణి దరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.శ్రీజ**

ఖమ్మం, డిసెంబర్ 30, ప్రభాతవార్త



ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. సోమ వారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.పెనుబల్లి మండలం మర్లకుంట గ్రామానికి చెందిన జే. కోటేశ్వర్ రావు తాను ఇంటర్మీడియట్ వరకు చదువుకున్నానని, తనకు అవుట్సోర్సింగ్ లో ఏదైనా ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా ఉపాధి అధికారికి రాస్తూ అవకాశం మేరకు చర్యలు తీసుకోవాలని అన్నారు. కూసుమంచి మండలం పోచారం గ్రామానికి చెందిన కె. రమేష్ తన తాత గారు పోచారం గ్రామానికి వి.ఆర్.ఏ. గా పనిచేసి ఆ ఉద్యోగం తన తండ్రికి ఇచ్చారని, ప్రస్తుతం తన తండ్రికి ఆరోగ్యం బాగా లేనందున ఈ ఉద్యోగాన్ని తనకు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ పరిపాలన అధికారికి రాస్తూ అవకాశం మేరకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామానికి చెందిన డి. మల్లిఖార్జున్ రావు గత పది సంవత్సరాలుగా గ్రామ పంచాయతీలో పంప్ ఆపరేటర్ గా పని చేస్తున్నానని, 2021 లో అనారోగ్య కారణంగా పంచాయతి కార్యదర్శికి లేఖ రాసి సెలవు తీసుకున్నానని, ప్రస్తుతం తనకు గ్రామ పంచాయతీలో మల్టీ పర్పస్ వర్కర్ గా ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా పంచాయతీ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఖమ్మం నగరం 43వ డివిజన్ ఎన్.ఎస్.పి. రోడ్డుకు చెందిన ఎం. రమాదేవి తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఈఈ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో అరుణ, తదితరులు పాల్గొన్నారు.

## జనవరి 20 లోగా పెండింగ్ ఉపకార వేతన దరఖాస్తు ఫారాలు అందించాలి

**జిల్లా బి.సి. అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి**

ఖమ్మం, డిసెంబర్ 30:, ప్రభాతవార్త

వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ పరిధిలోనీ ప్రభుత్వ, ప్రైవేటు, యూనివర్సిటీ ఇంజనీరింగ్, నర్సింగ్ కళాశాలలు 201718 నుండి 202324 సంవత్సరాల వరకు పెండింగ్ లో ఉన్న ఉపకార వేతనాలకు సంబంధించిన దరఖాస్తు ఫారాలను జనవరి 20లోగా అందజేయాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.కలెక్టరేట్ లో రెండవ అంతస్తులో ఉన్న జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి కార్యాలయంలో పెండింగ్ దరఖాస్తులను అందజేయాలని, ట్యూషన్ ఫీజులకు సంబంధించి చాలా అప్లికేషన్ల నోఫీజు అని ఈపాస్ వెబ్ సైట్లో చూపించడం జరుగుచున్నదనీ, కళాశాలల యాజమాన్యం వారు సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ లో, పియంయు సెంటర్ లో సంప్రదించి ఫీస్ట్రక్చర్ ను ఈ పాస్ వెబ్ సైట్లో అప్డేట్ చేయించు కోవాలని, ఫీజు స్ట్రక్చర్ ను అప్డేట్ చేయని కళాశాలలకు ట్యూషన్ ఫీజు రాకపోతే సంబంధిత కళాశాలల యాజమాన్యం వారు పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని, అట్టి వారిపై శాఖాపరమైన చర్యల కోసం పై అధికారులకు సిఫారసు చేయడం జరుగుతుందని జి. జ్యోతి ఆ ప్రకటనలో తెలిపారు.

# అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలకు బలమైన పోషకాలు అందించాలి

## సర్కిల్ మీటింగ్లో సిడిపిఓ కనకదుర్గ

సత్తుపల్లిడిసెంబర్ 30 ప్రభాతవార్త

అంగన్వాడి కేంద్రాల్లో కొచ్చే చిన్నపిల్లలకు ప్రభుత్వం అందిస్తున్న విలువైన పోషకాలను సక్రమంగా అందించాలని సత్తుపల్లి ఐసిడిఎస్ పిఒ ఎన్ కనకదుర్గ సూచించారు. మండల పరిధిలోని అయ్యగారి పేట సర్కిల్ పరిధిలో రామనగరం గ్రామంలో సోమవారం అంగన్వాడి సర్కిల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన సిడిపిఓ కనకదుర్గ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలకు ఎంతో విలువైన బలమైన పోషక పదార్థాలు అందిస్తుందని అట్టి ఆహార పదార్థాలను తల్లులు పిల్లలకు అందే విధంగా



ఆయ కేంద్రాల టీచర్లు శ్రద్ధ తీసుకోవాలని కనకదుర్గ కోరారు. శ్యామ్ మామ్ పిల్లలు పట్ల శ్రద్ధ తీసుకోవాలని ఆమె సూచించారు. ప్రభుత్వం ప్రయోగాత్మకంగా రెండు జిల్లాల్లో ప్రవేశపెట్టిన ఏడు నెలల వయసు నుండి మూడు సంవత్సరాల్ల లోపు పిల్లలకు బాలామృతం ప్యాకెట్లు కోడిగుడ్లు నూతన సంవత్సరంజనవరి 1 నుండి తల్లుల ముఖచిత్రం ద్వారా ఆయ కేంద్రాలకు టి హెచ్ ఆర్ ఇవ్వనున్నట్లు కనకదుర్గ చెప్పారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కోఆర్డినేటర్ ప్రసాదు సూపర్వైజర్ మహాలక్ష్మి అంగన్వాడీ టీచర్లు రామ్ తునిషా, స్వాతి, సర్వేశ్వరి, సుజాత, భారతి, లు పాల్గొన వారిలో ఉన్నారు.

# డైరీ ఉపాధ్యాయ రంగానికి దిక్సూచి



కామేపల్లి, డిసెంబర్ 30 ప్రభాతవార్త:

నూతన సంవత్సరంను పురస్కరించుకుని టీఎస్ యూటీఎఫ్ రూపొందించిన డైరీ, క్యాలెండర్ల ఆవిష్కరణ కార్యక్రమంను s మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. కామేపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు ఏ.శైల క్యాలెండర్తో పాటు డైరీని ఆవిష్కరించారు. డైరీ ఉపాధ్యాయులకు ఒక నిఘంటువు లాంటిదని, అనేక ప్రభుత్వ నిబంధనలు, ఉత్తర్వులు, ప్రభుత్వ ఆదేశాలు ఈ డైరీలో ఉంటాయని శైల అన్నారు. డైరీ, క్యాలెండర్లు ఉపాధ్యాయ రంగానికి దిక్సూచిలాగా ఉంటాయన్నారు ఎం.నరసింహారావు, శేషయ్యలు మాట్లాడుతూ... నూతన డైరీ అత్యంత ఆకర్షనీయంగా నూతన జీవోలతో ఉపాధ్యాయ కరదీపిక ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా నాయకులు టి.శేషయ్య, ఎం.నర్సింహారావు, రమణ, ధర్మ, జె.రమేష్, రవీందర్, కొండల్రావు, జి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# కేంద్రమంత్రి అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలి

ఇల్లందు అర్బన్, ప్రభాతవార్త :

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ని అవమానకరంగా వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి అమిషా తక్షణమే రాజీనామా చేయాలి సీఐటీయూ డిమాండ్ డిమాండ్ చేసింది. ఇల్లందు స్థానిక మార్కెట్ బిల్డింగ్ వర్కర్స్ అడ్డా వద్ద సోమవారం భారత రాజ్యాంగ నిర్మాత నిమ్న కులాల ఆశాజ్యోతి ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తూ పేదల బతుకులు మారడానికి హక్కులు కల్పించడానికి అనేక ప్రజాస్వామ్య విలువలను ఆత్మ గౌరవాన్ని పెంపొందించే విధంగా భారత దేశ రాజ్యాంగాన్ని నిర్మించి భారత ప్రజలకి దిక్సూచిలా తన స్వరంతో పేదలకు అండగా ఉన్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ని అవమానిస్తూ దేవుడికి మొక్కిన పుణ్యముండది అంబేద్కర్ కి మొక్కటం వల్ల ప్రయోజనం లేదని అనుచిత వ్యాఖ్యానాలు చేసిన కేంద్రమంత్రి అమిషా తక్షణమే రాజీనామా చేయాలని సీఐటీయూ ఆధ్వర్యంలో ఇల్లందు పట్టణ కేంద్రం పెట్రోల్ బంక్ బిల్డింగ్ అడ్డా వద్ద సోమవారం రోజున దేశవ్యాప్త పిలుపులో భాగంగా నిరసన కార్యక్రమం తెలియజేయడం జరిగింది. దాంతో పాటు రంగారెడ్డి జిల్లా లో తుక్కు పల్లి





లో ప్రాథమిక పాఠశాల లో ప్రధానోపాధ్యాయుడు చిన్న బాబును ఎండలో నిల బెట్టాడని బీజేపీ ఆర్ ఎస్ ఎస్ కార్యకర్తలు టీచర్ ను చిత్ర హింసలు పెట్టడాన్ని సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఇల్లందు లో నిరసన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబి, జిల్లా నాయకులు తాళ్లూరి కృష్ణ, కామ నాగరాజు, మహమూద్, సత్యనారాయణ కోరి లక్ష్మణ్ పాసి, కోటేశ్వరరావు, భద్రు, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్లో రైతులందరూ పాల్గొనాలి...

కామేపల్లి, డిసెంబర్ 30 ప్రభాతవార్త:

కామేపల్లి రైతు వేదికలో మంగళవారం ఉదయం 10 గంటల నుండి 11గంటల వరకు రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నట్లుమండల వ్యవసాయ శాఖాధికారి బి.తారాదేవి సోమవారం తెలిపారు. రైతు నేస్తం పాట, వ్యవసాయ వీడియోల ప్రదర్శన, పుట్టగొడుగుల సాగు తదితర అంశాలపై శాస్త్రవేత్తలు రైతులకు అవగాహన కల్పిస్తారని తెలిపారు. అనంతరం రైతులకు పలు సలహాలు, సూచనలు చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని రైతులు పాల్గొనాలని ఆమె కోరారు. ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.



# నకిలీ రిపోర్టర్ల పై చర్యలు తీసుకోవాలి

## - ఎస్పీని కలిసిన జర్నలిస్టులు

కొత్తగూడెం క్రైం, - ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రిపోర్టర్లమంటూ చలామణి అవుతున్న నకిలీలపై చర్యలు తీసుకోవాలంటూ జిల్లా ఎస్పీ రోహిత్ రాజును కొత్తగూడెం జర్నలిస్టులు సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఇటీవల కాలంలో జిల్లా కేంద్రమైన కొత్తగూడెంతో పాటు ఇతర ప్రాంతాల్లో కొందరు వ్యక్తులు యూట్యూబ్, పిడిఎఫ్, నాన్ రికగ్నైజ్డ్ పత్రికలు వంటి సామాజిక మాధ్యమాలను అడ్డుపెట్టుకొని రిపోర్టర్లంటూ ముసుగు ధరించి తిరుగుతూ వ్యాపారస్తులు, కాంట్రాక్టర్లు, సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న వారి పట్ల దృష్టి సారించి కఠినమైన చర్యలు తీసుకోవాలని జర్నలిస్టులు కోరారు. అదేవిధంగా జిల్లా ప్రెస్ క్లబ్ పేరుతో ఈ నకిలీ విలేకరులు వసూళ్ల పర్వానికి తెరలేపినట్టు ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సానుకూలంగా స్పందిస్తూ.. ఇకపై నకిలీ రిపోర్టర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తామని తెలిపారు. నిజమైన జర్నలిస్టులు ఆధారపురితంగా అవినీతి, అక్రమాలపై వార్తా కథనాలు ప్రచురించి సమాజానికి మేలు చేసేవారని, కానీ కొందరు నకిలీ జర్నలిస్టుల వల్ల అసలైన జర్నలిస్టులకు



చెడ్డ పేరు వస్తుందని అన్నారు. ఇకపై ఎవరైనా అనుమతి లేని యూట్యూబ్, పిడిఎఫ్, నాన్ రికగ్నైజ్డ్ పత్రికల పేర్లతో సామాన్యులను ఇబ్బందులకు గురి చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ హెచ్చరికలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు ఇమంది ఉదయ్ కుమార్, పండుగ రేశ్వంత్, చావా పాపారావు, దాట్ల రవీందర్ నరసింహారావు, ఉదయ్ కుమార్ తదితరులు ఉన్నారు.

## ప్రజావాణిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి...

కామేపల్లి, డిసెంబర్ 30 ప్రభాతవార్త:

కామేపల్లి తహశీల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ సిహెచ్ సుధాకర్ కోరారు. స్థానిక కార్యాలయంలో నిర్వహించిన



ప్రజావాణి కార్యక్రమం అనంతరం ఆయన మాట్లాడుతూ.... ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొంటారని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రజావాణి కార్యక్రమంలో వస్తున్న దరఖాస్తులను సాధ్యమైనంతవరకు సత్వరమే పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి.రవీందర్, ఎంపీఓ పి.ప్రభాకర్రెడ్డి, పంచాయితీరాజ్ ఏఈ అశోక్, ఐసీడీఎస్ సూపర్వైజర్ లక్ష్మీ, ముచ్చర్ల ఎస్సీ బాలుర వసతి గృహం సంక్షేమ అధికారి జె.వేణు, హెచ్ఇవో వెంకటేశ్వర్లు, మిషన్ భగీరథ ఇంట్రా వర్క్ ఇన్స్పెక్టర్ కె.అంజా రాజు, ఆశ్రమ పాఠశాల హెచ్ఎం రమేష్, ఎంఈవో కార్యాలయానికి చెందిన సీసీఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల ఇండ్ల స్థలాల కోసం కూనంనేని ప్రత్యేక కృషి

కొత్తగూడెం టౌన్, డిసెంబర్ 30 - ప్రభాతవార్త:

జిల్లా కేంద్రమైన కొత్తగూడెం నియోజకవర్గంలో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఎన్నో ఏళ్లుగా కలగా మిగిలిన ఇండ్ల స్థలాల విషయంలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రత్యేక కృషి చేస్తున్నట్లు తెలుస్తోంది. ఆయన ప్రభుత్వానికి అందించిన లేఖపై స్పందన లభించింది. ఈ మేరకు ప్రభుత్వ జాయింట్ సెక్రటరీ ఎల్ఎల్వీ సుబ్బమ్మ పేరుతో కలెక్టర్కు లేఖను పంపించారు. కొత్తగూడెంలోని సర్వే నంబర్ 143లో జర్నలిస్టులకు భూముల కేటాయింపు కోసం గుర్తించిన భూమి మార్కెట్ విలువను తగ్గించాలని అభ్యర్ధనతో పాటు అవసరమైన ఫార్వర్డ్ చేయాలని సూచించారు. ఈ విషయంలో అవసరమైన చర్యలు తీసుకోవాలని, అమలులో ఉన్న నిబంధనల ప్రకారం ప్రభుత్వానికి తెలియజేయాలని అందులో పేర్కొన్నారు.,

# వ్యక్తి ఆత్మహత్యాయత్నం

సత్తుపల్లి డిసెంబరు 30 ప్రభాతవార్త

మండల పరిధిలోని రేజర్ల గ్రామంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న సిసి రోడ్డు నిర్మాణం విషయంలో ఓ వ్యక్తి అడ్డు తగిలి పురుగుమందు తాగి ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న ఉదంతం సోమవారం వెలుగు చేసింది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం రేజర్ల గ్రామంలోని తూర్పు బజారు(డాబాలు బజారు) లో సీసీ రోడ్డు నిర్మించడానికి ప్రభుత్వం మంజూరు చేయగా ఇట్టి రోడ్డు సోమవారం నిర్మిస్తుండగా గ్రామానికి చెందిన కే శ్రీనివాసరెడ్డి తమ ఇంటి ముందు నిర్మించవద్దని అడ్డు



తగలడంతో నిర్మాణదారులకు శ్రీనివాస్ రెడ్డికి మధ్య వివాదం నెలకొనటంతో వద్దన్నా రోడ్డు నిర్మిస్తున్నారని మనస్తాపానికి గురై శ్రీనివాసరెడ్డి పురుగుమందు తాగటం తో చికిత్స నిమిత్తం సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించినట్లు గ్రామస్తులు తెలిపారు . పరిస్థితి తెలుసుకున్న పోలీసులు అక్కడ ఏ విధమైన గొడవలు జరగకుండా నివారించేందుకు వెళ్లారు. అనంతరం మంజూరైన సీసీ రోడ్డు నిర్మించడం జరిగింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# గడప రాజయ్యను పరామర్శించిన రజాక్

రుద్రంపూర్, డిసెంబర్ 30 - ప్రభాతవార్త:

గడప రాజయ్య తల్లి సోమవారం మృతి చెందారు. ఐఎన్టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు రజాక్ రుద్రంపూర్ నాల ఏరియాలోని వారి స్వగృహానికి వెళ్లి మృతదేహాన్ని సందర్శించారు. పూలమాల వేసి నివాళులర్పించారు. గడప రాజయ్యతో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపిరారు. నివాళులు అర్పించిన వారు చిలక రాజయ్య, జాడి ప్రసాద్, కొమరయ్య, ఉన్నారు.